ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 02, సెప్టెంబర్ 2026 16 పేజీలు



## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో మంత్రి తుమ్మల భేటీ..!

కొత్తగూడెం విమానాశ్రయ కలకు రెక్కలు

16లో...

# గొల్లగుప్పలో.. ఏం జరుగుతోంది?

వరుస మరణాలతో గుబులుచిన్నారుల ప్రాణాలు తీస్తున్న అంతుచిక్కని అనారోగ్యం..!

కళ్లముందే కుప్పకూలుతున్న జనం..

గొల్లగుప్పలో భయానక పరిస్థితులు

ఒకరి తర్వాత ఒకరు.. ప్రాణాలు పోతున్నాయి!

మరణాల మిస్టరీ..! అస్వస్థతకు అసలు కారణమేంటి?

తల్లిదండ్రుల గుండెల్లో గుబులు.. పిల్లల ప్రాణాలపై భయం

మరో విషాదం జరగకముందే కారణం తేల్చండి

స్పృహ కోల్పోతూ.. ఆస్పత్రికి పరుగులు తీస్తున్న గ్రామస్థులు

కలుషిత నీరా..? ఆహారమా..? మందుల ప్రభావమా..?

ఇద్దరు చిన్నారుల మృతి.. 50 మందికి అస్వస్థతతో కలకలం





భద్రాచలం, ప్రభాతవార్త: ఆ గ్రామానికి ఏమైంది..? ఉన్నట్టుండి స్పృహ కోల్పోవడం.. కడుపునొప్పి, వాంతులు.. ఆ తర్వాత పరిస్థితి విషమించి ప్రాణాలు కోల్పోవడం.. వరుసగా చోటుచేసుకుంటున్న ఈ ఘటనలతో గొల్లగుప్ప గ్రామం గజగజ వణుకుతోంది. ఇంటి నుంచి బయటకు వెళ్లిన వారు తిరిగి క్షేమంగా వస్తారో లేదోనన్న భయం గ్రామస్థులను వెంటాడుతోంది. ముఖ్యంగా చిన్నారులు ఒక్కసారిగా అస్వస్థతకు గురై కుప్పకూలుతుండటంతో తల్లిదండ్రుల ఆందోళనకు అంతులేకుండా పోయింది.

భద్రాచలం సరిహద్దులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పోలవరం జిల్లా ఎటపాక మండలం విస్సాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లగుప్పలో ఈ పరిస్థితి నెలకొంది. గత శుక్రవారం పద్దం రోజా అనే చిన్నారి ఇదే తరహా లక్షణాలతో మృతి చెందడం గ్రామంలో విషాదాన్ని నింపింది. ఆ విషాదం నుంచి గ్రామస్థులు తేరుకోకముందే మంగళవారం మడివి జమున అనే మరో చిన్నారి స్పృహ కోల్పోయి భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం కలకలం రేపింది.

కళ్లముందే కుప్పకూలుతున్న చిన్నారులు

ఒకరి తర్వాత మరొకరు అస్వస్థతకు గురవుతుండటంతో గ్రామంలో భయానక పరిస్థితి నెలకొంది. మంగళవారం మరో ఇద్దరు చిన్నారులు స్పృహ కోల్పోవడంతో వారి పరిస్థితి

2వ పేజీలో...





రూ.7.30 లక్షల ఆర్థిక సాయం..

కుటుంబంలో ఒకరికి ఉద్యోగం.. ఇందిరమ్మ ఇల్లు, భూమి ఇస్తామని హామీ

పరామర్శించిన మంత్రి సీతక్క, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

# శిరీష కుటుంబానికి.. సీతక్క భరోసా

2వ పేజీలో...

కొత్తగూడెం/ములకలపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

హైదరాబాద్‌లో దారుణ హత్యకు గురైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన నర్సు ఊకే శిరీష కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున రూ.6.30 లక్షలు, వ్యక్తిగతంగా మరో రూ.లక్ష ఆర్థిక సాయం అందజేస్తామని ప్రకటించారు. మొత్తంగా రూ.7.30 లక్షల సాయం అందనున్నట్లు తెలిపారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు, భూమి కేటాయింపునకు చర్యలు తీసుకుంటామని

# నలుగురు సీఎంలు మారినా.. సీటు వదలని ఆఫీసర్



ఇంటర్ విద్యా అస్తవ్యస్తం

గాడి తప్పుతున్న ఇంటర్ విద్య ప్రగతి

20 ఏళ్లు గడుస్తున్నా బదిలీ కాని అధికారి..

పైరవీలతో పోస్టింగ్

ప్రైవేటు కళాశాలలకు దాసోహం

ఖమ్మం, ప్రభాతవార్త: ఖమ్మం జిల్లాలో ఇంటర్ విద్యా వ్యవస్థపై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక వస తులు, అధ్యాపకుల కొరత, అడ్మిషన్ల సమస్యలు, విద్యార్థుల భవిష్యత్తుపై ఆందోళనలు వ్యక్తమవుతున్న సమయంలో.. ఇంటర్ విద్యాశాఖలోని కొందరు అధికారుల పనితీరు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

సీఎస్‌లో...



16లో...

## గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్

నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై సమావేశం

## గొల్ల గుప్ప లో ఏం జరుగుతుంది?

### మొదటి పేజీ తరువాయి..

విషమంగా ఉన్నట్లు గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. కలెక్టర్ ఆదేశాలతో గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలోనే ఇద్దరు చిన్నారులు స్పృహ కోల్పోయి అచేతనంగా పడిపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

**ఒక్కసారిగా 50 మందికి లక్షణాలు**

ఇంతలో మంగళవారం సాయంత్రానికి గ్రామంలో సుమారు 50 మందికి ఇదే తరహా లక్షణాలు కనిపించడంతో కలకలం మరింత పెరిగింది. బాధితులను గ్రామస్థులు ట్రాక్టర్లపై భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఒకేసారి పెద్ద సంఖ్యలో బాధితులు ఆసుపత్రికి చేరుకోవడంతో వైద్య సిబ్బంది అప్రమత్తమై చికిత్స అందిస్తున్నారు.

**క్లోరోక్విన్ మాత్రలపై అనుమానాలు**

గ్రామంలో మలేరియా నివారణ చర్యల్లో భాగంగా సుమారు 74 మందికి క్లోరోక్విన్ మాత్రలు ఇచ్చినట్లు సమాచారం. ఆ మాత్రలు వేసుకున్న తర్వాత కొందరిలో కడుపునొప్పి, వాంతులు, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపించినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. దీంతో క్లోరోక్విన్ మాత్రల వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందా..? లేక మరేదైనా కారణముందా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే దీనిపై వైద్యపరమైన నిర్ధారణ రావాల్సి ఉంది.

**కలుషిత నీరా..? ఆహారమా..?**

గ్రామంలో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్న నేపథ్యంలో తాగునీరు కలుషితమైందా..? ఏదైనా ఆహారం కలుషితం కావడం వల్ల ఫుడ్ పాయిజనింగ్ జరిగిందా..? గ్రామస్థులు అడవి జంతువు మాంసాన్ని వేటాడి తినడం వల్ల ఏదైనా విష ప్రభావం ఏర్పడిందా..? అనే వివిధ కోణాల్లో వైద్యులు పరిశీలిస్తున్నట్లు సమాచారం. అసలు కారణం ఏమిటన్నది వైద్య పరీక్షలు, రక్త నమూనాలు, ఇతర నిర్ధారణ పరీక్షల అనంతరం మాత్రమే స్పష్టమయ్యే అవకాశం ఉంది.

**కన్నీటి పర్యంతమైన తల్లిదండ్రులు**

కళ్లముందే పిల్లలు స్పృహ కోల్పోయి పడిపోతుండటాన్ని చూసి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. నిన్నటి వరకు తమతో ఆడుకున్న చిన్నారులు ఒక్కసారిగా ఆసుపత్రి మంచంపై అపస్మారక స్థితిలో ఉండటాన్ని చూసి గుండెలు పగిలేలా విలపిస్తున్నారు. ఇప్పటికే ఇద్దరు చిన్నారులను కోల్పోయిన గ్రామంలో మరో విషాదం జరగకూడదని గ్రామస్థులు వేడుకుంటున్నారు.

**కారణం తేల్చి భరోసా ఇవ్వాలి**

గొల్లగుప్పలో నెలకొన్న అసాధారణ పరిస్థితిపై అధికారులు అత్యంత వేగంగా స్పందించి అసలు కారణాన్ని నిర్ధారించాలని గ్రామస్థులు కోరుతున్నారు. తాగునీరు, ఆహారం, మందులు, ఇతర పరిసర పరిస్థితులపై సమగ్రంగా పరీక్షలు నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. బాధితులందరికీ మెరుగైన వైద్యం అందించడంతో పాటు గ్రామంలో ప్రత్యేక వైద్య బృందాలను కొనసాగించి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కోరుతున్నారు. ఇద్దరు చిన్నారుల ప్రాణాలు బలైన ఈ విషాదం మరింత మందిని బలితీసుకోకముందే అసలు కారణాన్ని వెలికితీసి గ్రామ ప్రజలకు భరోసా కల్పించాల్సిన అత్యవసర పరిస్థితి నెలకొంది.

## శిరీష కుటుంబానికి సీతక్క భరోసా

### మొదటి పేజీ తరువాయి..

హామీ ఇచ్చారు. మంత్రి సీతక్క మంగళవారం చౌటిగూడెం గ్రామానికి చేరుకుని, విషాదంలో ఉన్న శిరీష కుటుంబ సభ్యులను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి పరామర్శించారు. కన్నీటి పర్యంతమైన శిరీష తల్లితో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం శిరీష చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని, ప్రభు త్వం వారికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

**ప్రభుత్వ, వ్యక్తిగత సాయం కలిపి రూ.7.30 లక్షలు**

బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని మంత్రి తెలిపారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ద్వారా రూ.లక్ష, ఐటీడీఏ ద్వారా రూ.30 వేల ఆర్థిక సాయం అందించనున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి తాను వ్యక్తిగతంగా మరో రూ.లక్ష ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. దీంతో మొత్తం రూ.7.30 లక్షల ఆర్థిక సాయం శిరీష కుటుంబానికి అందనుంది.

**కుటుంబంలో ఒకరికి ఉద్యోగం**

కుటుంబ జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని కుటుంబంలో అర్హత కలిగిన ఒకరికి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. అలాగే నిరుపేద కుటుంబానికి సొంత నివాసం ఉండేలా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో పాటు భూమి కేటాయింపునకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**అన్ని కోణాల్లో దర్యాప్తు**

శిరీష హత్య ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని మంత్రి సీతక్క అన్నారు. కేసులో అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని, నిందితుడిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శిరీష ఎస్టీ వర్గానికి చెందిన యువతి కావడంతో నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని, దోషికి చట్టప్రకారం శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

## టీయూసీఐ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయండి

### జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్




పెనుబల్లి, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సెప్టెంబర్ 6న ఖమ్మం పట్టణంలోని రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని ఈ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ విజయవంతం చేయాలని టియుసిఐ జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్ పిలుపు నిచ్చారు. మంగళవారం పెనుబల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో జనరల్ బాడీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో కార్మిక వర్గ పరిస్థితులు రోజురోజుకు దిగజారుతున్నాయని వారు అన్నారు. నోయిడా, గుర్గావ్ తదితర రాష్ట్రాలలో పారిశ్రామిక కార్మికులు వీధుల్లోకి వచ్చి హక్కుల కోసం నినదించిన విషయం తెలిసిందే. కేవలం బ్రతకటానికి జీవించడానికి కావలసిన వేతనం ఇవ్వాలని ఉద్యోగ భద్రత పని స్థలాలలో వేధింపులు మానుకోవాలని ఉద్యమిస్తున్న కార్మికులపై పాలకులు భాష్పావాయి ప్రయోగాల గురి చేస్తున్నారని విమర్శించారు. కార్మికులు సంఘటితంగా పోరాట మూలంగా కొన్ని హక్కులు సాధించుకో గలిగారని, నామమాత్రపు వేతనాల పెంపుదల్ని ఆ రాష్ట్ర ప్రభుత్వాలు చేశాయి కానీ కార్మికుడి కుటుంబం వారి జీవనం గౌరవంగా బతికే వేతనాలు పెంచలేదని నేడున్న ధరల పరిస్థితిలో మరింత పేదరికంలోకి నెట్టివేసిందని, నిత్యం సంఘర్షణతో కార్మిక వర్గం జీవిస్తుందని వారన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చాక 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక హక్కులపై దాడికి పాల్పడుతుందని, సమ్మె హక్కును, కాలు రాసిందని వారన్నారు. కాంట్రాక్ట్ పేరుతో శాశ్వతంగా కాంట్రాక్టు వ్యవస్థను కొనసాగించే చర్యలకు మోడీ ప్రభుత్వం పూనుకున్నదని లక్షలాదిమంది కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు లేక దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారని ముఖ్యంగా తెలంగాణలో నాలుగు లక్షల కాంట్రాక్ట్ కార్మికులు దుర్భరమైన జీవితాన్ని గడుపుతూ పనిచేస్తున్నారని వారు అన్నారు. దేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు స్వదేశీ దేశభక్తి బిజెపి ప్రభుత్వం 100!! పెట్టుబడులను ఆహ్వానిస్తుందని వాణిజ్య ఒప్పందాల్లో దేశ ప్రజలకు రైతులకు కార్మికుల నష్టకరమైన ఒప్పందాలు కుదుర్చుకుంటుందని వారు విమర్శించారు. కావున తెలంగాణ రాష్ట్రంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సవాలని అధిగమించి సంఘటితమై మరింత ఉత్తేజవంతమైన ప్రభావంతమైన ఉద్యమాలు నిర్మించడానికి విషయాల ఐక్య ఉద్యమాలు నిర్మించడంతోపాటు టియుసిఐ కార్మిక వర్గంలో మరింత లోతుగా వెళ్లే కర్తవ్యాలను రూపొందిం చుకోవడాని తెలంగాణ వ్యాప్తంగా ఎన్నుకోబడ్డ 500 మంది ప్రతినిధులతో ఈ జనరల్ కౌన్సిల్ జరుగుతుంది కావున ఈ జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని కార్మికుల పిలుపు నిచ్చారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో టియుసిఐ నాయకులు రమేష్, పాపారావు రవి కళ్యాణ్, సరోజినీ, లక్ష్మి,వెన్నెల, రాంలీ, లక్ష్మి, శిరీష, పాషా తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 1.



ఖమ్మం లో సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను విజయ వంతం చేసి, గరిష్ఠ సంఖ్యలో కేసుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జి చైర్మన్ డా. జి.వి. మహేష్ నాథ్ సూచించారు. జాతీయ లోక్ అదాలత్ నేపథ్యంలో ఖమ్మం యూనిట్ పరిధిలోని ఎస్‌హెచ్‌ఓలతో ఆయన సమావేశం నిర్వహించారు. రాజీకి అవకాశం ఉన్న కేసులను ముందుగానే గుర్తించి, సంబంధిత కక్షి దారులను లోక్ అదాలత్‌కు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేసి, వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి పి. దేవి మనస, ఖమ్మం యూనిట్‌కు చెందిన ఎస్‌హెచ్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ విద్రోహ దినంగా కల్లూరులో టీజీఈ జేఏసి నిరసనలు

కల్లూరు, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త

టీజీఈ జేఏసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా కల్లూరు మండలంలోని వివిధ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున నిరసనలు నిర్వహించారు. మండల రెవెన్యూ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం ముఖద్వారం వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా టీఎస్ యూటి ఎఫ్ జిల్లా కార్యదర్శి కె. విజయ్ కుమార్, టీఎస్ యూటి ఎఫ్ కల్లూరు మండల అధ్యక్షులు కె. ఆదినారాయణ స్వామి, కల్లూరు పెన్షనర్ల సంఘం అధ్యక్షులు కడియాల ఫ్రాన్సిస్, ఫైనాన్స్ కార్యదర్శి ఎస్. పుల్లారావు మాట్లాడుతూ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా పాత పెన్షన్ విధానం పునరుద్ధరించడం, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయడం, ఉద్యోగులకు సామాజిక భద్రత కల్పించడం, పెండింగ్ డీఏలను విడుదల చేయడం, పెండింగ్ బిల్లులను చెల్లించడం, కొత్త పీఆర్సీని అమలు చేయడం, ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని పటిష్టంగా అమలు చేయడం, ఖాళీ పోస్టులను భర్తీ చేయడం, కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం వంటి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరారు. పెన్షనర్లకు సంబంధించిన సమస్యలను పరిష్కరించి, ఆరోగ్య భద్రత కల్పించాలని, పెన్షన్ వ్యవస్థను బలోపేతం చేసి ఉద్యోగుల భవిష్యత్తుకు పూర్తి భరోసా ఇవ్వాలని వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల హక్కుల సాధన కోసం సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న "ఛలో హైదరాబాద్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లందరూ భారీ సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటి ఎఫ్, కోశాధికారి కృష్ణా నాయక్, జి సుధీర్, బి. రాంబాబు, చావా శ్రీనివాసరావు, బి. లక్ష్మణ్, ఎ. రాజు, ఎస్. అప్పారావు,, షాబీతో పాటు, ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది, ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలిపారు.

## ధాతల సహాయం తో పాఠశాలకు ప్లేట్స్, గ్లాసులు, కుర్చీలు అందజేత

కల్లూరు, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త

మర్లపాడు గ్రామం లో సుమారు 50 సంవత్సరాల చరిత్ర కలిగి ఎందరో విద్యార్థులకు విద్యానందించి ఉజ్వల భవిష్యతుకు పునాది వేసిన మన ఊరి బడి ఋణం తీర్చుటకు, మౌళిక వసతులు కల్పించుటకు ప్రతి ఒక్క పౌరుడు ముందుకు రావాలని గ్రామ సర్పంచ్ రాచాబంటి కృష్ణా మరియు మాజీ జడ్ పిటిసి సభ్యులు కట్టా అజయ్ బాబు గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. దాతలు జగదభి సీతారామరాజు, జగదభి పూర్ణ చందర్ రాజు సహకారంతో రూ 10,000/లు వెచ్చించి సుమారు 85 మంది విద్యార్థులకు ప్లేట్స్ గ్లాసులు పంపిణి చెయ్యడం జరిగింది. అదేవిదంగా శ్రీ రెడ్డిచర్ల వెంకమ్మ రాజు సహకారంతో సుమారు రూ 10, 000/ వెచ్చించి 10 కుర్చీలను పాఠశాలకు అందజేశారు. దాతలకు పాఠశాల హెచ్ యం, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు రామరాజు , ముత్తారావు, మాజీ సర్పంచ్ వీరయ్య, గర్నెపూడి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో మెరుగైన వైద్యం ప్రజలకు అందించాలి :డి ఎం హెచ్ ఓ

**కారేపల్లి సెప్టెంబర్ 1(ప్రభాతవార్త)**

ప్రభుత్వ వైద్యశాలలకు వచ్చే ప్రతి రోగికి సకాలంలో మెరుగైన వైద్యం అందేలా చూడాల్సిన బాధ్యత వైద్యులు, సిబ్బందిపైనే ఉందని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి రామారావు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యం కోసం వచ్చిన రోగులతో స్వయంగా మాట్లాడి అందుతున్న సేవలు, వైద్యుల అందుబాటు, సమస్యలను తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు.ఆశా డే సందర్భంగా గ్రామస్థాయిలో ఆశా కార్యకర్తలు అందిస్తున్న సేవలను అభినందించారు. ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు



సీజనల్ వ్యాధుల నివారణకు గ్రామాల్లో క్రమం తప్పకుండా ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు.ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆరోగ్య తెలంగాణ సాకారమవుతుందని పేర్కొన్నారు. అనంతరం కస్తూర్బా బాలికల పాఠశాలను సందర్శించిన డీఎంహెచ్వో విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు.విద్యార్థులకుప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆరోగ్య తెలంగాణ సాకారమవుతుందని పేర్కొన్నారు. అనంతరం కస్తూర్బా బాలికల పాఠశాలను సందర్శించిన డీఎంహెచ్వో విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యత విషయంలో రాజీ పడొద్దని పాఠశాల సిబ్బందికి సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో విధుల పట్ల బాధ్యత, సమయపాలన, రోగుల పట్ల సానుభూతి ప్రధానమని డీఎంహెచ్వో స్పష్టం చేశారు. ప్రజలకు నమ్మకమైన వైద్య సేవలు అందేలా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ సురేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండు బైక్‌లపై 3.7 కిలోల గంజాయి పట్టివేత

### భద్రాచలం ఇసుక రీచ్ సమీపంలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ తనిఖీలు

**భద్రాచలం, సెప్టెంబర్ 1(ప్రభాతవార్త):**

భద్రాచలం ఇసుక రీచ్ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు రెండు ద్విచక్ర వాహనాల్లో తరలిస్తున్న 3.7 కిలోల ఎండు గంజాయిని పట్టుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరు యువకులతో పాటు ఇద్దరు బాల నేరస్తులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ (ఎన్ఫోర్స్‌మెంట్) ఆర్. కిషన్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ సీఐ సీహెచ్. శ్రీనివాస్, ఎస్ఐ సీహెచ్. శ్రీహరి రావు



సిబ్బందితో కలిసి మంగళవారం భద్రాచలం ఇసుక రీచ్ సమీపంలో వాహన తనిఖీలు చేపట్టారు.ఈ క్రమంలో ఒకదాని వెంట ఒకటి అనుమానాస్పదంగా వస్తున్న యమహా లీగి (నంబర్ ప్లేట్ లేని వాహనం), హోండా యాక్టివా స్కూటీ (గబి 08 తివి 7965)లను ఆపి తనిఖీ చేయగా రెండు వాహనాల్లో కలిపి 3.7 కిలోల ఎండు గంజాయి లభించినట్లు అధికారులు తెలిపారు.ఖమ్మం నగరానికి చెందిన కొప్పుల భవజ్ఞ, దాసరి సాత్విక్‌తో పాటు మరో ఇద్దరు బాల నేరస్తులు చింతూరు నుంచి ఖమ్మం వైపు గంజాయిని తరలిస్తుండగా పట్టుబడినట్లు వెల్లడించారు.సీజ్ చేసిన గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ సుమారు రూ.3.65 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. నిందితులను తదుపరి విచారణ నిమిత్తం భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించినట్లు పేర్కొన్నారు.తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ అహ్మద్, కానిస్టేబుళ్లు రాజు, వీరబాబు, తిరుపతి, ఉపేందర్, డ్రైవర్లు సాయి, నవీన్ పాల్గొన్నారు.

# మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పై కేసు నమోదు

### ఎస్సై, తల్లాడ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని నినాదాలు

**తల్లాడ సెప్టెంబర్1 :ప్రభాతవార్త**

తల్లాడ పంచాయతీ శివారు నారాయన పురం గ్రామంలో ఓ చర్చి కాళీ స్థలం విషయంలో రెండు వర్గాల మధ్య రెండు నెలల నుండి వివాదం జరుగుతుండగా మంగళవారం సాయంత్రం మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీర మోహన్ రెడ్డి పై పోలీసులు కేసు నమోదు చేశారు విషయం తెలిసిన వెంటనే తల్లాడ నారాయణపురం చెందిన ఆ పార్టీ కార్యకర్తలు స్టేషన్కు తరలివచ్చారు నారాయణపురం లోని ఓ చర్చి విషయంలో గ్రామంలో రెండు వర్గాల మధ్య పోరు కొనసాగుతుంది గతంలో ఆర్.సి.యం చర్చి నారాయణపురం లో ఉండగా దానికి



సమీపంలోని రాష్ట్రీయ రహదారి పక్కన పెద్ద చర్చిని నిర్మించారు దీంతో అక్కడ కార్యకలాపాలు నిలిపివేయగా ఖాళీ స్థలం ఉంది అయితే ఆ స్థలం అక్కడి ఫాదర్లు మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డి వీర మోహన్ రెడ్డికి విక్రయించారు దీంతో అక్కడి కమిటీ సభ్యులు అమ్మే అధికారం ఫాదర్లకు లేదని ఆ భూమిని మా తాతలు విరాళంగా ఇచ్చారని మాకు తెలియకుండా ఖాళీ స్థలాన్ని విక్రయించే అధికారం మీకు లేదని ఒకరిపై ఒకరు సోషల్ మీడియా ద్వారా ప్రచారాలు చేసుకుంటున్నారు దీంతో మంగళవారం సాయంత్రం ఆ స్థలం కొనుగోలు చేసిన ఒకరిద్దరూ జెండాలు పాతి ఆక్రమించుకుంటుండగా తల్లాడ పోలీసులు ప్రదేశానికి వెళ్లి వీర మోహన్ రెడ్డిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు దీంతో స్టేషన్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది వీరమోహన్ రెడ్డికి సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు కర్నాటి లక్ష్మారెడ్డి డి వెంకట్రావు కోడూరు వీర కృష్ణ సంఘీభావం తెలిపారు

**తల్లాడ ఎస్సై పంచాయతీ కార్యదర్శి సస్పెండ్ చేయాలి**

తనపై అకారణంగా కేసు నమోదు చేసిన తల్లాడ ఎస్సై పై, పంచాయతీ కార్యదర్శి నీ సస్పెండ్ చేయాలని మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డి వీర మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయనే స్వయంగా నినాదాలు చేసుకుంటూ తాను ఏ తప్పు చేయలేదని పోలీస్ ఎస్ఐ కుట్రపూరితంగా కేసు నమోదు చేసి తనను ఇబ్బందులకు గురి చేశారని అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## తల్లాడ లో కాంగ్రెస్ శ్రేణులు నిరసన

**తల్లాడ సెప్టెంబర్ 1 :ప్రభాతవార్త**

పార్లమెంట్లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై ఎఫ్ ఐ ఆర్ నమోదు కావడానికి నిరసనగా తల్లాడ లో మంగళవారం కాంగ్రెస్ శ్రేణులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి అంబేద్కర్ విగ్రహం ముందు నివాళులర్పించారు ఎంతో చరిత్ర కలిగిన రాహుల్ గాంధీ పై పథకం ప్రకారం ఎఫ్ఆర్ నమోదు చేయడానికి కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కార్యక్రమం చేపట్టినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగునూర్ లక్ష్మిరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో గోవింద శ్రీనివాసరావు దుండేటి వీరారెడ్డి రాయల రాము తుమ్మలపల్లి రమేష్ కటి కిరణ్ కుమార్ మారెళ్ళ మల్లికార్జునరావు తాళ్ల జోసెఫ్ కోడూరు రాము తాళ్ల వెంకటేశ్వర్లు



తదితరులు పాల్గొన్నారు

# నేరాలు-దారుణాలు

## రోటవేటర్‌లో పడి యువకుడి మృతి

**ఏన్కూరు,సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:**





ప్రమాదవశాత్తు ట్రాక్టర్ రోటవేటర్ లో పడి యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కేసుపల్లి గ్రా మంలో చోటుచేసుకుంది.మంగళవారం పొలం దున్నుతుండగా ప్రమాదవశాత్తు ఎనుముల గోపి (30) అనే యు వకుడు దుర్మరణం పాలయ్యాడు. గ్రామస్తులు..పోలీసుల కథనం ప్రకారం ట్రాక్టర్ డ్రైవర్ శివాజీ..చేను యజమాని నరసింహారావు..గోపి ముగ్గురు కలిసి ట్రాక్టర్ తో పొలం దగ్గరికి ఉదయం వెళ్లారు.రోటవేటర్ తో పొలం దున్నుతుండగా రోటవేటర్ బోల్టు అమర్చేందుకు గోపి క్రిందకు దిగి ప్రయత్నిస్తుండగా ప్రమాదవశాత్తు రోటవేటర్ లో కాలు పడిపోయింది. రోటవేటర్ వేగానికి శరీరం నుజ్జు నుజ్జై మృతి చెందాడు.డీసీఎం డ్రైవర్ గా పనిచేసే గోపి రెండు రోజుల క్రితమే ఇంటికి వచ్చాడు. ఇంటికి రాకపోయినా బ్రతికేవాడని తల్లి లక్ష్మి కన్నీరు మున్నీరుగా విలపి స్తుంది.అందరితో కలుపుగోలుగా ఉండే వ్యక్తి చనిపోవడంతో కేసుపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నా యి.సంఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించారు.మృత దేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అన్న య్య నరసింహారావు ఫిర్యాదు మేరకు ఎస్ ఐ నార బోయిన సంధ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత విధానమే అమలు చేయాలి

**కారేపల్లి సెప్టెంబరు 1 ప్రభాతవార్త**

ప్రస్తుతం అమలవుతున్న సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత విధానాన్ని కొనసాగించాలని మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షుడుగుగులోతు నెహ్రూ నేతలు అన్నారు.పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం ముందు ఉద్యోగులు, మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. భోజన విరామ సమయంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెండింగ్లో ఉన్న డీఏలను విడుదల చేయాలని, పీఆర్సీ ని ఏర్పాటు చేయాలని నినాదాలు చేశారు ,సీపీఎస్ విధానం ఉద్యోగుల పదవీ విరమణ అనంతర ఆర్థిక భద్రతపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పీఆర్సీ ప్రక్రియను ప్రారంభించి వేతన సవరణపై నిర్ణయం లని విజ్ఞప్తి చేశారు. అలాగే పెండింగ్లో ఉన్న డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డీఏల చెల్లింపులో జాప్యం వల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.సీపీఎస్ రద్దు, పీఆర్సీ ఏర్పాటు, పెండింగ్ డీఏల విడుదల తదితర అంశాలపై ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని నాయకులు కోరారు. సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం నుంచి స్పందన రాకపోతే ఈ నెల పదవ తేదీన హైదరాబాద్లో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పంచాయతీ కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో వ్యక్తికి రెండేళ్ల జైలు రూ.1,000 జరిమానా

**భద్రాచలం క్రైమ్, సెప్టెంబర్ 1(ప్రభాతవార్త):**

దొంగతనం కేసులో నిందితుడికి రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధిస్తూ భద్రాచలం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు తీర్పు వెలువరించింది.భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్లో నమోదైన సీసీ నంబర్ 30/2024 దొంగతనం కేసులో కోడి శేఖర్ అలియాస్ జంపన్న నిందితుడిగా ఉన్నాడు. కేసుకు సంబంధించిన విచారణ పూర్తయిన అనంతరం నిందితుడిపై నేరం రుజువు కావడంతో జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ శ్రీ వి. శివనాయక్ రెండేళ్ల జైలు శిక్ష, రూ.1,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీధర్ వాదనలు వినిపించగా, కోర్టు డ్యూటీ ఆఫీసర్ నరసింహారావు సహకరించారు. పోలీసుల దర్యాప్తు, న్యాయ ప్రక్రియ అనంతరం కోర్టు ఈ తీర్పును వెలువరించింది.




## వారధి పుస్తకంపై ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ

### ఆంగ్లం, గణితం బోధించే టీచర్లు తప్పనిసరిగా హాజరు కావాలి ఐటీడీఏ పీవో



భద్రాచలం, సెప్టెంబర్ 1(ప్రభాతవార్త):

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల్లో విజ్ఞానం, పోటీతత్వాన్ని పెంపొందించేందుకు రూపొందించిన వారధి పుస్తకంపై ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలకు వారధి పుస్తకాలను ముద్రించి సరఫరా చేసినట్లు వెల్లడించారు. పుస్తకాన్ని విద్యార్థులకు సమర్థవంతంగా బోధించేలా గణితం, ఆంగ్ల ఉపాధ్యాయులకు ప్రత్యేక అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు .సెప్టెంబర్ 2న మధ్యాహ్నం 3 గంటలకు భద్రాచలంలోని సీటీఈ(టీడబ్ల్యూ) బీ.ఈడీ కళాశాలలో శిక్షణ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రెండు జిల్లాల ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న గణితం, ఆంగ్ల ఉపాధ్యాయులు తప్పనిసరిగా శిక్షణకు హాజరు కావాలని ఆదేశించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని సంబంధిత ఉపాధ్యాయులు తప్పకుండా శిక్షణకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రాచలం, ఖమ్మం ప్రాంతాల ఏటీడీఓలు ఏసీఎంవో పీఎంఆర్సీ (విద్య) అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించి, శిక్షణకు సంబంధించిన నివేదికలను సకాలంలో సమర్పించాలని పీవో రాహుల్ కోరారు.

## భోజన విరామ సమయంలో ఉద్యోగులు నిరసన

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 1)



ఉద్యోగుల భవిష్యత్ భద్రత కోసం సిపిఎస్ విధానాన్ని రద్దు కోరుతూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరణ చేయాలనే డిమాండ్ తో ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయం ముందు మంగళవారం భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎస్ వ్యతిరేక నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు ప్లే కార్డ్స్ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు డిప్యూటీ తహసీల్దార్ భరణి బాబు టి జి ఎస్ ఆర్ ఏ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గిర్ధవర్ కల్లూరి వెంకటేశ్వరరావు నరసింహారావు కార్యాలయం సిబ్బంది మండలం లోని వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉపాధ్యాయులు జి పి ఓ లు పాల్గొన్నారు .

## దుమ్ముగూడెం మండలంలో సీఈవో నాగలక్ష్మి పర్యటన

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 1)

జిల్లా పరిషత్ సి ఈ ఓ బి నాగలక్ష్మి ౣ మంగళవారం దుమ్ముగూడెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు ఎర్ర బోరు ఆర్లగూడెం గ్రామాల్లో ఫాంపొండ్ పనులను కొత్తపల్లి గ్రామపంచాయతీలో వివో భవన నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు ఎంపీడీవో వివేక్ రామ్ ఎంపీ ఓ వీరారెడ్డి సెర్ప్ ఏపిఎం జగదీష్ పలువురు గ్రామపంచాయతీ కార్యదర్శులు సర్పంచులు పాల్గొన్నారు



## గోదావరి పుష్కర ఘాట్‌కు నిధులు కేటాయించాలి

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 1)

దుమ్ముగూడెం గ్రామం వద్ద పవిత్ర గోదావరి నది తీరాన పరమ శివ నందీశ్వరుడి ఆస్థానం చేరువలో గోదావరి పుష్కర ఘాట్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కుటుంబం అఖిలపక్క నాయకులు భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్ల వెంకటరావుకు సోమవారం ఒక వినతి పత్రాన్ని సమర్పించారు 2027 సంవత్సరంలో జరిగే గోదావరి పుష్కరాలకు దుమ్ముగూడెం గ్రామం భక్తులకు పుణ్యస్నానాలు ఆచరించేందుకు అనువైన ప్రదేశం అని అనేక దేవాలయాలు దుమ్ముగూడెం లో ఉన్నాయని గతంలో పుష్కరాలకు అనేకమంది భక్తులు దుమ్ముగూడెం గ్రామం వచ్చి పుణ్యస్నానాలు ఆచరించారని ఎమ్మెల్యేకు వివరించారు 2003 లో సంవత్సరంలో సుదూర ప్రాంతాల నుండి భక్తులు భద్రాచలం పుణ్య క్షేత్రం సందర్శించి, తదుపరి పర్ణశాల లో పుణ్య స్నానం ఆచరించి,



ఇదే క్రమంలో దుమ్ముగూడెం ఆత్మారములవారిని దర్శించి, పవిత్ర గోదావరి లో పిండ ప్రదానం చేసి స్నానం ఆచరించే వారని భక్తులు అధిక సంఖ్యలో పుష్కరాలకు విచ్చేసి, వారి వారి పిత్రు మూర్తులకు పిండ ప్రదానం హోమ కార్యక్రమం నిర్వహించుట అనాదిగా కొనసాగుతుందని గోదావరి పుష్కర ఘాట్ గా ఉన్న దుమ్ముగూడెం వద్ద గత పుష్కరాలు 2015 లో ప్రభుత్వం పుష్కరాలు అధికారికం గా నిర్వహించకపోయిన వేలాది భక్తులు దుమ్ముగూడెం పుష్కర ఘాట్ పుష్కర స్థానాలకు అనువుగా ఉంటుందని భావించి, ఇక్కడ భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పవిత్ర గోదావరి లో స్నానాలు ఆచరించారని గ్రామస్తులు గుర్తు చేశారు ప్రస్తుతం ఇలాంటి పుష్కర ఘాట్ యధావిధి గా కొనసాగిస్తూ నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించారు అందుకు స్పందించిన ఎమ్మెల్యే వెంకట్రావు సత్వరమే ఇరిగేషన్ ఉన్నతాధికారులు తో ఫోన్లో మాట్లాడారు వారి ద్వారా పుష్కర ఘాట్ కోసం ఉన్నత అధికారులతో మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి, సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు ఎండి హలీం ఖాన్ కొత్తూరు సీతారామారావు బైరెడ్డి సీతారామారావు కెల్లా వేణు చుక్క, గణేష్ షేక్ హుస్సేన్ అహ్మద్ కెల్లా శేఖర్ లంక రాంప్రసాద్ గడ్డం బాలాజీ పెద్దేం, ముత్యాలు కంద్రపు త్రినాథ రెడ్డి గ్రామస్థులు పాల్గొన్నారు

## అసెంబ్లీకిరాని కేసీఆర్ కు ప్రతిపక్ష నేత హోదా ఎందుకు

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 1)

ప్రతిపక్ష నేతగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరై ప్రజల సమస్యలపై మాట్లాడాలని డిమాండ్ చేస్తూ దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం లక్ష్మీ ౣనగరం సెంటర్‌లో ధర్నా నిర్వహించారుఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తెల్లం హారికృష్ణ మాట్లాడుతూ ప్రజలు ప్రతిపక్ష నేతగా కేసీఆర్‌కు బాధ్యత అప్పగించారని ఆ బాధ్యతను విస్మరించి అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉండటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన ప్రతిపక్ష నేతే అసెంబ్లీకి రాకపోతే ప్రజల తరఫున ఎవరు మాట్లాడుతారని ప్రజలు అంతా



గమనిస్తున్నారని ఆయన అన్నారుఅధికారం ఉన్నప్పుడు అసెంబ్లీకి రావడం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అసెంబ్లీకి దూరంగా ఉండటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు పదవి అంటే కేవలం హోదా కాదని ప్రజల పట్ల బాధ్యత అని స్పష్టం చేశారుకేసీఆర్ ఇకనైనా రాజకీయ పర్యటనలకు ప్రకటనలకు పరిమితం కాకుండా అసెంబ్లీకి హాజరై ప్రజల గొంతుకగా నిలవాలని డిమాండ్ చేశారు ప్రజా సమస్యలు నిరుద్యోగం రైతులు, పేదలు, విద్య, వైద్యం వంటి అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించి తన ప్రతిపక్ష నేత బాధ్యతను నిర్వర్తించాలని కోరారుఅసెంబ్లీకి రా కేసీఆర్ ప్రజల కోసం మాట్లాడు ప్రతిపక్ష నేత బాధ్యతను నిర్వర్తించు అంటూ కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేశారుఈ ధర్నా కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ జిల్లా కార్యదర్శిలు లంక అబ్బులు శీరపు అప్పల రెడ్డి మాజీ జెడ్పిటిసి అన్నెం సత్యాలు మాజీ మండల అధ్యక్షుడు వీరమాచినేని వినిల్ బైరెడ్డి సీతారామారావు టీపీసీసీ మీడియా!! కమ్యూనికేషన్స్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోఆర్డినేటర్ కనుబుద్ది దేవా జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మోతుకూరి శ్రీకాంత్ సర్పంచ్ లు కంగాల వెంకటేష్ పోడియం సుబ్బారావు ఉప సర్పంచ్ వాగే శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మెట్టుపల్లి నటరాజ స్వామి మట్టా శివాజీ పూజారి సూర్యచంద్రరావు గడ్డం బాలాజీ డింగి సందీప్ రెడ్డి లంకా శివకుమార్ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ వాసం రాంకుమార్ కెల్లా శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుపై నిరాధార ఆరోపణలు సరికావు

### దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెల్లం హరికృష్ణ

దుమ్ముగూడెం :ప్రభాత వార్త (సెప్టెంబర్ 1)

భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పై టీఆర్ఎస్ నాయకులు చేస్తున్న నిరాధార ఆరోపణలను దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ ఖండించారు మంగళవారం లక్ష్మీ ౣనగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం నియోజకవర్గ అభివృద్ధి కోసం



ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్న సమయంలో కావాలనే వ్యక్తిగత విమర్శలు అసత్య ఆరోపణలు చేయడం రాజకీయంగా ఎంతమాత్రం సమంజసం కాదని హితవు పలికారు ప్రజల మధ్య ఆదరణ కోల్పోతున్న కొందరు టీఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుపై ఆయన ప్రతిష్టను దెబ్బతీసే విధంగా తప్పుడు ప్రచారానికి పాల్పడుతున్నారని విమర్శించారుఆరోపణలు చేయడం సులభం వాటిని నిరూపించడం ముఖ్యం ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని బిఆర్ఎస్ నాయకులకు సూచించారుభద్రాచలం నియోజకవర్గ ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని అభివృద్ధి సంక్షేమం ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన సమయంలో రాజకీయ విమర్శల పేరుతో వ్యక్తిగత దూషణలకు దిగడం తగదన్నారు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పై ఆరోపణలు చేసే వారు ఆధారాలతో మాట్లాడాలనీ లేకపోతే నిరాధార ఆరోపణలకు ప్రజలే తగిన సమాధానం చెబుతారని రాజకీయ విమర్శలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని అయితే అసత్య ప్రచారాన్ని మాత్రం సహించేది లేదని హరికృష్ణ స్పష్టం చేశారు

## శిరీష ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తులతో ర్యాలీ

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 1)

హైదరాబాదులో ఒక దుర్మార్గుని చేతిలో బలైపోయిన శిరీష ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీ ౣనగరం నుండి ములకపాడు వరకు మంగళవారం సాయంత్రం క్రొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు శిరీష నువ్వు హతమార్చిన



నిందితున్ని కఠినంగా శిక్షి ంచాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పలువురు ఆదివాసి నాయకులు ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు

# దివ్యాంగులకు రూ.6 వేలు పెన్షన్ ఇవ్వాలి

**5న ఖమ్మంలో నేషనల్ కాన్ఫరెన్స్**

**విహెచ్‌పిఎస్ జాతీయ కోర్ కమిటీ చైర్మన్ గోపాల్‌రావు**




**ఖమ్మం, సెప్టెంబర్ 1, ప్రభాత వార్త:** దివ్యాంగులకు ఆరు వేల రూపాయల పింఛన్ ఇవ్వాలని, రాజకీయ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని విహెచ్‌పిఎస్ జాతీయ కోర్ కమిటీ చైర్మన్ ఎల్.గోపాల్‌రావు డిమాండ్ చేశారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 5న ఖమ్మంలో నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్న కొత్త పెన్షన్ దారులందరికీ దరఖాస్తు చేసుకున్న తేదీ నుండి మంజూరు చేయాలన్నారు. ఎన్నికల హామీ మేరకుస్థానిక సంస్థలలో దివ్యాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్లు ప్రకటించాలన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలలో నాలుగు శాతం ఉద్యోగాల భర్తీ చేయాలన్నారు. వికలాంగురోస్టర్లు పది లోపు సవరించాలన్నారు. ఎస్ఆర్‌డి జిఓను తక్షణమే ఇవ్వాలన్నారు. డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో 4 శాతం రిజర్వేషన్ల కల్పించాలన్నారు. దివ్యాంగుల శాఖ స్వతంత్రత జిఓ అమలు చేస్తూ అన్ని జిల్లాల్లో పూర్తి స్థాయి సిబ్బందిని నియమించాలన్నారు. సహకార సంస్థను బలోపేతం చేస్తూ ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. సంస్థకు ఉన్న ఆస్తులను దివ్యాంగుల సంక్షేమ అభివృద్ధికి ఉపయోగించాలన్నారు. ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. 50 లక్షల విలువైన ఆరోగ్య భద్రత బీమా కార్డు ఇవ్వాలన్నారు. దివ్యాంగుల డిమాండ్లను పరిశీలించి పరిష్కరించాలని, లేకుంటేవిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. 5న జరిగే కాన్ఫరెన్స్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కోర్ కమిటీ వైస్ చైర్మన్ అంధె రాంబాబు, విహెచ్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు సుజాత సూర్యవంశీ, రాష్ట్ర అధ్యక్షులుకాళ్ల జంగయ్య, జాతీయ మహిళా అధ్యక్షురాలు సామినేని భవానీ చౌదరి, విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు బొజ్జా జీవరత్నం, ఎంఎస్‌పి మాజీ అధ్యక్షులు అంజి మాదిగ, ఎంఆర్ పిస్ జిల్లా ఇన్‌ఛార్జి విజయ్ మాదిగ, విహెచ్‌పిఎస్ నాయకులు భారతి, పుల్లమ్మ, సీతారాములు, సాయి, ఎంఆర్‌పిస్ నాయకులు రాము మాదిగ, భాకీ శ్రీను మాదిగ, గాజుల నర్సింగరావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల వెంట విచ్చలవిడిగా బడ్డీ కొట్లు

**కార్పొరేషన్ ఆదాయానికి గండి**

**ప్రైవేట్ వ్యక్తుల జేబుల్లోకి వేల రూపాయలు?**

**పట్టించుకోని నగరపాలక అధికారులు**



**ఖమ్మం గాంధీ చౌక్ సెప్టెంబర్ 1, ప్రభాత వార్త:** నగరంలో ప్రధాన రహదారులు, ఫుట్‌పాత్‌లు, కూడళ్ల పరిసరాల్లో బడ్డీ కొట్లు, తాత్కాలిక చిరు వ్యాపారాలు విచ్చలవిడిగా వెలుస్తున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల రాకపోకలకు ఉపయోగపడాల్సిన ఫుట్‌పాత్‌లు, రోడ్డు మార్జిన్లు ఆక్రమణలకు గురవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నగర పరిధిలోని చెరువు బజార్ నుంచి మమత రోడ్డుకు వెళ్లే ప్రధాన రహదారి కబేలా వద్ద ప్రభుత్వ స్థలాన్ని వినియోగించుకున ఓ బడ్డీ కొట్టు వ్యాపారి నుంచి నిబంధనల ప్రకారం రుసుములు వసూలు చేయాల్సి ఉంటుంది. అయితే అధికారిక రశీదులు లేకుండానే మస్జిదుకు సంబంధించిన ప్రైవేట్ వ్యక్తులు నెలవారీగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో కార్పొరేషన్‌కు చేరాల్సిన ఆదాయం పక్కదారి పడుతూ, వేల రూపాయలు ప్రైవేట్ వ్యక్తుల జేబుల్లోకి వెళ్తున్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు బడ్డీ కొట్ల ఏర్పాటుతో పాదచారులకు ఇబ్బందులు, వాహనదారులకు ట్రాఫిక్ సమస్యలు, పారిశుధ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా రద్దీ ప్రాంతాల్లో రోడ్డు పక్కన అనుమతులు లేకుండా నిర్మించే తాత్కాలిక దుకాణాలు ప్రమాదాలకు కారణమయ్యే అవకాశం ఉంది. నగరపాలక సంస్థ పరిధిలో ఎన్ని బడ్డీ కొట్లకు అనుమతులు ఉన్నాయి? ఎన్ని కొట్ల నుంచి రుసుములు వసూలవుతున్నాయి? రోజువారీ, నెలవారీగా ఎంత ఆదాయం సమకూరుతోంది? అనధికారికంగా డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తులెవరు? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉంది. కార్పొరేషన్ ఆదాయానికి గండి పడకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అక్రమ బడ్డీ కొట్లను గుర్తించడంతో పాటు, వసూళ్ల వ్యవహారంపై పారదర్శకంగా దర్యాప్తు చేయాలని నగరవాసులు కోరుతున్నారు.

# టీయూసిఐ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ని జయప్రదం చేయండి




**ఖమ్మం అర్బన్, సెప్టెంబర్ 01(ప్రభాత వార్త )** సెప్టెంబర్ 6న నిర్వహించే టి యు సి ఐ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ఖమ్మం పట్టణంలోని రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర జనరల్ కౌన్సిల్ విజయవంతం చేయాలని, మంగళవారం ఇల్లందు రోడ్డు లో,ఎన్ ఎస్ పి గెస్ట్ హౌస్ నుంచి బైపాస్ రోడ్డు వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య మాట్లాడుతూ భారతదేశంలో కార్మిక వర్గ పరిస్థితులు రోజురోజుకు దిగజారుతున్నాయని వారు అన్నారు, నోయిడా, గుర్గావ్, తదితర రాష్ట్రాలలో పారిశ్రామిక కార్మికులు వీధుల్లోకి వచ్చి హక్కుల కోసం నినదించిన విషయం విధియతే, కేవలం బ్రతకటానికి జీవించడానికి కావలసిన వేతనం ఇవ్వాలని ఉద్యోగ భద్రత పని స్థలాలలో వేధింపులు మానుకోవాలని ఉద్యమిస్తున్న కార్మికులపై పాలకులు భాష్పవాయి ప్రయోగాల గురి చేస్తున్నారని ఆమె విమర్శించారు, కార్మికులు సంఘటితంగా పోరాటమూలంగా కొన్ని హక్కులు సాధించుకో గలిగారు నామమాత్రపు వేతనాల పెంపుదల్ని ఆ రాష్ట్ర ప్రభుత్వాలు చేశాయి కానీ కార్మికుడి కుటుంబం వారి జీవనం గౌరవంగా బతికే వేతనాలు పెంచలేదని నేడున్న ధరల పరిస్థితిలో మరింత పేదరికంలోకి నెట్టివేసిందని ,నిత్యం సంఘర్షణతో కార్మిక వర్గం జీవిస్తుందని వారన్నారు, మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చాక 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మిక హక్కులపై దాడికి పాల్పడుతుందని, సమ్మె హక్కును, కాలు రాసిందని వారన్నారు. కాంట్రాక్ట్ పేరుతో శాశ్వతంగా కాంట్రాక్టు వ్యవస్థను కొనసాగించే చర్యలకు మోడీ ప్రభుత్వం పూనుకున్నదని లక్షలాదిమంది కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు లేక దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారని ముఖ్యంగా తెలంగాణలో నాలుగు లక్షల కాంట్రాక్ట్ కార్మికులు దుర్భరమైన జీవితాన్ని గడుపుతూ పనిచేస్తున్నారని వారు అన్నారు, దేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు స్వదేశీ దేశభక్తి బిజెపి ప్రభుత్వం 100!! పెట్టుబడులను ఆహ్వానిస్తుందని వాణిజ్య ఒప్పందాల్లో దేశ ప్రజలకు రైతులకు కార్మికుల నష్టకరమైన ఒప్పందాలు కుదుర్చుకుంటుందని వారు విమర్శించారు. కావున తెలంగాణ రాష్ట్రంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సవాలని అధిగమించి సంఘటితమై మరింత ఉత్తేజవంతమైన ప్రభావంతమైన ఉద్యమాలు నిర్మించడానికి విషయాల ఐక్య ఉద్యమాలు నిర్మించడంతోపాటు టియుసిఐ కార్మిక వర్గంలో మరింత లోతుగా వెళ్లే కర్తవ్యాలను రూపొందించుకోవడని తెలంగాణ వ్యాప్తంగా ఎన్నుకోబడ్డ 500 మంది ప్రతినిధులతో ఈ జనరల్ కౌన్సిల్ జరుగుతుంది, కావున ఈ జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని కార్మికుల పిలుపునిచ్చారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో టియుసిఐ నగర కార్యదర్శి కే శ్రీనివాస్ నగర్ నాయకులు రాంబాబు ,లచ్చయ్య, మహేష్, సైదులు, చంద్రయ్య ,బాలరాజు, రాము తదితరులు ఉన్నారు.




## వినాయక విగ్రహాల నిమజ్జనానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.



ఖమ్మం నగరంలో వినాయక నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షి తంగా నిర్వహించేందుకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రత్యేక దృష్టి సారించారు. మున్నేరు నదిలో ప్రస్తుతం నీటి లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో వినాయక విగ్రహాల నిమజ్జనానికి ప్రత్యామ్నాయంగా అనువైన చెరువులను మంగళవారం పరిశీలించారు.పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులు, సంబ్రాధి ఉత్సవ కమిటీ తో కలిసి నిమజ్జనానికి అనువైన చెరువులను సందర్శించి, అక్కడి పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అందులో భాగంగా ఖమ్మం అర్బన్ మండలంలోని దంసలాపురం గ్రామపంచాయతీ లోని కొత్తూరు చెరువు సందర్శించి పరిశీలించారు.గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన భద్రతా, ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు.నిమజ్జన ప్రాంతాల్లో విగ్రహాల తరలింపు, వాహనాల రాకపోకలు, పార్కింగ్, భక్తుల భద్రత తదితర అంశాలపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని ఈ సందర్భంగా సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అన్ని శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో విజయవంతంగా జరిగేలా పోలీస్ శాఖ అన్ని చర్యలు చేపడుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, టౌన్ ఏసీపీ రమణమూర్తి, ఎస్బి ఏసీపీ మహేష్, ఇన్స్పెక్టర్ మోహన్ బాబు, భానుప్రకాష్, సంబ్రాధి ఉత్సవ కమిటీ వినోద్ లాహుటి, విద్యాసాగర్ శ్రీహరి, ప్రసన్నకృష్ణ, సుధాకర్,యుగేందర్ శర్మ, సురేష్ శర్మ పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండర్స్ బలవంతంగా డబ్బులు వసూళ్లు, బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలు.

**ప్రజలకు అసౌకర్యం కలిగించే విధంగా ప్రవర్తిస్తే కేసులు నమోదు చేస్తాం**

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త

ట్రాన్స్ జెండర్స్ సమాజంలో అందరితో సమానంగా గౌరవంగా జీవించేలా స్వయం ఉపాధి అవకాశాల కోసం ప్రయ త్నాలు చేయాలని, అందుకు అవసరమైన సహకారం అందేలా ప్రయత్నం చేస్తామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ట్రాన్స్‌జెండర్స్ తో సమావేశం నిర్వహించారు. అయితే శుభకార్యాలు, వివాహాలు, ఇతర కార్యక్రమాలకు వెళ్లి ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం, బలవంతంగా డబ్బులు వసూలు చేయడం వంటి చర్యలు పాల్పడవద్దని సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలిగించే విధంగా వ్యవహరిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. ట్రాన్స్‌జెండర్స్ పై ఉన్న వివక్షను తొలగించి సమాజంలో సొంతంగా బతికేలా జీవనోపాధి కోసం పోలీస్ అధికారులు ప్రయత్నం చేస్తామనడం ఒక సానుకూల పరిణామం అని పలువురు ట్రాన్స్‌జెండర్స్ హర్షం వ్యక్తం చేశారు.




## అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

**సమీక్ష నిర్వహించిన జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అజయ్ కుమార్**

కొత్తగూడెం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:



సింగరేణి ప్రధాన కార్యాలయం నుండి జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ సెక్యూరిటీ కే.అజయ్ కుమార్ సింగరేణి వ్యాప్తముగా గల అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో మంగళవారం నాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షను నిర్వహించారు. ఈ సంధర్భముగా ఏరియాల వారీగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులు, గ్రాట్యుటీ, క్వార్టర్ కౌన్సిలింగ్, సిఎంపిఎఫ్/ సిపిఆర్ఎంఎస్ లకు లైఫ్ సర్టిఫికెట్ లకి సంబంధించిన విషయాల గురించి సమీక్షి ంచి టెర్మినల్ బెనిఫిట్స్, గ్రాట్యుటీ చెల్లింపుల ప్రక్రియలనువేగవంతం చేయాలని, కారుణ్యానియమకాలు, ఎంఎంసి, ఎల్ఎస్పి మరియు క్వార్టర్ కౌన్సిలింగ్ కి సంబందించిన నివేదికలను సకాలం లో పంపించాలని, ఉద్యోగుల సంక్షేమం కి సంబందించిన అంశాలలో ఎటువంటి జాప్యం చేయకుండా నిబంధనలనుసరించి త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. డిజిఎం(పర్సనల్) లు బి.శివకేశవ రావు, ముకుంద సత్య నారాయణ, డివై.పిఎం లు వి.అనీల్ కుమార్, కే.సునీల్ కుమార్, కే.శివ కుమార్, సీనియర్ పిఓ మండల శ్రీనివాస్, వెల్ఫేర్ ఆఫీసర్ ఎండి.ఖలీల్ అహ్మద్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద్ , అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## కార్పొరేట్ లో టిబిజికేఎస్ ఆధ్వర్యంలో నిరసనలు

కొత్తగూడెం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:

సింగరేణి మెడికల్ బోర్డు లో సింగరేణి కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ ఈరోజు నిరసనగా సింగరేణి వ్యాప్తంగా టీబీజీకేస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలతో చేపట్టిన నిరసన సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేత కార్పొరేట్ ఏరియాలో విజయవంతంఅయింది. టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాసరావు మాట్లాడుతూ... ప్రతినెల క్రమం తప్పకుండా మూడు మెడికల్ బోర్డులో నిర్వహించి అనారోగ్యంతో బాధపడుతూ మెడికల్ బోర్డు దరఖాస్తు చేసుకున్న అర్హులైన కార్మికులందరినీ మెడికల్ అన్ఫిట్ చేయగలరు అని డిమాండ్ చేస్తున్నాం. తెలంగాణ బొగ్గు గనికార్మిక సంఘం గౌర వ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, అలాగే చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ పిలుపుమేరకు స్వాగతిస్తూ సెప్టెంబర్ ఒకటో తేదీన కార్పొరేట్ ఏరియా అన్ని డిపార్ట్మెంట్లో నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం నిర్వహించి సంబంధిత డిపార్ట్మెంట్లో అధికారులకు పిట్ సెక్రటరీఆధ్వర్యంలో కార్పొరేట్ అధ్యక్షతన వినతి పత్రాలు అందజేసి విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ నెంబర్ కంచర్ల శ్రీనివాస్, ప్రసాద్, బ్రాంచ్ కమిటీ నెంబర్ రవివర్మ, పిట్ సెక్రటరీ సూర్యనారాయణ, అసిస్టెంట్ సెక్రటరీ అమరేందర్, టీబీజీకేస్ కుటుంబ శ్రేణులు పాల్గొన్నారు



# రైల్వే వంతెనల మంజూరు కోసం కృషి చేస్తున్నా

**ప్రజా భద్రత, రవాణా**

**సౌకర్యాలే లక్ష్యంగా ప్రణాళికలు**

**రైల్వే శాఖ అనుమతులతో**

**త్వరలోనే పనులు**

**కొత్తగూడెం ఎమ్మెల్యే**

**కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:

ప్రజల భద్రత, సాఫీగా రాకపోకలు సాగించేందుకు నియోజకవర్గ పరిధిలో రైల్వే వంతెనలు, గేట్ల నిర్మాణం అత్యంత ఆవశ్యకమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలోని పలు ప్రధాన ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి, లెవల్ క్రాసింగ్లు, ఆర్వోబీ,



ఆర్యూబీల మంజూరు కొరకు దక్షి ణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్తో పాటు ఉన్నతాధికారులకు వినతిపత్రాలు సమర్పించి నిరంతరం కృషి చేస్తున్నామని మంగళవారం ఆయన తెలిపారు. ఈ ప్రయత్నాల ఫలితంగా మంగళవారం రైల్వే ఏడీఈ రవి, జేఈ జావిద్, ఆర్ అండ్ బి ఈఈ నాగేశ్వరరావు సంబంధిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన జరిపారని పేర్కొన్నారు. బూడిదగడ్డ వద్ద వర్షాల సమయంలో ఎదురయ్యే ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారంగా కొత్త ఆర్యూబీ లేదా గేటు ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులను



కోరినట్లు వెల్లడించారు. హేమచంద్రాపురం బైపాస్ రోడ్డుపై ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు ఆర్వోబీ, రైటర్బస్తీ గొల్లగూడెం మధ్య రవాణా సౌలభ్యం కోసం ఆర్యూ బీ నిర్మాణాల ను ప్రతిపాదించినట్లు వివరించారు. రామవరం గరిమెళ్ళపాడు మధ్య సురక్షి త ప్రయాణానికి రైల్వే గేటు లేదా ఆర్యూబీ, అలాగే సింగరేణి మెయిన్ హాస్పిటల్ వద్ద రద్దీకి అనుగుణంగా ప్రస్తుత ఆర్వోబీ విస్తరణ పనులు త్వరలోనే పట్టాలెక్కేలా చర్యలు తీసుకుంటున్నామని, ఈ నాలుగు ప్రతిపాదనలకు త్వరలోనే మంజూరి లభించి నిధులు విడుదలవుతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# ప్రతి నెల మూడు మెడికల్ బోర్డులు నిర్వహించాలి

**టిబిజికేఎస్ ఆధ్వర్యంలో**

**నల్లబ్యాడ్జీలతో నిరసన**

రుద్రంపూర్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:

సింగరేణిలో ప్రతి నెల క్రమం తప్పకుండా 3 మెడికల్ బోర్డులు నిర్వహించి, అనారోగ్యంతో మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న కార్మికులందరినీ 100!! అన్ఫిట్ చేయాలని డిమాండ్ చేస్తూ నల్ల బ్యాడ్ లతో నిరసన కార్యక్రమం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా లోని ఉద్యోగులందరూ గడప రాజయ్య వైస్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిబిజికేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ మాట్లాడుతూ... సింగరేణిలో 1998లో రద్దు చేసిన డిపెండెంట్ ఉద్యోగాల స్థానంలో గౌరవనీయులు శ్రీ కేసీఆర్ గారు తొలి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కారుణ్య నియామకాలు ప్రవేశపెట్టారు. తద్వారా 14 వేల



పైచిలుకు కార్మికులను మెడికల్ "ఇన్వ్యాలిడేట్" చేయడం జరిగింది. తద్వారా ఉద్యోగం కోరుకున్న వేలాది కార్మిక కుటుంబాలకు న్యాయం జరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో దరఖాస్తు చేసుకున్న వారిలో 80!! పైన కార్మికులు మాత్రమే మెడికల్ అన్ఫిట్ అవుతున్నారని నెలకు రెండు బోర్డులు మాత్రమే పెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ, ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ సంఘాలు కార్మికుల ఎదుట మొసలి కన్నీరు కార్చాయి. ఎన్నికల్లో మేము గెలిస్తే దరఖాస్తు చేసుకున్న కార్మికులకు నూటికి నూరు శాతం మెడికల్ అన్ఫిట్ చేయిస్తామని, ప్రతి నెల కనీసం మూడు మెడికల్ బోర్డులు నిర్వహిస్తామని హామీల వరద సృష్టించారు. ఆచరణలో మాత్రం దాదాపు 15 నెలలో బోర్డు నిర్వహించలేదు. 10 శాతానికి మించి మెడికల్ అన్ఫిట్ జరగడం లేదు. మెడికల్ బోర్డు ఎప్పుడు నిర్వహిస్తారో అని ఎదురు చూడటంలో కార్మికుల సర్వీసు పూర్తి అవుతున్నది. ఇప్పటికైనా దరఖాస్తు చేసి మెడికల్ బోర్డు కోసం ఎదురుచూస్తున్న కార్మికుల కుటుంబాల భవిష్యత్తు దృష్ట్యా నిరంతరాయంగా మెడికల్ బోర్డు నిర్వహించి రోగాలతో బాధపడుతున్న వారందరినీ మెడికల్ ఇన్వ్యాలిడేట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో గడప రాజయ్య,కాగితపు విజయ్ కుమార్, బూర్గుల రవికుమార్, సంతోష్, నిశాంత్,నమిల్ల వెంకటేశ్వర్లు, అలీమ్ పాష వినీత్, అజీజ్,అజీమ్, బాలాజీ,అన్వర్ పాషా, నవీన్,శంకర్, వెంకట్రావు,అనుదీప్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# డిల్లీ నడిబొడ్డున కథంతొక్కిన భద్రాద్రి జిల్లా సిపిఐ శ్రేణులు

**లక్షలాది మందికి పోరాట**

**స్ఫూర్తినిచ్చిన రాంలీలా మైదాన్ సభ**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:

దేశంలో మార్పు కోసం కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహించాల్సి న అవసరం ఉందని, ఆ పోరాటాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శ్రేణులు ఎల్లప్పుడూ అగ్రభాగాన ఉంటాయని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా స్పష్టం చేశారు. దేశంలో మార్పు రావాలనే ప్రధాన నినాదంతో బద్లావ్ జరూరి హై దేశ రాజధాని న్యూఢిల్లీలోని చారిత్రాత్మక రాంలీలా మైదానంలో మంగళవారం నిర్వహించిన భారీ బహిరంగ సభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నలుమూలల నుంచి 500 మందికి పైగా సిపిఐ శ్రేణులు, కార్మికులు, రైతులు, ప్రజలు భారీ ఎత్తున తరలివెళ్లారు. అజ్మీరీ గేట్ సెంటర్ నుంచి రాంలీల మైదానం




వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ నాయకులు కార్యకర్తలు భారీ ప్రదర్శన నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా, విద్యార్థి, నిరుద్యోగ, మహిళా వ్యతిరేక విధానాల వల్ల దేశంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ, సామాన్య ప్రజల హక్కులను కాలరాస్తున్న పాలకుల తీరును ఎండగట్టేందుకే రాంలీలా మైదానంలో ఈ మహా గర్జన నిర్వహించామని తెలిపారు. ఈ మహాసభ ఇచ్చిన గొప్ప స్ఫూర్తితో రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా సమరశీల ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ర్యాలీలో నాయకులు కల్లూరు వెంకటేశ్వరరావు, మేయర్ మూడ్ గణేష్, సలిగంటి శ్రీనివాస్, మున్నా లక్ష్మీ ్మకుమారి, సరెడ్డి పుల్లారెడ్డి, కంచర్ల జమలయ్య, బి పూర్ణచంద్రరావు, మువ్వ వెంకటేశ్వరరావు, చంద్ర నరేంద్ర కుమార్, ఉప్పుశెట్టి రాహుల్, అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శులు వాగబోయిన రమేష్ అనంతనేని సురేష్ డి సుధాకర్ జక్కుల రాజబాబు, కార్పొరేటర్లు సర్పంచులు పార్టీ ప్రజాసంఘాల బాధ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# వార్డుల్లో పర్యటించిన చైర్‌పర్సన్ , నాయకులు

**ప్రజా అవసరాల గుర్తింపు**

**రోడ్లు,డ్రైనేజీల నిర్మాణానికి సమగ్ర నివేదికలు**

!మధిర సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



మధిర మున్సిపాలిటీ పరిధిలో అవసరమైన మౌలిక ప్రజా అవసరాల ను గుర్తించే క్రమంలో మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాతమున్సిపల్ కమిషనర్ శామ్యూల్ పాల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు 15 16 వార్డులో పర్యటించారు. మధిర మున్సిపాలిటీ అభివృద్ధికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక దృష్టిసారించి రూ 62 కోట్లను విడుదల చేసిన సంగతి తెలిసిందే. మధిర మున్సిపాలిటీ వార్డుల్లో మెటల్ రోడ్ల నిర్మాణం కోసం రూ. 17 కోట్లు, మధిర మున్సిపాలిటీ వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ. 46 కోట్లు, అలాగే సీసీ డ్రైన్లు, ఆర్‌సీసీ కల్వర్టులు రూ. 62 కోట్ల పనులపై వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి నివేదికలను అందజేయాలని ,మధిర మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ మున్సిపాలిటీ అభివృద్ధి కమిటీ సభ్యులు వార్డులలో తక్షణమే నిర్మించాల్సిన సీసీ రోడ్లు, డ్రైనేజీల స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పనులను గుర్తించారు. మధిర పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి రూ. 62 కోట్ల భారీ నిధుల ప్రతిపాదనలకు చొరవ చూపిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి వార్డులో పేరుకుపోయిన మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ, వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా డ్రైనేజీ వ్యవస్థను పునర్నిర్మించి, పట్టణ రూపురేఖలు మారేలా నాణ్యమైన రోడ్లను అందుబాటులోకి తెస్తామని చెప్పారు.అధికారుల నివేదికల ప్రక్రియ పూర్తి కాగానే పనులను సత్వరమే ప్రారంభించి మధిరను ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తామని చైర్పర్సన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోన ధని కుమార్, డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి డా. వాసిరెడ్డి రామనాథం, కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్ తలుపుల వెంకటేశ్వర్లు, మిరియాల వెంకటరమణ గుప్తా, రంగా శ్రీనివాసరావు తన్నీరు రామకృష్ణ కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు నకరికంటి రాజేశ్వరి కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు మాగం ప్రసాద్ మైలవరం చక్రి నాయకులు సామినేని రామనాథం, బోయపాటి వెంకటేశ్వరరావు నకిరిగంటి గోవిందు జగన్నాథచారి సబ్ ఇంజనీర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ పై ఎఫ్ ఐ ఆర్‌కు నిరసనగా కాంగ్రెస్ ర్యాలీ

మధిర సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా లౌకిక ప్రజాస్వామ్య సమానత్వ విలువలను కాల రాస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,, మండల పట్టణ అధ్యక్షులు పారుపల్లి విజయ్ తలుపుల వెంకటేశ్వర్లు విమర్శించారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పై కేంద్ర ప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. కేంద్ర, ఉత్తరాఖండ్ బీజేపీ ప్రభుత్వాల తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సభా వేదికను కొన్ని హిందూత్వ సంస్థలు శుద్ధీకరణ హోమంతో శుద్ధి చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. దేశ రాజ్యాంగం కల్పించిన లౌకిక, ప్రజాస్వామ్య, సమానత్వ విలువలకు విరుద్ధంగా అంటరానితనం, మనువాద భావజాలాన్ని ప్రోత్సహించే చర్యలను వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం, ఉత్తరాఖండ్ బీజేపీ ప్రభుత్వాన్ని పార్లమెంట్‌లో ప్రశ్నించిన రాహుల్ గాంధీ పై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ప్రజాస్వామ్య హక్కులపై దాడిగా భావిస్తున్నామని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ప్రజా సమస్యలపై, రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుల గొంతును అణచివేయడానికి ఎఫ్ఐఆర్‌లను ఉపయోగించడం సరికాదని పేర్కొన్నారు. ..రాహుల్ గాంధీ..పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బండారు నరసింహారావు, మున్సిపాలిటీ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం వైస్ చైర్మన్ కోన ధని కుమార్ జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మిర్యాల వెంకటరమణ గుప్తా, పులిబండ్ల చిట్టిబాబు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరంశెట్టి కిషోర్ పాటిబండ్ల సత్యంబాబు, రంగా శ్రీను తూమాటి నవీన్‌రెడ్డి, వంగవీటి రాజశేఖర్ వివిధ గ్రామాల సర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీపై కేసులకు నిరసనగా రాస్తారోకో

ముదిగొండ ప్రభాతవార్త :



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టిందని ఆరోపిస్తూ ముదిగొండ మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపూడి బుచ్చిరాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాహుల్ గాంధీపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కొమ్మినేని రమేష్ బాబు, మల్లెల అజయ్, ఉసికల రమేష్, కోడె నాగేశ్వరరావు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మారెళ్లపాడు కెనాల్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం.

అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 01:



అశ్వాపురం మండలం మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం లెఫ్ట్ కెనాల్ పనుల పురోగతిని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు.ఈ సందర్భంగా జరుగుతున్న కెనాల్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా పనులను నాణ్యతతో చేపట్టాలని, పనుల్లో వేగం పెంచి నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రాజెక్టు పనులు పూర్తయితే రైతులకు సాగునీటి అందుబాటు మరింత మెరుగుపడి,వ్యవసాయ రంగానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఓరుగంటి రమేష్ బాబు, మండలమండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఊసా అనిల్ కుమార్, సీతారాంపురం సర్పంచ్ సబ్కా పిచ్చయ్య, మట్టా వీరభద్రారెడ్డి, గొల్లపల్లి నరేష్, రావులపల్లి నరసింహారావు, వేముల విజయ్, బట్టి వెంకన్న ఇతర వార్డు సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానంపై వైద్యశాఖ అవగాహన ర్యాలీ



మధిర సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని దెందుకూరు పీహెచ్సీ వైద్యులు సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం ప్రజల్లో నేత్ర దానం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆశ డే ను పురస్కరించుకొని నేత్రదానంపై విస్తృత అవగాహన కల్పించాలన్న ప్రభుత్వ ఆదేశాలు మేరకు కార్యక్రమం లో పాల్గొన్న ఆశ కార్యకర్తల తో గ్రామంలో వైద్య లు డా.పృథ్వి రాజ్ నాయక్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించినారు. ఈ సందర్భంగా వైద్య అధికారి మాట్లాడుతూ నేత్ర దానం పై ప్రతి ఆరోగ్య సిబ్బందిసంపూర్ణ అవగాహన కలిగి ప్రజల లను చైతన్య పర్చాలి అని వారు వివరించారు ఈ కార్యక్రమం లో డా. చెరుకూరి దివ్య శృతి, సిహెచ్ఓ వి వెంకటేశ్వర్లు హెల్త్ విజిటర్ సరోజినీ దేవి ఎ ఎన్ ఎమ్ లు హెల్త్ అసిస్టెంట్ లు పీహెచ్ సీ సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీనిధి లో దివిస్ లాబొరేటరీస్ ఇంటర్వ్యూలు ఉద్యోగాలకు ఎంపికైన యువత



మధిర సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

శ్రీనిధి డిగ్రీ కళాశాలలో దివిస్ లాబోరేటరీస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉద్యోగ ఇంటర్వ్యూలు విజయవంతంగా పూర్తయ్యాయి. కళాశాలకు చెందిన పాత విద్యార్థులు, విద్యార్థినులు పరిసర ప్రాంతాలలో ఉన్న నిరుద్యోగులు ఇంటర్వ్యూలకు హాజరై తమ ప్రతిభను ప్రదర్శించారు. ఇంటర్వ్యూలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, విద్యార్థినులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు దివిస్ ప్రతినిధులు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించింది.కళాశాల చైర్మన్ వై. అనిల్ కుమార్ నెహ్రూ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కళాశాల తరఫున నిరంతరం క్యాంపస్ డ్రైవ్‌లు, ఉద్యోగ ఇంటర్వ్యూలు మధిరలో నిర్వహిస్తున్న ఏకైక కళాశాల శ్రీనిధి డిగ్రీ కళాశాల అని అన్నారు . ఎంపికైన అభ్యర్థులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

## సరస్వతి మృతికి మాజీ ఎమ్మెల్యే సండ్ర నివాళి

ముదిగొండ ప్రభాతవార్త



మేడేపల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్సీ సామినేని హిమంతరావు సతీమణి సరస్వతి భౌతికకాయానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. సరస్వతి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ హరిప్రసాద్, పోట్ల ప్రసాద్, ధర్మ, పచ్చ సీతారామయ్యతో పాటు వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని సరస్వతికి నివాళులర్పించారు.

# ప్రజాధనానికి లెక్క చెప్పాల్సిందే

**ప్రజలకు దూరమైన ప్రతిపక్ష నేతకు పదవిలో కొనసాగే హక్కు లేదు**

**బాధ్యతాయుత ప్రతిపక్షం కోసం కాంగ్రెస్ పోరాటం**

**భద్రాచలంలో కాంగ్రెస్ శ్రేణుల కదంతొక్కిన బైక్ ర్యాలీ**



భద్రాచలం, సెప్టెంబర్ 1(ప్రభాతవార్త)

ప్రజాధనానికి లెక్క చెప్పాలని, ప్రజలకు దూరంగా ఉంటున్న ప్రధాన ప్రతిపక్ష నాయకుడు తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ భద్రాచలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీకి కాంగ్రెస్ శ్రేణులు, యువత, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ సెంటర్, యూబీ రోడ్, నెహ్రూ మార్కెట్, జీసీసీ రోడ్డు మీదుగా తిరిగి అంబేద్కర్ సెంటర్‌కు చేరుకుంది. అనంతరం అక్కడ నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తున్న సమయంలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు ప్రజలకు అందుబాటులో లేకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం తప్పు చేస్తే ప్రజల తరఫున ప్రశ్నించాల్సిన ప్రతిపక్షం బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. సుమారు వెయ్యి రోజులుగా ఫామ్‌హౌస్‌కే పరిమితమై ప్రజలకు దూరంగా ఉంటున్నారని ఆరోపించారు. గత మూడు సంవత్సరాల్లో ప్రజల సొమ్ము రూ.22 కోట్ల 24 లక్షల 40 వేల మొత్తాన్ని తీసుకుంటూ ప్రజలకు ముఖం చూపించని వ్యక్తి వెంటనే పదవికి రాజీనామా చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు మండల కేంద్రాల్లో సైకిల్, మోటార్‌సైకిల్ ర్యాలీలు, జిల్లా కేంద్రాల్లో భారీ ప్రదర్శనలు, అంబేద్కర్ చౌరస్తాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు. భద్రాచలంలో భారీ ప్రదర్శఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగిన బైక్ ర్యాలీలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పరిమి శ్రీనివాస్, రత్నం రమాకాంత్, కొండిశెట్టి కృష్ణమూర్తి, భీమవరపు వెంకటరెడ్డి, నర్రా రాము, చింతీరాల రవికుమార్, పెద్దినేని శ్రీనివాస్, చింతాడి చిట్టిబాబు, మహమ్మద్ జిందా, చాట్ల రవి, బత్తుల సాంబయ్య, శీలం రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌పై ఎఫ్ఐఆర్.. కాంగ్రెస్ ఫైర్!

**బీజేపీ వైఖరిపై భగ్గుమన్న కాంగ్రెస్**

**వరంగల్ క్రాస్ రోడ్‌లో భారీ నిరసఎఫ్ఐఆర్ వెంటనే రద్దు చేయాలి..**

**ప్రజాస్వామ్యాన్ని అణచివేయడం**

**ఆపాలిమంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ దయాకర్‌రెడ్డి**




ప్రభాతవార్త, ఖమ్మం రూరల్

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బీజేపీ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఏదులాపురం మున్సిపాల్టీ, ఖమ్మంరూరల్ కాంగ్రెస్ శ్రేణులు రోడ్డెక్కాయి. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్‌రోడ్ సెంటర్‌లో మంగళవారం నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తింది. రాహుల్ గాంధీపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను వెంటనే, ఎలాంటి షరతులు లేకుండా రద్దు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్న ప్రతిపక్ష నేతపై కేసు నమోదు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఏదులాపురం మున్సిపాలిటీ అధ్యక్షుడు భూక్యా కిషోర్‌నాయక్, ఖమ్మం రూరల్ అధ్యక్షుడు తోట వీరభద్రం అధ్యక్షత వహించారు. ప్రశ్నించే గొంతును అణచివేయాలనుకుంటే ఊరుకోంఈ సందర్భంగా తుంబూరు దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుల గొంతును అణచివేసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను, చట్టాలను దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం ప్రశ్నించడం సహజమని, ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది పోయి కేసులు, ఎఫ్ఐఆర్‌లతో భయపెట్టాలని చూడటం సరికాదన్నారు. రాహుల్ గాంధీపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ విషయంలో కాంగ్రెస్ పార్టీ వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజల తరఫున కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని.. అవసరమైతే మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని తుంబూరు దయాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. వరంగల్ క్రాస్‌రోడ్‌లో కాంగ్రెస్ శక్తి ప్రదర్శనిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. చేతుల్లో పార్టీ జెండాలు పట్టుకుని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాహుల్ గాంధీకి మద్దతుగా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు. "రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ రద్దు చేయాలి.. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి.. బీజేపీ వైఖరిని మార్చుకోవాలి" అంటూ కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున నినదించడంతో వరంగల్ క్రాస్‌రోడ్ పరిసరాలు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో ..మున్సిపాలిటీ చైర్‌పర్సన్ అనిత, వైస్ చైర్మన్ నవీన్, కౌన్సిలర్లు, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తోట వీరభద్రం, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ కిషోర్ నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, సీనియర్ నాయకులు కళ్లెం వెంకటరెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచ్ లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, డివిజన్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పచ్చని చెట్లపై గొడ్డలి వేటు

**ప్రాణవాయువునిస్తున్నా.. నరికి ధ్వంసం చేస్తున్న ప్రబుద్ధులు..**

**నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుతనం**

**కొణిజర్ల మండలంలో రహదారుల వెంబడి కనుమరుగవుతున్న వృక్షాలు**

**చోద్యం చూస్తున్న అధికారులు..?**

**బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకోలు**







కొణిజర్ల సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:

పచ్చని చెట్లు ప్రాణజీవులన్నింటికీ జీవనాధారం.. అందులోనూ సమస్త భూమండలంపై ఆధిపత్యం చెలాయిస్తున్న మానవులకు అత్యావశ్యకమే.. ప్రాణజీవులున్నింటి పచ్చని వాతావరణంతో ఆహ్లాదకరమైన గాలిని వీస్తూ ప్రాణాలను కాపాడుతున్న చెట్లను..కూడా కొందరు ప్రబుద్ధులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఏళ్ల తరబడి పెరిగిన పెద్ద పెద్ద వృక్షాలను సైతం కూడా గొడ్డలి వేటుతో సమూలంగా నరికి ధ్వంసం చేస్తూ, యావత్ ప్రకృతి చక్రానికే ముప్పు తలపెడుతున్న దుస్థితి కొనిజర్ల మండలంలో దాపరించింది.. వివరాల్లోకెళితే మండల పరిధిలో గల పెద్దగోపతి గ్రామ పంచాయతీ పరిధి లో ఉన్న అనంతారం గ్రామ శివా రుకు ఆనుకొని ఉన్న కోడుమూరు వెళ్ళే ఆర్ అండ్ బి రహదారిలో 10 నుండి 20 ఏళ్లకుపైబడి పెరిగి న పెద్ద పెద్ద వృక్షాలను సైతం అదే గ్రామానికి చెందిన ఓ ప్రబుద్ధుడి కన్ను పడి , వాటిని గొడ్డలి వేటు వేసి ముక్కలుగా నరికి సమూలంగా ధ్వంసం చేయడమే కాకుండా హరితహారంలో భాగంగా వేసిన వె ఖ క్క లను కూడా జెసిబి"తో విరగొట్టి ధ్వంసం చేయడం జరిగింది. ఇట్టి వ్యవహా రమంతా గత ఇరవై రోజులుగా జరుగుతున్నా కూడా.. సంబం ధిత అటవీ శాఖ, ఆర్ అండ్ బి అధికారులు గుడ్లప్ప గించి చూస్తు న్నారా..? అని ప్రజల విమర్శి స్తున్నారు. ఇదే విషయాన్ని గత నాలుగైదు రోజుల క్రితమే మండల పరిధిలో విధులు నిర్వ హిస్తున్న ఓ అటవీ శాఖ అధికారికి జరుగు తున్న దౌర్భాగ్యాన్ని వివరించి బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలిపడం, ఆయన కూడా విషయాన్ని ఉన్నతాధికారులకు తెలిపి , చేతులు దులుపుకోవడంతో... అందరూ అధికా రులు కలిసి దొందూ దొందే అన్నట్లుగా వివరించడంతో హరితవనాలపై గొడ్డలి వేటు వేసిన హంతకులపై నేటికీ చర్యలు తీసుకోకపోవడం కొసమెరుపు.. ఇదే కాకుండా మండల పరిధిలోని పలు గ్రామాల పరిధిలో గల ఆర్అండ్‌బి రహదారులపై ఏళ్ల తరబడి పెరిగిన వృక్షాలను నరుకు తూనే ఉండడం గమనార్హం. కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం ఇలా చెట్లను సమూలంగా నరికి ధ్వంసం చేస్తూ పర్యావ రణానికి హాని తలపెట్టుతుం డడంతో.. యావత్ జీవావరణానికే ముప్పు వాటిల్లే ప్రమాదం లేకపోలేదు.. ఇటువంటి హానికర చర్యల వల్ల ప్రస్తుతం భూమండలంపై అనేక వాతావరణ మార్పులు చోటుచేసుకుని అనేక విపత్తులు సంభవించడాన్ని ప్రస్తుతం చూస్తున్నాం. ఐనా మనం మార్పు చెంది పర్యావరణ పరిరక్షణకు పాటుపడాల్సిన మనలో కొందరు ఇలా కూడా గాడి తప్పిన దౌర్భాగ్యపు ఆనాలోచనలతో పర్యావరణ వినాశనానికి వడిగట్టి అడ్డగోలుతనంతో ముందుకు వెళ్తున్నారు. ఇటువంటి పర్యావరణ హంతకులపై ప్రభుత్వం కానీ ప్రభుత్వ అధికారులు కానీ చిన్న చూపు చూడకుండా చట్టపరమైన చర్యలు తీసుకొని పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని ప్రజలు ప్రజాస్వామిక వాదులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# సరళారెడ్డికి అశ్రునివాళి

**ఆప్యాయతను పంచిన ఆత్మీయురాలు..**

**జ్ఞాపకాలను మిగిల్చి దివికేగిన సరసతీమణిని కోల్పోయిన అనిల్ రెడ్డికి ప్రముఖుల పరామర్శ..**

**మనోధైర్యంతో ముందుకు సాగాలని సూచ'ఆమె లేని లోటు తీర్చలేనిది'..**

**కంటతడి పెట్టిన డీఎస్పీ అరుణ్‌కుమార్**

**సరళ మృతి దిగ్భ్రాంతికరం : సీపీఎం**

భద్రాచలం, సెప్టెంబర్ 1(ప్రభాతవార్త): ఆప్యాయంగా పలకరిస్తూ.. ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ.. అందరితో కలివిడిగా మెలిగిన సరళా రెడ్డి మృతి పలువురిని తీవ్ర విషాదానికి గురిచేసింది. ఆమె మరణంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, సన్నిహితులు విషాదంలో మునిగిపోయారు. భద్రాచలంలోని ఆమె స్వగృహంలో మంగళవారం సరళా రెడ్డి చిత్రపటానికి పలువురు ప్రముఖులు పుష్పాంజలి ఘటించి అశ్రునివాళులర్పించారు. భద్రాచలం డీఎస్పీ అరుణ్‌కుమార్ సరళా రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి, ఆమె భర్త సీనియర్ పాత్రికేయులు అనిల్‌రెడ్డిని పరామర్శించారు. సరళా రెడ్డి మంచితనం, ఆప్యాయతతో పలకరించే తీరు, అవసరంలో ఉన్నవారికి సహాయం చేసే గుణం గురించి పలువురు ప్రముఖుల ద్వారా తెలుసుకున్నానని ఈ సందర్భంగా ఆయన భావోద్వేగానికి గురయ్యారు. ఆమెతో ఉన్న అనుబంధాన్ని, బంధుమిత్రుల హృదయాల్లో ఆమె వేసిన చెరగని ముద్రను గుర్తుచేసుకుంటూ కంటతడి పెట్టారు.



**జ్ఞాపకాలే మిగిల్చి..**

తన ఆప్యాయతతో ఎందరో మనసుల్లో స్థానం సంపాదించుకున్న సరళా రెడ్డి భౌతికంగా దూరమైనా ఆమె జ్ఞాపకాలు ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచిపోతాయని డీఎస్పీ పేర్కొన్నారు. ఆమె లేని లోటు కుటుంబానికి ఎప్పటికీ తీరనిదేనని, ఈ విషాద సమయంలో అనిల్‌రెడ్డి ధైర్యంగా ఉండి ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.



ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని, సరళా రెడ్డి జ్ఞాపకాలను గుండెల్లో పదిలంగా ఉంచుకొని ముందుకు సాగాలని సూచించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

సరళా రెడ్డి మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్ పేర్కొన్నారు. సీపీఎం నాయకుల బృందం సరళా రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి అశ్రునివాళులర్పించింది. అందరితో కలివిడిగా ఉంటూ, తన మధుర జ్ఞాపకాలను మిగిల్చిన సరళ ఇక లేరనే విషయాన్ని జీర్ణించుకోవడం కష్టంగా ఉందన్నారు. సతీమణిని కోల్పోయిన అనిల్‌రెడ్డిని వారు పరామర్శించి ఓదార్చారు.

# నలుగురు సీఎంలు మారినా..

# సీటు వదలని ఆఫీసర్

**ఇంటర్ విద్యా అస్తవ్యస్తం**

**గాడి తప్పుతున్న ఇంటర్ విద్య ప్రగతి**

**20 ఏళ్లు గడుస్తున్నా బదిలీ కాని అధికారి.. పైరవీలతో పోస్టింగ్**

**ప్రైవేటు కళాశాలలకు దాసోహం**

ఖమ్మం, ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లాలో ఇంటర్ విద్యా వ్యవస్థపై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక వసతులు, అధ్యాపకుల కొరత, అడ్మిషన్ల సమస్యలు, విద్యార్థుల భవిష్యత్తుపై ఆందోళనలు వ్యక్తమవుతున్న సమయంలో.. ఇంటర్ విద్యాశాఖలోని కొందరు అధికారుల పనితీరు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా ఒక అధికారి సుదీర్ఘకాలంగా ఒకే ప్రాంతంలో కొనసాగుతున్నారన్న ఆరోపణలు, ప్రైవేటు కళాశాలల విషయంలో కఠినంగా వ్యవహరించకుండా వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి.

**రెండు దశాబ్దాలుగా ఒకే చోటే**

ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీలకు సంబంధించి ఎప్పటికప్పుడు విధానాలు, నిబంధనలు అమల్లోకి వస్తున్నప్పటికీ.. సదరు అధికారి మాత్రం సుదీర్ఘకాలంగా ఖమ్మంలోనే కొనసాగుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దాదాపు 20 ఏళ్లుగా ఒకే ప్రాంతంలో కీలక బాధ్యతల్లో కొనసాగడం ఎలా సాధ్యమవుతోంది? అన్న ప్రశ్నలు విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. ఒకే అధికారి ఇంతకాలం ఒకే ప్రాంతంలో ఉండటం వల్ల పరిపాలనా వ్యవస్థలో సహజంగా ఏర్పడే సంబంధాలు, పరిచయాలు నిర్ణయాలపై ప్రభావం చూపే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అందువల్ల దీర్ఘకాలంగా ఒకే చోట పనిచేస్తున్న అధికారుల విషయంలో ప్రభుత్వం పారదర్శకంగా సమీక్ష నిర్వహించాల్సిన అవసరం ఉందన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి.

**ప్రైవేటు కళాశాలలకు కొమ్ముకాస్తున్నారా?**

ఇంటర్ విద్యలో ప్రభుత్వ కళాశాలలు విద్యార్థులను ఆకర్షించేందుకు అనేక సమస్యలను ఎదుర్కొంటుంటే.. మరోవైపు ప్రైవేటు జూనియర్ కళాశాలలు భారీ ప్రచారంతో విద్యార్థులను తమవైపు తిప్పుకుంటున్నాయి. ఫీజుల వసూళ్లు, అడ్మిషన్ల విధానం, తరగతుల నిర్వహణ, మౌలిక వసతులు, అధ్యాపకుల అర్హతలు, హాస్టళ్ల నిర్వహణ వంటి అంశాల్లో నిబంధనలు పాటిస్తున్నారా లేదా అన్నదానిపై క్రమం తప్పకుండా తనిఖీలు జరగాల్సి ఉంటుంది. అయితే కొన్ని ప్రైవేటు కళాశాలలపై ఫిర్యాదులు వచ్చినప్పటికీ అధికారులు తగిన స్థాయిలో స్పందించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రవేట్ కళాశాలలో విచ్చలవిడిగా ఫీజులు పెంచుతున్న, విమర్శలు పట్టించుకున్న పాపాన పోలేదు. మెడికల్ అకాడమీల పేరుతో సంవత్సరానికి 200 కోట్ల రూపాయల ఆదాయం చేతులు మారుతుంటే ఈ అధికారి మాత్రం చూస్తూ ఉండిపోవడమే తప్ప ఇంటర్ అడ్మిషన్లను నియంత్రించినట్లు ఎక్కడ కనిపించలేదు. తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. అందులో పర్సంటేజ్ ల భాగస్వామ్య పాత్ర పోషించడం తీవ్ర విమర్శలకు దారితీస్తున్నాయి అనే తీవ్రస్థాయిలో వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ కళాశాలలపై నిబంధనల అమలులో ఉంచడంలో విఫలమయ్యారు. ప్రైవేటు కళాశాలల విషయంలో మాత్రం ఉదాసీనత ఎందుకు అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇవి కేవలం ఆరోపణలుగానే మిగలకుండా.. సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్వతంత్రంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాల్సిన అవసరం ఉంది.

**నలుగురు సీఎంలు మారినా.. అధికారి మారరా?**

రాష్ట్రంలో ప్రభుత్వాలు మారాయి. ముఖ్యమంత్రులు మారారు. పాలనా విధానాలు మారాయి. అధికారుల బదిలీలకు సంబంధించి అనేక నిర్ణయాలు వెలువడ్డాయి. కానీ ఇక్కడ మాత్రం సుదీర్ఘకాలంగా ఒకే అధికారి కొనసాగుతున్నారన్న అంశం ఇప్పుడు రాజకీయ, పరిపాలనా వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారుతోంది. "ప్రభుత్వాలు మారుతున్నాయి.. మంత్రులు మారుతున్నారు.. అధికారులు మారుతున్నారు.. మరి ఈ అధికారి మాత్రం ఎందుకు మారడం లేదు?" అన్న ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉందని పలువురు అంటున్నారు.

**పైరవీలతో సీటు కాపాడుకుంటున్నారా?**

తన పోస్టింగ్‌ను కొనసాగించుకునేందుకు పైరవీలు చేస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి స్పష్టమైన ఆధారాలు వెలుగులోకి రావాల్సి ఉంది. అయినప్పటికీ ఇంత సుదీర్ఘకాలం ఒకే స్థానంలో కొనసాగుతున్న నేపథ్యంలో బదిలీ నిబంధనలు, సర్వీస్ రికార్డు, పోస్టింగ్ వివరాలు, గతంలో వచ్చిన ఫిర్యాదులు వంటి అంశాలపై ఉన్నతస్థాయి పరిశీలన జరగాల్సిన అవసరం ఉంది. ప్రజా విద్యా వ్యవస్థతో ముడిపడిన శాఖలో కీలక స్థానాల్లో పనిచేసే అధికారులు తరచూ మారుతూ ఉండటం ద్వారా పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ కళాశాలల భవిష్యత్తు ఏంటి? ప్రైవేటు కళాశాలల సంఖ్య పెరుగుతున్న కొద్దీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలపై బాధ్యత మరింత పెరుగుతోంది. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ కళాశాలలే ప్రధాన ఆధారం. అయితే అధ్యాపకుల కొరత, మౌలిక వసతుల లోపం, అడ్మిషన్లలో జాప్యం, ప్రచార లోపం వంటి సమస్యలు ప్రభుత్వ ఇంటర్ విద్యను వెనక్కి నెడుతున్నాయన్న విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయాల్సిన సమయంలో ప్రైవేటు విద్యాసంస్థలకు అనుకూల వాతావరణం ఏర్పడితే.. దాని ప్రభావం నేరుగా పేద, మధ్యతరగతి విద్యార్థులపై పడే ప్రమాదం ఉంది. సమగ్ర విచారణకు డిమాండ్ఇంటర్ విద్యా శాఖలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న అధికారుల పోస్టింగ్‌లపై సమీక్ష చేయడంతో పాటు.. ప్రైవేటు కళాశాలలపై వచ్చిన ఫిర్యాదులు, తనిఖీల వివరాలు, నిబంధనల ఉల్లంఘనలపై తీసుకున్న చర్యలు, ప్రభుత్వ కళాశాలల సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై ఉన్నతస్థాయి విచారణ జరపాలని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇంటర్ విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన శాఖలో వ్యక్తుల ప్రయోజనాల కంటే విద్యార్థుల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఉండాలి. ఒక అధికారి ఎంతకాలం ఒకే చోట కొనసాగారన్నది మాత్రమే కాకుండా.. ఆ కాలంలో విద్యా వ్యవస్థ ఎంత అభివృద్ధి చెందింది? ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందా? ప్రైవేటు కళాశాలలపై నిబంధనలు సమర్థంగా అమలయ్యాయా? ఫిర్యాదులపై చర్యలు తీసుకున్నారా? అనే అంశాలపై సమగ్ర సమీక్ష జరగాలి. అనేక విద్యార్థి సంఘాలు ఇప్పటికే ఆ అధికారి బదులు చేయాలని ధర్నాలు, రాస్తారోకోలు, వినతి పత్రాలు, ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ప్రభుత్వం తక్షణమే ఈ వ్యవహారంపై దృష్టి సారించి, ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చర్యలు తీసుకొని తక్షణమే విద్య వ్యవస్థను గాడిలో పెట్టేందుకు బదిలీ వేటు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థులు వారి తల్లిదండ్రులు విద్యార్థి సంఘాలు కోరుతున్నారు.

# ఇల్లందు ఏరియాలో 61 శాతం బొగ్గు ఉత్పత్తి



ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:

ఇల్లందు ఏరియాలో ఆగస్టు నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యంలో 61 శాతం సాధించినట్లు ఏరియా జీఎం కృష్ణయ్య తెలిపారు. మంగళవారం ఏరియా జీఎం కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆగస్టు నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను వెల్లడించారు. ఆగస్టు నెలకు 2.13 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం కాగా, 1.21 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి 61 శాతం సాధించినట్లు తెలిపారు. ఇందులో 0.70 లక్షల టన్నుల బొగ్గును రోడ్డు మార్గం ద్వారా, ఆర్‌సీహెచ్‌పీ ద్వారా 0.97 లక్షల టన్నుల బొగ్గును బట్వాడా చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం 1.67 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేసినట్లు తెలిపారు. ఇల్లందు ఏరియాకు కేటాయించిన వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 11.61 లక్షల టన్నులు కాగా, ఇప్పటివరకు 7.55 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించి 65 శాతం నమోదు చేసినట్లు వెల్లడించారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన అధికారులు, సూపర్‌వైజర్లు, యూనియన్ నాయకులు, ఉద్యోగులను జీఎం కృష్ణయ్య అభినందించారు.

# మణుగూరు ఏరియాలో 164 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 01:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా గడిచిన నెలలో ఊహించని రీతిలో 164 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన మంగళవారం జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియాతో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో మాట్లాడారు. ఆగస్టు నెలలో 6 లక్షల 28 వేల 500 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 10 లక్షల 33 వేల 873 టన్నుల ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. అలాగే 2026 ఏప్రిల్ 1 నుండి ఆగస్టు 31 వరకు ప్రొగ్రెసివ్‌గా 38 లక్షల 39 వేల 500 టన్నుల లక్ష్యానికి గాను 52 లక్షల 77 వేల 227 టన్నులు (137 శాతం) ఉత్పత్తి సాధించామన్నారు. ఆగస్టు నెలలో 10 లక్షల 33 వేల 95 టన్నుల బొగ్గును రవాణా చేశామని, ఏప్రిల్ 1 నుండి ఆగస్టు 31 వరకు ప్రొగ్రెసివ్‌గా 53 లక్షల 38 వేల 525 టన్నుల రవాణా జరిగినట్లు తెలిపారు. అలాగే ఓవర్ బర్డెన్ డిపార్ట్‌మెంట్ పరంగా ఆగస్టులో 10 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 106 శాతంతో 10 లక్షల 56 వేల క్యూబిక్ మీటర్లు తీశామన్నారు. ఏప్రిల్ 1 నుండి ఆగస్టు 31 వరకు 54 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 44 లక్షల 28 వేల క్యూబిక్ మీటర్లు (82 శాతం) ఓవర్ బర్డెన్ తొలగించినట్లు జీఎం తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఏస్ వో టూ జీ ఎం వెంకటరామారావు, ఏజీ ఎంలు రాంబాబు, రమేష్, పీవో శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ మదన్ నాయక్, డీ జీఎం (సివిల్) శివ ప్రసాద్, డీవైసీఎంవో కిరణ్మయి, పర్యావరణ అధికారి శ్రీనివాసరావు, సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్, సాయిల సురేష్ రమేష్ లు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ పోరాట ఫలితం



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 01:

సింగరేణి మేనేజ్మెంట్‌తో ఏఐటీయూసీ చేసుకున్న ఒప్పందం ముమ్మాటికీ ఏఐటీయూసీ పోరాట ఫలిత మే అని మణుగూరు ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వై. రామ్‌గోపాల్ అన్నారు. ఆయన మంగళవారం కే సీ హెచ్ పీ వద్ద నిర్వహించిన పిట్ మీటింగ్‌లో మాట్లాడారు. ఏప్రిల్ నెలలో ఏఐటీయూసీ ఇచ్చిన సమ్మె నోటీసుతో దిగొచ్చిన మేనేజ్మెంట్, ఆగస్టు 27న లేబర్ కమిషనర్ సమక్షంలో 24 డిమాండ్లపై ఒప్పందం కుదుర్చుకుందని తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా ఫిర్క్స్‌పై ఇన్‌కమ్ టాక్స్ యాజమాన్యమే చెల్లించడం, న్యాచురల్ డెత్‌కు రూ.20 లక్షల పరిహారం, ప్రతి నెలా మెడికల్ బోర్డు, దసరా లోపు లాభాల వాటా పంపిణీ, గనుల్లో సేఫ్టీ మెటీరియల్ సకాలంలో అందజేత, కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ వంటి కీలక అంశాలు సాధించినట్లు వివరించారు.

గతంలో టీబీజీకేఎస్, రాష్ట్రంలో అధికారంలో ఉండి కంపెనీపై రాజకీయ జోక్యం చేస్తూ తీవ్ర నష్టం చేసిందని ధ్వజమెత్తారు. ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సి న రూ.56,000 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఖిసెవ్ మణుగూరుకు పోరాటం ద్వారా పీకే ఓసీ2 డిసైడ్ బ్లాక్ సాధించి, ఏరియాకు మరో 30 ఏళ్ల లైఫ్ తెచ్చామని గుర్తుచేశారు. 12వ వేజ్ బోర్డు అమలుపై ఈ నెల 2న జరిగే చర్చలు విఫలమైతే జాతీయ సంఘాల పిలుపుమేరకు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మల్లెల రామనరసయ్య, నాయకులు ఆవుల నాగరాజు, జి. శ్రీనివాసరావు, ఉదత శివ, డి. వెంకటేశ్వర్లు, గౌస్ పాషా, మోహన్, జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నెల మూడు మెడికల్ బోర్డ్ లు నిర్వహించాలి

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 01



:సింగరేణిలో అనారోగ్యంతో బాధపడుతూ మెడికల్ బోర్డు కోసం ఎదురుచూస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి, ప్రతి నెల కనీసం మూడు మెడికల్ బోర్డులు నిర్వహించాలని మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో మణుగూరు ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌లలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలపగా, అనంతరం మేనేజర్లకు వినతిపత్రాలు అందజేశారు. గతంలో కేసీఆర్ హయాంలో కారుణ్య నియామకాల ద్వారా 14 వేల మందికి పైగా న్యాయం జరిగిందని, ప్రస్తుత పాలకులు ఇచ్చిన హామీల ప్రకారం బోర్డుల నిర్వహణను వేగవంతం చేసి అర్హులైన కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంగారి పవన్ కుమార్, జంగం రాజ్ కుమార్, చిరుత వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వేను పరిశీలించిన జేసీ వేణుగోపాల్.

పినపాక, ప్రభాత వార్త, సెప్టెంబర్ 01.



భూ వివరాల నమోదులో పారదర్శకత పాటిస్తూ, రీసర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సీతా రాం పురం గ్రామంలో జరుగుతున్న రీసర్వే పనులను స్వయంగా పరిశీలించారు.రీసర్వేలో భాగంగా చేపడుతున్న పనుల పురోగతిని డిప్యూటీ తహసీల్దార్ రమేష్, సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులకు,రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని జేసీ సూచించారు.రీసర్వే పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.భూ వివరాల నమోదులో తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్యాంసుందర్, సర్వేయర్ నరేష్, సంబంధిత శాఖల అధికారులు,రైతులు పాల్గొన్నారు.

## ఓటర్ల సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి



మణుగూరు, ప్రభాతవార్త సెప్టెంబర్ 01:

రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారంతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఎస్ఆర్) ప్రక్రియను వేగవంతం చేయాలని పినపాక నియోజకవర్గం ఈఆర్ఓ, భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నోటీసుల పంపిణీని త్వరితగతిన పూర్తి చేసి, 7 రోజుల గడువు ముగిసిన అనంతరం విచారణ చేపట్టాలని సూచించారు.

అనామలీస్, నో మ్యాపింగ్ జాబితాను రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందుబాటులో ఉంచాలని, క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్థితిని ప్రతిరోజూ నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని అన్నారు. ఓటర్లు సమర్పించే డాక్యుమెంట్లను పరిశీలించి స్వీకరించేందుకు ఏఈఆర్ఓలు, బీఎల్ఓలు నిరంతరం అందుబాటులో ఉండాలని, ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్దార్ నరేష్, ఎలక్షన్ డీటీ రామారావు, పినపాక నియోజకవర్గ తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వివిధ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పూనెం సరోజకు ఘన సన్మానం



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 01:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కమిటీ జిల్లా సెక్రటరీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజను మంగళవారం మణుగూరులోని రేణుక చౌదరి క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె నియామకంపై నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ, మహిళా సమస్యల పరిష్కారానికి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. రేణుక అక్షర మహిళా మండలి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకురాలు ఎండీ షబానా, కోరి శ్యామల, జిల్లా నేషనల్ కాంగ్రెస్ మహిళా ప్రెసిడెంట్ బోగినేని వరలక్ష్మి, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 6న టియుసిఐ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశం



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 01:

ఈనెల 6న ఖమ్మంలో జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు ఆర్. మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఏరియా కమిటీ సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక శ్రమను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకొచ్చాయని విమర్శించారు. కనీస వేతనాలు పెంచకుండా జీవోల పేరుతో ఉన్న జీతాలను కూడా తగ్గించడం దుర్మార్గమన్నారు. డిసెంబర్ 20, 21 తేదీల్లో ముంబైలో జరగనున్న టియుసిఐ జాతీయ మహాసభల ప్రాధాన్యతను వివరిస్తూ, రాష్ట్రంలో కార్మిక ఉద్యమాలను బలోపేతం చేసేందుకు ఖమ్మం కౌన్సిల్ కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెల్ల అశోక్, పి. సంజీవరెడ్డి, వి. జానయ్య, జే. యాకయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఎస్పీకి రూ 25లక్షల సీఎస్ఆర్ చెక్కుఅందజేత



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 01:

మణుగూరు పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్, ఫిర్యాదుల పరిష్కార హాల్ నిర్మాణానికి సంబంధించి సింగరేణి సంస్థ రెండో విడత రూ. 25 లక్షల సీఎస్ఆర్ నిధుల చెక్కును మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అందజేశారు. 2025 26 ఆర్థిక సంవత్సరానికి గానూ మంజూరైన మొత్తం రూ. 50 లక్షల్లో తొలి విడత రూ. 25 లక్షలు ఇప్పటికే అందజేయగా, తాజాగా మిగిలిన రూ. 25 లక్షల చెక్కును జిల్లా ఎస్పీ పి. రోహిత్ రాజుకు అందజేసినట్లు మణుగూరు ఏరియా జీఎం తెలిపారు. ప్రజలు తమ సమస్యలను సులభంగా విన్నవించుకునేందుకు, ఫిర్యాదుల పరిష్కారం, కౌన్సెలింగ్ సేవలను ఒకే చోట పొందేందుకు ఆధునిక వసతులు, టాయిలెట్ సదుపాయాలతో ఈ హాల్‌ను నిర్మించినట్లు, మౌలిక వసతుల కల్పనకు నిధులు సమకూర్చిన సింగరేణి యాజమాన్యానికి ఎస్పీ రోహిత్ రాజు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం (పర్సనల్) ఎస్. రమేష్, డీజీఎం (సివిల్) శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రూ 75 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 01:

సుందరయ్య నగర్ లో రూ.44 లక్షలు, వినాయక నగర్ లో రూ.31 లక్షలు. ఈ ప్రాంతాల్లో మొత్తం రూ.75 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం శంకుస్థాపన చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఇతర అధికారులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ పీఓకు అఖిలపక్షం వినతి

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 01:



పినపాక నియోజకవర్గంలోని గిరిజన ఆదివాసీ గ్రామాలకు రహదారి, విద్యుత్, త్రాగునీటి సదుపాయాలు కల్పించాలని కోరుతూ మణుగూరు అ ఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు మంగళవారం మణుగూరులో భద్రాచలం ఐటీడీఏ పీఓ బి. రాహుల్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. మణుగూరు మండలంలో బుగ్గ, ఖమ్మంతోగు, బుడుగుల, పెద్దిపల్లి, రేగులగండి సహా పలు గ్రామాల్లో సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, పీఓ ప్రత్యేక చొరవతో సమస్యలు పరిష్కరించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, బీజేపీ, బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల వేతనాలు తగ్గించడం అన్యాయం: టీయూసీఐ




ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:

కార్మికుల వేతనాలను తగ్గిస్తూ తీసుకొచ్చిన జీవో ఆర్‌టీనంబర్ 1181ను వెంటనే రద్దు చేసి, జీవో నంబర్ 60ను అమలు చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) నాయకులు డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 6న ఖమ్మంలోని రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న టీయూసీఐ తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక మున్సిపల్ ఫిల్టర్‌బెడ్ ఆవరణలో కరపత్రాలను ఆవిష్కరించారు. దుర్గ మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టీయూసీఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, సహాయ కార్యదర్శి బానోత్ రామ్‌సింగ్ మాట్లాడుతూ.. కార్మికుల జీతాలు పెంచాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మున్సిపాలిటీల్లో సుమారు 20 ఏళ్లుగా పనిచేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లు, వాటర్ సప్లై సిబ్బంది, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్ల వేతనాలను తగ్గించడం కార్మికుల పొట్టకొట్టడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో 60ను రద్దు చేస్తూ జీవో ఆర్‌టీనంబర్ 1181ను తీసుకురావడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వ్యతిరేకించకుండా, వాటి అమలుకు సంబంధించిన రూల్స్ డ్రాఫ్ట్‌ను విడుదల చేసిందని నాయకులు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 6లో ప్రకటించిన వేతనాలు ప్రస్తుత ధరలకు ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. అస్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్ కార్మికులను జోన్లుగా విభజించి వేతనాలు నిర్ణయించడం వల్ల గతంలో పొందుతున్న వేతనాల కంటే కూడా తగ్గే పరిస్థితి ఏర్పడిందన్నారు. పది సంవత్సరాల తర్వాత ప్రకటించిన వేతనాలు కార్మికులు గౌరవంగా జీవించేందుకు సరిపోవడం లేదని, పైగా అనేక ప్రభుత్వ సంస్థల్లో వాటిని అమలు చేయడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించిన జీవో 60, జీవో 11లపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఎక్కువ వేతనం పొందుతున్న కార్మికుల జీతాల్లో జీవో 6ను సాకుగా చూపి కోతలు విధించడం సరికాదన్నారు. మున్సిపాలిటీల్లో వేతనాలను తగ్గిస్తూ సంబంధిత శాఖలు సర్క్యులర్లు జారీ చేయడం దుర్మార్గమని విమర్శించారు. గ్రామపంచాయతీలు, ప్రభుత్వ ఆసుపత్రులు, యూనివర్సిటీలు, కేజీబీవీలు, ఏపీఆర్ తదితర రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతన పెంపును అమలు చేయడం లేదన్నారు. పని భారం పెరిగినా.. పని గంటలు పెరిగినా.. వేతనాలు మాత్రం పెరగకపోగా కోతలు విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో, మోటార్ కార్మికులు, హమాలీలు, ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు సంక్షేమ పథకాలు, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఆయా కార్మికుల కోసం సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేసి, వాటికి కేటాయించిన నిధులను కార్మికుల సంక్షేమానికే వినియోగించాలని కోరారు. కార్మికుల సమస్యలపై చర్చించి, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు భవిష్యత్ పోరాట కార్యాచరణను రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌లో రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జిల్లా కార్యదర్శి వేముల గురునాథం, దుర్గ మహేష్, సదా బాలాజీ, నందు, పప్పు రవి, శ్రీను, రాకం రవి, కృష్ణ, కలాం, కలీం, కొండ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పీఏసీ చైర్మన్ పదవితో ఇల్లందు ప్రతిష్ఠ పెరిగింది



ఇల్లందు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:

తెలంగాణ శాసనసభ ప్రజా పద్దుల కమిటీ (పీఏసీ) చైర్మన్‌గా ఎన్నికైన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఇల్లందు మున్సిపల్ పాలకవర్గం ఘన సన్మానం నిర్వహించింది. మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మున్సిపల్ చైర్మన్ దొడ్డా కిరణ్ మిత్ర ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ, రాష్ట్రంలో అత్యంత కీలకమైన ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ పదవికి ఇల్లందు ఎమ్మెల్యే ఎన్నిక కావడం నియోజకవర్గ ప్రజలకు గర్వకారణమని పేర్కొన్నారు. ప్రభుత్వ నిధుల వినియోగం, ప్రజాధన వ్యయంపై పారదర్శకతను పర్యవేక్షించే అత్యున్నత కమిటీకి కోరం కనకయ్య నాయకత్వం వహించడం ద్వారా ఇల్లందు అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానం, ముఖ్యమంత్రి పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా పద్దుల కమిటీ చైర్మన్‌గా తన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ ప్రజాధన పరిరక్షణ, పారదర్శక పాలనకు కట్టుబడి పనిచేస్తానని స్పష్టం చేశారు. అదే సమయంలో ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొర్లపాటి శివకిరణ్, జాఫర్, సైదుమియా, రాజు గౌడ్, నీలపు రమేష్, కోఆప్షన్ సభ్యుడు మడుగు సాంబమూర్తి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర్యం, కాంగ్రెస్ నాయకులు పెండేల హరికృష్ణ, పర్రె శ్రీనివాస్, శనిగారపు రమేష్, పందిళ్ల వెంకటేశ్వర్లు, ఉల్లంగి సతీష్ పాల్గొన్నారు.

## శిరీష మృతి కి కారణమైన వాడ్ని ఉరి తీయాలి



టేకులపల్లి, ప్రభాతవార్త:

కామాంధుడి చేతిలో ప్రాణాలు కోల్పోయిన యువతి ఊకె శిరీష కుటుంబానికి న్యాయం చేయాలని అంతకుడికి ఉరిశిక్ష విధించాలని టేకులపల్లి మండల కేంద్రంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించిన ఆదివాసి సంఘాలు వివిధ పార్టీ నాయకులు తుక్కుగూడలోని ప్రైవేట్ హాస్పిటల్ లో నర్సుగా సేవలందిస్తూ ఉన్మాది చేతిలో ప్రాణాలు కోల్పోవడాన్ని ఈ సంఘటనలను ప్రజలు తీవ్రంగా ఖండిస్తూ ఉన్మాదికి త్వరితగతిన విచారించి ఉరిశిక్ష విధించాలని కోరుతున్నారు

## సిపిఎస్ విద్రోహ దినంలో నిరసన ఉపాధ్యాయులు

టేకులపల్లి, ప్రభాతవార్త:



భోజన విరామ సమయం లో బోడు ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులు సి పి ఎస్ విద్రోహ దినం సందర్భంగా తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జె ఎ సి పిలుపు మేరకు ఉపాధ్యాయులు నల్ల బడ్జిలు ధరించి నిరసన తెలియజేశారు సి పి ఎస్ విధానాన్ని రద్దు చేసి ఓ పి ఎస్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని ఉద్యోగుల లకు రావలసిన తెలంగాణ ఉద్యోగుల రెండోవ పి ఆర్ సి ఆరు డీ ఏ లను వెంటనే అమలు చేయాలని హథీరామ్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు హత్తి రామ్, బాలాజీ దేవిలాల్ కిషోర్ శంకర్ చంద్రరావు లక్ష్మణ్ శ్రీనివాస్ వెంకటేశ్వర్లు ఉమ పోటమ్మ జ్యోతి భానుప్రియ పాల్గొన్నారు.




## శిరీష హత్యాచార నిందితుడిని కఠినంగా శిక్షించాలి




ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:

ఆదివాసీ గిరిజన యువతి శిరీషపై అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన బీహార్‌కు చెందిన మెకానిక్ సనవుల్లా ఖాన్‌ను కఠినంగా శిక్షించాలని పి.డి.ఎస్.యూ జిల్లా నాయకుడు గంగాధర గణేష్ డిమాండ్ చేశారు. పి.డి.ఎస్.యూ ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు శిరీష హత్యాచార ఘటనకు నిరసనగా ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గంగాధర గణేష్ మాట్లాడుతూ.. ఆదివాసీ కుటుంబం నుంచి ఉన్నత విద్యను అభ్యసించి, జీవనోపాధి కోసం నర్సు వృత్తిని చేపట్టి, తన సంపాదనతో కుటుంబాన్ని పోషిస్తున్న శిరీష అత్యాచారానికి గురై మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఈ ఘటనతో ఆమె కుటుంబంతో పాటు తెలంగాణ సమాజం మొత్తం ఆవేదనకు గురైందన్నారు. దేశంలో చిన్నారుల నుంచి వృద్ధ మహిళల వరకు, పని ప్రదేశాల్లో, ప్రయాణాల్లో మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నా అరికట్టడంలో పాలకులు విఫలమవుతున్నారని విమర్శించారు. నేరస్తులకు కఠిన శిక్షలు విధించడంతో పాటు మహిళల భద్రతకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జీవనోపాధి కోసం హైదరాబాద్ సహా వివిధ నగరాలకు వస్తున్న మహిళలకు పని ప్రదేశాల్లో భద్రత కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యాలపై ఉందన్నారు. భద్రతా నిబంధనలు పాటించని యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళలపై నేరాలకు దారితీసే మాదకద్రవ్యాల వినియోగం, అశ్లీలత తదితర అంశాలను నియంత్రించేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని గంగాధర గణేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయుష్, లక్ష్మీనరసింహ, వెన్సికా, లిఖిత, సికిందర్, అక్షయ, హేమచంద్ర, సాయి, చరణ్, సింధుజ, నందిని తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల బకాయిలు చెల్లించాలి



టేకులపల్లి, ప్రభాతవార్త:

కోయగూడెం ఉపరితల గని, ఎల్ ఎస్ ఎన్ ఓ బి లో విధులు నిర్వహించిన కార్మికులకు రావాల్సిన ఈ.పి.యఫ్ వేతనాలు బోనస్ సౌకర్యాలను తక్షణమే చెల్లించాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు ఎల్ ఎస్ ఎన్ ఓ బి మేనేజర్ శివ తో కార్మికులు కార్మిక సంఘాల నాయకులతో జరిగిన చర్చలలో ఆయన మాట్లాడుతూ ఓ బి పనులు పూర్తి అయినా సందర్భంగా కార్మికులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎల్ ఎస్ ఎన్ నుండి కార్మికులకు రావాల్సిన బకాయిలపై లేబర్ అధికారులను సింగరేణి అధికారులను కలిసి వినతి పత్రాలు సమర్పిస్తామని . అదే విధంగా ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు.

# రేవంత్ సారధ్యంలో అభివృద్ధి పథంలో రాష్ట్రం

**దమ్మపేట, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యతనిస్తూ పాలన సాగుతోందని దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల రమేష్ అన్నారు. దమ్మపేటలో నిర్వహించిన సమావేశంలో కక్కిరాల రమేష్ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రైతులకు రైతు భరోసా, రుణమాఫీ, పంటల కొనుగోలు, సన్నధాన్యానికి బోనస్, ఉచిత విద్యుత్ వంటి పథకాలతో వ్యవసాయ రంగానికి అండగా ప్రభుత్వం నిలుస్తోందన్నారు. 2026 జూలైలో ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం రైతు భరోసా కింద 73.30 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.9,000 కోట్లను జమ చేసినట్లు తెలిపారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, 200ల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు



కక్కిరాల రమేష్ తెలిపారు. మహిళా సంఘాలకు రుణాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తూ మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా వేలాది ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడంతో పాటు నైపుణ్యాభివృద్ధికి స్కిల్ యూనివర్సిటీ, ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేసే కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్య, విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్నభోజనం, సాయంత్రం స్నాక్స్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా రాష్ట్రంలో రహదారులు, తాగునీరు, సాగునీరు, వైద్య, విద్యా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నాం" అని అన్నారు. ఈ సమావేశంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు, మండల ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాసరావు, నాయకులు చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏడు రకాల వరి విత్తనాలకు బోనస్

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 1 ప్రభాత వార్త :** ఏడు రకాల వరి విత్తనాలకు బోనస్ ఇచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఏవో చంద్రశేఖర్ రెడ్డి మీడియాకు ప్రకటన ద్వారా తెలిపారు. ప్రభుత్వం అనుమతి ఇచ్చిన ఏడు రకాల వరి సాగు చేసే రైతులు సాగు వివరాలు ఆన్లైన్ చేసుకోవాలని ఏవో తెలిపారు. ప్రభుత్వం తెలిపిన ఏడు సన్న వరి రకాలు బిపిటి 5204, ఆర్ ఎన్ ఆర్ 15048, హెచ్ ఎం టి సోనా, జైశ్రీరామ్, కేఎన్ఎం 1638, డబ్ల్యు జిఎల్ 44, కే ఎన్ ఎం 7715, పైన పేర్కొన్న ఏడు వరి సన్న రకాల విత్తనాలు ఏ డీలర్ దగ్గర కొనుగోలు చేశారు, ఆయా డీలర్ల వద్ద వివరాలు ఆన్లైన్లో రైతులు నమోదు చేసుకోవాలని తెలిపారు. రైతులు తమ సొంత విత్తనాలు వాడి వరి సాగు చేసే సందర్భంలో సివిఆర్ ధృవీకరణ, ప్రభుత్వం ఇచ్చిన నమూనాలో చేయవలసి ఉంటుందన్నారు. రైతుల వివరాలు ఆన్లైన్ చేయుట,క్షేత్రస్థాయి నిర్ధారణ, క్రాప్ బుకింగ్, ధాన్యం కొనుగోలులో ప్రాధాన్యత, క్వింటాకు 500 చొప్పున బోనస్ ద్వారా రైతులకు ఆర్థిక చేయూత, వినియోగదారులకు నాణ్యమైన సన్న బియ్యం అందించుట ప్రక్రియ అంతా సెప్టెంబర్ 10వ తేదీ నాటికి పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఆదేశించారు. మంగళవారం అశ్వారావుపేట వ్యవసాయ సంచాలకులు పి.రవికుమార్, దమ్మపేట వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఏ ఈ ఓ లు కేశవరావు, అను బాబు, వినోద్ కుమార్, క్రాఫ్ బుకింగ్ లో పాల్గొన్నారు.



## సీసీ కెమెరాల ఏర్పాటు పరిశీలన

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో పంచాయతీ నిధులతో సీసీ కెమెరాలను సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ఏర్పాటు చేస్తున్నారు. సీసీ కెమెరాల ఏర్పాట్లను సిఐ నాగరాజు, ఎస్సై రాజేష్ కుమార్ పరిశీలించారు. శాంతిభద్రల పరిరక్షణ, నేరాల నియంత్రణ, నిఘా వ్యవస్థను బలోపేతం చేయడం కొరకు గతంలో సీసీ కెమెరాలు గ్రామంలో ఏర్పాటు చేయవలసిందిగా సర్పంచ్ ను కోరామని సిఐ నాగరాజు అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రజలు సహకారం అందించాలని కోరారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు సీసీ పుటేజీ ద్వారా కీలక ఆధారాలు సేకరించి, నిందితులను త్వరగా పట్టుకోవడం జరుగుతుందన్నారు. ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీనివాస్ రావు, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారం కేసులో నిందితుడు అరెస్ట్

**దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 1)** దుమ్ముగూడెం మండలం పరిధిలోని ఒక మారుమూల గ్రామానికి చెందిన మతిస్థిమితం లేని యువతిపై అత్యాచారం చేసిన సంఘటనలో దబనూతుల గ్రామానికి చెందిన కల్లూరి రాజు అనే నిందితుడిని దుమ్ముగూడెం పోలీసులు మంగళవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు ఆగస్టు 27వ తేదీన ఇంట్లో ఒంటరిగా ఉన్న మతిస్థిమితం లేని యువతిపై నిందితుడు అత్యాచారంకు పాల్పడగా గ్రామస్తులు అతన్ని పట్టుకొని దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ కు అప్పగించారు దీంతో దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టి మంగళవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

# గోపాలపురంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**దమ్మపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** దమ్మపేట మండలం జమేదార్ బంజార్ గ్రామ పంచాయతీ పరిధిలోని గోపాలపురం గ్రామంలో పదిహేనేళ్లుగా వేధిస్తున్న తాగునీటి సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం లభించింది. ఏళ్ల తరబడి గుక్కెడు నీటి కోసం అల్లాడిన ఆ గ్రామ ప్రజల కష్టాలను పంచాయతీ పాలకవర్గం తమ సంయుక్త కృషితో దూరం చేసింది. సర్పంచ్ ఈశ్వరప్రగడ నాగభూషణ్, పంచాయతీ కార్యదర్శి పాముల ముక్కేశ్వరరావుల పర్యవేక్షణలో, పాలకవర్గ సభ్యుల పూర్తి సహకారంతో చేపట్టిన నూతన బోరు డ్రిల్లింగ్ పనులు విజయవంతం కావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గోపాలపురం గ్రామంలో తాగునీటి సమస్య దాదాపు 15 సంవత్సరాలుగా ఉంది. గతంలో మూడు పర్యాయాలు బోర్లు వేయించినప్పటికీ చుక్క నీరు



రాక విఫలమయ్యాయి. ఊరంతటికీ ఒకే ఒక్క వాటర్ ట్యాంక్ ఉండటం, బోర్లల్లో నీరు పడకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మిషన్ భగీరథ నీరు అందని సమయాల్లో సమీపంలోని పామాయిల్ తోటల్లోకి వెళ్లి బిందెలతో నీరు తెచ్చుకోవాల్సి వచ్చేది. చాలా సందర్భాల్లో వాటర్ ట్యాంకర్లపైనే ఆధారపడి కాలం వెళ్లదీశారు. ఈ దీర్ఘకాలిక సమస్యను గుర్తించిన సర్పంచ్ ఈశ్వరప్రగడ నాగభూషణ్, కార్యదర్శి ముక్కేశ్వరరావు, పంచాయతీ పాలకవర్గం పక్కా ప్రణాళికతో అడుగులు వేశారు.పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలతో కలిసి సరైన పాయింట్‌ను ఎంపిక చేయించి నూతనంగా బోరు బావి వేయించారు. భూగర్భం నుంచి పుష్కలంగా జలాలు ఉబికి రావడంతో అక్కడున్న ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. పదిహేనేళ్లుగా తీరని నీటి గోసను తీర్చి, తమ దాహార్తిని శాశ్వతంగా తీర్చిన సర్పంచ్, కార్యదర్శితో పాటు పంచాయతీ పాలకవర్గానికి గోపాలపురం గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## అంకిత భావంతో పనిచేసిన నాయకుడు మల్లారెడ్డి

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:**




రైతు సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో,నమ్మిన సిద్ధాంతాన్ని ఆచరిస్తూ ఆఖరి వరకు సిపిఎం లోనే సాగిన నిబద్ధత గల నాయకుడు మల్లారెడ్డి అని రైతు సంఘం రాష్ట్ర నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య ఆయన సేవలను కొనియాడారు. మంగళవారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయం సుందరయ్య భవన్ లో సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభ సోడెం ప్రసాదు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన పుల్లయ్య మాట్లాడుతూ ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేస్తే వెళ్లి నల్లగొండలో జరిగే అఖిలభారత రైతు మహాసభల కోసం పనిచేయాలని ఆరాటపడినట్టు కుటుంబ సభ్యులు చెప్పినప్పుడు, ఆయన జీవితమంతా కళ్లముందు కదిలింది అన్నారు. శరీరం సహకరించని స్థితిలోనూ మనసు మాత్రం ఉద్యమ కార్యాచరణ వైపే పరుగులు తీస్తుండటం ఆయనకు మాత్రమే సాధ్యమేమో అనిపించింది అని, మల్లారెడ్డి మరణానంతరం కూడా ఆయన తనదైన రీతిలోనే మన మధ్య ఉన్నారు అని అన్నారు. జీవించి ఉన్నంతకాలం ప్రజల కోసం పనిచేసిన ఆయన, మరణించిన తర్వాత కూడా తన శరీరం ఇతరులకు ఉపయోగపడాలని కోరుకోవడం ఆయన జీవన తత్వానికి కొనసాగింపేనని అభిప్రాయ పడ్డారు. ఆయన అంతిమయాత్రకు వచ్చిన జనాన్ని చూస్తుంటే మల్లారెడ్డి ఎన్ని జీవితాలను తాకారో అర్థమైంది అన్నారు. ఈ కార్యక్రమంలో బుడిత చిరంజీవి, తగరం నిర్మల, మడకం గోవిందు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవం

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :** వన మహోత్సవంలో భాగంగా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కోమల చెరువు కట్టపై మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ హలవత్ బిచా నాయక్ పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు గీత కార్మికుల జీవనోపాధి పెంపొందించడానికి తాటి, ఈత, ఖర్జూరం, మొక్కలు నాటారు. చెరువు కట్టలపై ఈత తాటి చెట్లు నాటడం వల్ల చెట్ల వేళ్ళు బలంగా పాతుకుపోయి చెరువు కట్టలు కోతకు గురికాకుండా బలంగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, కార్యదర్శి బండి అనంత కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల రమేష్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపాధి హామీ కార్మికులు, చిన్నశెట్టి యుగంధర్, ధర్మసోతు నరేష్, అన్నవరపు నాగేంద్రరావు, రామేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



# సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలి.

**ఏన్కూరు, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త :**

సీపీఎస్(కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్)ను రద్దు చేసి..ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం(ఓపీఎస్)ను అమలు చే యాలని డిమాండ్ చేస్తూ రెవెన్యూ ఉద్యోగులు నిరసన చేపట్టారు.జేఏసీ అధ్యక్షుడు లచ్చిరెడ్డి పిలుపు మేరకు.. మండల కేం ద్రమైన ఏన్కూరులోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం రెవెన్యూ ఉద్యోగులు జెబు లకు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు.టీజీ సీపీఎస్ ఈసీ ఆధ్వర్యంలో ఆందోళన..టీజీ సీపీఎస్ ఈసీ జిల్లా



అధ్యక్షుడు చర్ల శ్రీనివాసరా వు ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చర్ల శ్రీనివాస రావు మాట్లాడుతూ..సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులకు భవిష్యత్తులో పెన్షన్ భద్రత ఉండదని..వెంటనే సీపీఎస్ ను రద్దు చేసి..పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు.పాత పెన్షన్ విధానాన్ని పున రుద్ధరించాలని ఆయన కోరారు.ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ ను అమలు చేయాలని ఆయన కోరారు.పలువురు ఉద్యోగులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ కార్యక్ర మంలో రెవిన్యూ ఉద్యోగులు వరుణ్, సీతారత్నం,అనిత,నాగరాజు,మోలానా,శంకర్,వీరన్న,సత్యనారాయణ,సైదం లు,రమాదేవి,తదితరులు పాల్గొన్నారు.

# చేతిలో ఫోన్..కరిగిపోతున్న మానవ సంబంధాలు!

**బంధాల మధ్య బందీఖానాగా మారుతున్న స్మార్ట్‌ఫోన్.. యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం..చిన్నారులపై దుష్ప్రభావం.**

**.ఏన్కూరు, సెప్టెంబర్ 01, ప్రభాత వార్త**

:నేటి సమాజంలో మనము గమనిస్తున్న అతిపెద్ద మార్పుల్లో..లేదా కాస్త ఆందోళన కలిగించే పరిణామాలలో మొబై ల్ వాడకం ఒకటి..సాంకేతికత అభివృద్ధి చెందడం..ప్రపంచం అరచేతిలోకి రావడం సంతోషకరమే..కానీ అదే మొబై ల్ ఫోన్ మనిషిని..దూరం చేస్తూ..ఒక కృత్రిమ ప్రపంచంలో పనిచేస్తుంది.చేతిలో స్మార్ట్ ఫోన్..కళ్ల ముందు సోషల్ మీ డియా..చెవుల్లో ఇయర్‌ఫోన్స్..ఇదే నేటి జీవనశైలిగా మారుతోంది.

ఒక ప్పుడు కుటుంబ సభ్యులతో సరదాగా మా ట్లాడుకునే సమయం ఉండేది. బంధువులు..స్నేహితులతో ఆత్మీయంగా కలిసే సందర్భాలు ఉండేవి.కానీ ఇప్పుడు ఒకే ఇంట్లో ఉన్నా..ఒకరికొకరు దూరంగా ఉంటూ ప్రతి ఒక్కరూ తమ త మ ఫోన్ ప్రపంచంలో మునిగి పోతున్న పరి స్థితి కనిపిస్తోంది.సాంకేతికత మన జీవితాన్ని సులభతరం చేయాల్సింది పోయి..క్రమంగా మానవ సంబంధాల మ ధ్య గోడగా మారుతోంది.అవసరానికి ఉపయోగించా ల్సి న ఫోన్..అవసరం లేకపోయినా చేతిలో ఉండే అలవాటుగా మారింది.బంధాలు.. బందీఖానాలు. కుటుంబ సభ్యులు ఒకచోట కూర్చున్నా సంభాషణలు తగ్గిపోతున్నాయి. తల్లిదండ్రులు ఫోన్‌లో..పిల్లలు ఫోన్‌లో.. దంపతులు సైతం తమ తమ మొబైల్ తెరల్లో నిమగ్నమ వుతున్నారు.ఇంట్లో మనుషులు ఉన్నా..ఆత్మీయత మా త్రం తగ్గిపోతోంది.సోషల్ మీడియా



పరిచయాలు పెరుగుతున్న కొద్దీ పక్కనే ఉన్న మనుషులతో మాట్లాడే సమయం తగ్గుతోంది. ఆన్‌లైన్‌లో వందలాది మంది స్నేహితులు ఉన్నా..అవసరమైన సమయంలో పక్కన నిలిచే ఆత్మీయులు తగ్గిపోతున్నారనే ఆందోళన వ్యక్తమవుతోంది.

**యువత భవిష్యత్తుపై ప్రభావం..**

యువతలో స్మార్ట్‌ఫోన్ వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది.చదువుకోవాల్సిన సమయంలో సోషల్ మీడియా.. వీడియోలు. .గేమ్స్..నిరంతర నోటిఫికేషన్లు ఏకాగ్రతను దెబ్బతీస్తున్నాయి. విలువైన సమయం తెలియకుండానే ఫో న్ స్క్రీన్‌పై గడిచిపో తోంది.నిద్ర వేళలు మారడం..చదువుపై ఆసక్తి తగ్గడం..ప్రత్యక్షంగా మాట్లాడే సామర్థ్యం తగ్గడం, వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా పరీక్షలు..పోటీ పరీక్షలు.. నైపుణ్యాభివృద్ధి వంటి కీలక ద శల్లో సమయ నియంత్రణ లేకపోతే యువత భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉంది. చిన్నపిల్లలపై దుష్ప్రభావం..చిన్నారులను ఏడుపు ఆపించడానికి..భోజనం పెట్టడానికి.. ఖాళీగా ఉంచడానికి ఫోన్ ఇచ్చే అలవాటు కూడా పెరుగుతోంది.దీంతో పిల్లలు ఆటలు..పుస్తకాలు.. ప్రకృతితో గడిపే సమయం కంటే స్క్రీన్ ముందు గడిపే సమయానికే ఎక్కువగా అలవాటు పడుతున్నారు.పిల్లల వయసుకు తగిన స్క్రీన్ వినియోగంపై తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి.ఫోన్ ఇచ్చి తమ పనులు పూర్తి చేసుకోవడం తాత్కాలికంగా సులభంగా అనిపించినా.. దీర్ఘకాలంలో పిల్లల అల వాట్లు..చదువు.. సామాజిక ప్రవర్తనపై ప్రభావం చూపే అవకాశం ఉంది.మనమంతా చేయాల్సింది ఏమిటి? స్మార్ట్‌ఫోన్‌ను పూర్తిగా దూరం చేయడం పరిష్కారం కాదు.దాని వినియోగంపై నియంత్రణ సాధించడం ముఖ్యం.

ఇం ట్లో రోజులో కొంత సమయాన్ని ఫోన్ ఫ్రీ టైమ్ గా నిర్ణయించాలి.భోజనం చేసే సమయంలో ఫోన్లను పక్కన పెట్టాలి. తల్లిదండ్రులు ముందుగా తమ ఫోన్ వినియోగాన్ని నియంత్రించాలి.పిల్లలకు ఫోన్ బదులు పుస్తకాలు..ఆటలు..క ళలు..ప్రకృతితో గడిపే అవకాశాలు కల్పించాలి.అవసరం లేని నోటిఫికేషన్లను తగ్గించాలి.నిద్రకు ముందు ఫోన్ వినియోగాన్ని తగ్గించే అలవాటు చేసుకోవాలి. కుటుంబ సభ్యులు ప్రతిరోజూ కొంత సమయం పరస్పరం మాట్లాడుకోవా లి.యువత సోషల్ మీడియా సమయానికి పరిమితులు విధించుకుని చదువు..ఉద్యోగ నైపుణ్యాలు..క్రీడలు..సామాజిక కార్యకలాపాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.ఫోన్ మన చేతిలో ఉండాలి..మనం ఫోన్ చేతిలో బందీలు కాకూడదు!సాంకేతికతను వదిలేయడం సాధ్యం కాదు..అవసరం కూడా లేదు.కానీ సాంకేతికత మన జీవితాన్ని నడిపించకుం డా..మనమే దాన్ని నియంత్రించాలి. కుటుంబంలో సంభాషణలు పెరగాలి..పిల్లలతో తల్లిదండ్రులు సమయం గడ పాలి..యువత తమ లక్ష్యాలపై దృష్టి పెట్టాలి.అప్పుడే స్మార్ట్‌ఫోన్ మనకు సాధనంగా ఉంటుంది.. బంధాలను దూ రం చేసే బందీఖానాగా మారదు.మానవ సంబంధాలను కాపాడుకోవాలంటే.. ముందుగా మన చేతిలోని ఫోన్‌ను కొంతసేపు పక్కన పెట్టాలి.

# రాజకీయ కక్ష సాధింపుతోనే రాహుల్ గాంధీ పై అక్రమ కేసు

**కారేపల్లి సెప్టెంబర్ 1ప్రభాతవార్త**

ప్రధాని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు తోని రాహుల్ గాంధీ పై అక్రమ కేసు బనయించారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు మాట్లాడుతూ ఉత్తారాఖండ్ లోని హల్ద్వానీలోని రామ్లీలా మైదానంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభముగిసిన తర్వాత కొందరు ఖశుద్ధీకరణఖి నిర్వహించారని దీనిపై రాహుల్ గాంధీ ప్రశ్నిస్తే ఆయనపై బీజేపీ ప్రభుత్వం అక్రమ కేసులు




పెట్టిందని ఆయన మండిపడ్డారు. సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రశ్నించిన రాహుల్ గాంధీపై కేసు పెట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన అన్నారు.ఇప్పటి వరకు బీజేపీ ప్రభుత్వం కుల వివక్షను నిర్మూలించేందుకు నిర్దిష్ట చర్యలేమి తీసుకుందని ఆయన ప్రశ్నించారు. హల్ద్వానీ ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా, ప్రశ్నించిన నాయకుడిపై కక్షపూరితంగానే కేసులు పెట్టారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బానోత్ రామ్మూర్తి నాయక్ ఇమ్మడి తిరుపతిరావు అడ్డగోడ ఐలయ్య పెద్ద పోయిన ఉమాశంకర్ సూరపు రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి అడప పుల్లారావు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్ భాగ్యనగర్ తండా గ్రామ సర్పంచ్ హీరాలాల్ కడియాల సుధాకర్ అనీఫ్ తాజుద్దీన్ ఆదెళ్ల రాములు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## స్త్రీ శక్తి భవన స్థలానికి దాతలు సహకరించాలి

**కారేపల్లి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

గ్రామపంచాయతీలోస్త్రీ శక్తి భవన స్థలానికి దాతలు సహకరించాలని తీర్మానించడంతోపాటు పంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని గేట్ కారేపల్లి గ్రామ సర్పంచ్ పూసం ఎల్లయ్య అన్నారు. సింగరేణి మండలం గేట్ కారేపల్లి పంచాయతీ కార్యాలయం నందు మంగళవారం గ్రామ సభను గ్రామ సర్పంచ్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి అనూష పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో మౌలిక వసతులు సమకూర్చేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. గ్రామ సమాఖ్యలకు సంబంధించి వివో ఏ బిల్డింగ్ నిర్మాణం కోసం స్థల దాతలు ముందుకు రావాలని కోరారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పంచాయతీలోని ప్రధాన వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించడంతోపాటు దోమల నివారణ మందులను పిచికారి చేస్తున్నట్టు తెలిపారు. అభివృద్ధి పనులలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందుల శ్రీనివాసరావు గ్రామ పెద్దలు గుడిపూడి తిరుమలరావు ఎస్ తిరుపతి రావు వెంకటయ్య సాయిని సైదులు చెరుకూరి రామారావు జరుపుల కుమార్ టి అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## శిరీష ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి



**కారేపల్లి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

ములకలపల్లి మండలానికి చెందిన ఆదివాసి యువతి ఊకే శిరీషపై జరిగిన అత్యాచారం, అనంతరం జరిగిన హత్య రాష్ట్ర ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని నిందితులను కఠినంగా శిక్షించాలని ధారావత్ భద్రునాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మాట్లాడుతూ ఆదివాసి సమాజానికి చెందిన ఒక అమాయక యువతి ప్రాణాలు కోల్పోయిన తర్వాత కూడా, ఘటనకు సంబంధించిన పూర్తి నిజాలు వెలుగులోకి రాకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు .అందువల్ల ఈ ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో, జ్యుడిషియల్ విచారణ జరిపి అసలు వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. దళిత, గిరిజన మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు, వేధింపులు పెరుగుతుండటం అత్యంత ఆందోళనకరమని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు ఉన్నప్పటికీ, దళిత, గిరిజన మహిళల ప్రాణాలు, గౌరవం, భద్రతకు పూర్తి స్థాయిలో రక్షణ లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.దళిత, గిరిజన బాధితులపై దాడులు జరిగినప్పుడు కేసులు నమోదు చేస్తున్నప్పటికీ, తరువాత వాటిని బలహీనపరిచే ప్రయత్నాలు, రాజకీయ ఒత్తిళ్లు, రాజీలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. బాధిత కుటుంబానికి రూ.1 కోటి ఎక్స్‌గ్రేషి యా, కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఐదు ఎకరాల సాగు భూమి, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్యకు సన్మానం

**కామేపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:**



ఎమ్మెల్యే కోరం కనకయ్య ను జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య మంగళవారం శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ గా నియమితులై ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో శివయ హైదరాబాద్ లో కనకయ్యను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే కనకయ్య హయాంలో నియోజకవర్గం అన్ని రంగాల్లోనూ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని శివయ్య ఆకాంక్షించారు.

# 11 ఏళ్లలో ఏం సాధించారో శ్వేతపత్రం విడుదల చేయాలి

## టీబీజీకేఎస్‌కు ఏఐటీయూసీ సత్తుపల్లి కార్యదర్శి సుధాకర్ సవాల్

**సత్తుపల్లి సెప్టెంబర్1 ప్రభాతవార్త**

11 ఏళ్ల పాటు గుర్తింపు సంఘంగా కొనసాగిన టీబీజీకేఎస్ కార్మికుల కోసం సాధించిన విజయాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఏఐటీయూసీ సత్తుపల్లి కార్యదర్శి సముద్రాల సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం పత్రికలతో ఆయన మాట్లాడుతూ ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా బాధ్యతలు చేపట్టిన రెండేళ్లలోనే కార్మికుల సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు నిర్వహించి, పలు డిమాండ్లపై యాజమాన్యంతోఒప్పందాలు సాధించిందన్నారు. మారుపేర్ల సమస్య, కార్మికుల ఇన్‌కమ్ ట్యాక్స్ భారం వంటి సమస్యలను పరిష్కరిస్తామని గతంలో హామీలుఇచ్చిందిటీబీజీకేఎస్ నాయకత్వమేనని గుర్తుచేశారు. అయితే 11 ఏళ్ల కాలంలో ఆ హామీలను అమలు చేయడంలో ఎందుకు విఫలమయ్యారో కార్మికులకు సమాధానం చెప్పాలని కోరారు.కరోనా సమయంలో డిస్మిస్ అయిన కార్మికుల సమస్యలపై పోరాటం చేయలేదని, కొత్త గనులు, ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టుల సాధనలోనూ విఫలమయ్యారని ఆరోపించారు. 2018-2022 మధ్య ఒక్క స్ట్రక్చర్ కమిటీ సమావేశం కూడా నిర్వహించలేని వారు ఇప్పుడు అదే సమావేశాల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా బాధ్యతలు చేపట్టిన రెండేళ్లలో ఐదు స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు నిర్వహించి కార్మిక సమస్యలపై చర్చించిందని తెలిపారు.కోల్ ఇండియాలో 2012 నుంచే అమల్లో ఉన్న పెర్క్‌ప్‌పై ఇన్‌కమ్ ట్యాక్స్‌ను యాజమాన్యం భరించే విధానం సింగరేణిలో అమలు చేయించడంలో టీబీజీకేఎస్ విఫలమైందన్నారు. ఏఐటీయూసీ పోరాటంతో ఈ అంశంపై ఒప్పందం సాధించి కార్మికులకు ఆర్థిక ఊరట



కల్పించే దిశగా ముందడుగు వేసిందని పేర్కొన్నారు .2016 లోజరిగిన జూనియర్ అసిస్టెంట్ ఎక్స్‌టర్నల్ పరీక్ష పేపర్ అమ్ముకున్నది మీరు కాదా? దానిపై కూడా కార్మికులకు సమాధానం చెప్పాలి కదా.11 ఏళ్లలో ఒక్క సమ్మె నోటీసు ఇవ్వకు ండా, యాజమాన్యానికి వ్యతిరేకంగా కనీసం ఒక్క ధర్నా కూడా నిర్వహించని వారు ఇప్పుడు కార్మిక హక్కుల గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. ఆర్ఎల్‌సీ సమక్షంలో 24 డిమాండ్లపై జరిగిన చర్చలు, సాధించిన పురోగతితో పాటు ఏఐటీయూసీ చేసిన పోరాటాలు, పరిష్కరించిన సమస్యలను కరపత్రాల ద్వారా ప్రతి కార్మికుడి ముందుకు తీసుకెళ్తామని సముద్రాల సుధాకర్ స్పష్టం చేశారు.




# వాహనాలు బహిరంగ వేలం పాట

**సత్తుపల్లి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

సత్తుపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో పట్టుబడిన రెండు ద్విచక్ర వాహనాలను బహిరంగ వేలం పాట వేయుటకు నిర్ణయించినట్లు ఎక్సైజ్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి మంగళవారం పత్రికలకు తెలిపారు. వేలంపాట రెండవతేదీబుధవారంనిర్వహించినట్లు ఆయన తెలిపారు. రెండవ తేదీ ఉదయం 10 గంటలనుండి 11 గంటల లోపు ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్శాఖకార్యాలయంలో నిర్వహించే యాలం పాట లో పాల్గొనదలచిన వారు ధరలో 50!! ధరావత్ సొమ్మును ముందుగా చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని సీఐ తెలిపారు. వేలంపాటలో వాహనాలు దక్కించుకున్న వారు అదే రోజు మిగతా సొమ్మును 18!! జీఎస్టి తో కలిపి చెల్లించవలె నని సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# కాంగ్రెస్ దాడులను తీవ్రంగా ఖండించిన బీజేపీ

## రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేపీ నాయకులు

**సత్తుపల్లి సెప్టెంబర్1 ప్రభాతవార్త**

హైదరాబాద్‌లోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలుదాడికిపాల్పడటం, అలాగే నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడి నివాసంపై దాడి, రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్ర రావు నీ అక్రమ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ సత్తుపల్లి పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరి రామలింగేశ్వర రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు ముఖ్యఅతిథి గా హాజరైఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.ఈ



సందర్భంగా జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీల కార్యాలయాలపై, ప్రతిపక్ష నాయకులు కార్యకర్తలపై దాడులకు ఏమాత్రం స్థానం లేదని అన్నారు. ప్రజలసమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజల దృష్టిని మళ్లించేందుకు బీజేపీపై దాడులు చేయిస్తూ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరి రామలింగేశ్వరరావు మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి, నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడి ఇంటిపై దాడి వంటి ఘటనలు కాంగ్రెస్ ప్రభుత్వ అసహన రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు .ప్రతిపక్ష గొంతును అణచివేయడం ద్వారా ప్రజల సమస్యలను మరుగున పడేయలేరని, బీజేపీ కార్యకర్తలు ప్రజల పక్షాన మరింత బలంగా పోరాడతారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు, జిల్లా కార్యదర్శి పాల నాగసురేందర్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు డాక్టర్ నూతల కంటి పెద్దిరాజు, ప్రభారి అల్లికా అంజయ్య, జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదనరావు , జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు షేక్ రహంతుల్లా, సత్తుపల్లి పట్టణ అధ్యక్షుడు బాణావత్ విజయ్, సత్తుపల్లి రూరల్ మండలాధ్యక్షుడు సాలి శివకృష్ణ, తదితరుల పార్టీ నాయకులు హాజరైన వాళ్ళు ఉన్నారు.

# గొర్రెలు, మేకలకు సీజనల్ వ్యాధుల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి

## జిఎంపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు

**పెనుబల్లి, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త**



గొర్రెలు, మేకలకు సీజనల్ వ్యాధుల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని జిఎంపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పాత కుప్పేనకుంట్ల గ్రామంలో మంగళవారం జిఎంపిఎస్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం, వాతావరణ మార్పుల కారణంగా గొర్రెలు, మేకల్లో వివిధ రకాల సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున పశుసంవర్ధక శాఖ అధికారులు ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అనేక మంది రైతులు, పశుపోషకులు గొర్రెలు, మేకల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఈ సీజన్‌లో పశువులకు జ్వరం, దగ్గు, ముక్కు, కళ్ల నుంచి స్రావాలు, విరేచనాలు, నోటి పుండ్లు, చర్మంపై పొక్కులు వంటి లక్షణాలు కనిపించే అవకాశం ఉంది అన్నారు. వ్యాధులు ఒక జంతువు నుంచి మరొకదానికి వ్యాపించే ప్రమాదం కూడా ఉంది అన్నారు అందువల్ల ప్రభుత్వం, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పిపిఆర్, ఎంటరోటాక్సీమియా, షీప్‌పాక్స్/గోట్‌పాక్స్ తదితర వ్యాధులకు అవసరమైన టీకాలు ఉచితంగా లేదా అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలి అన్నారు. అలాగే నులిపురుగుల నివారణకు అవసరమైన డీవార్మింగ్ మందులను సకాలంలో అందించాలి అన్నారు. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పశువైద్య సిబ్బందిని సంప్రదించి చికిత్స అందించేలా ప్రతి గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి అవసరమైన మందులు, టీకాలు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉలాస భద్రయ్య, నూనె వెంకటేశ్వరరావు, గుంటూరు గోపాల్ రావు, గోసు సైదులు, ఉలాస గోపి తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీకి రాకుండా ప్రజాధనం వృధా చేస్తున్న కేసీఆర్ తక్షణమే రాజీనామా చేయాలి

**కల్లూరు, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపు మేరకు కల్లూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.గడిచిన వెయ్యి రోజులుగా అసెంబ్లీకి రాకుండా, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండకుండా కేవలం జీతభత్యాలు తీసుకుంటూ ప్రజాధనాన్ని వృధా చేస్తున్న ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని కల్లూరు కాంగ్రెస్ నాయకులు తీవ్రస్థాయిలో డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రతినిధులు మాట్లాడుతూ ఒక




సాధారణ ప్రభుత్వ ఉద్యోగి విధులకు హాజరుకాకపోతే డిస్మిస్ చేస్తారని, మరి వెయ్యి రోజులుగా సభకు రాకుండా కోట్ల రూపాయల జీతాలు, సెక్యూరిటీ, ప్రభుత్వ వసతులు అనుభవిస్తున్న కేసీఆర్‌ను ఏమనాలని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై మాట్లాడే నైతిక హక్కును కేసీఆర్ కోల్పోయారని, తక్షణమే ఆయన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని స్పష్టం చేశారు. ఈ భారీ నిరసన ప్రదర్శన మరియు ధర్నా కార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్రు అర్జున్ రావు, మరియు కల్లూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, కల్లూరు మండల వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, వార్డు మెంబర్లు, అనుబంధ సంఘాల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని కేసీఆర్ వైఖరికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.



# చెన్నూరు ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ సెల్ఫీ పాయింట్ ప్రారంభం

**కల్లూరు, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త**

కల్లూరు మండలం చెన్నూరు ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ సెల్ఫీ పాయింట్ ను మంగళవారం పాఠశాల హెచ్ఎం ఎం రమాదేవి ప్రారంభించారు.తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ వారు ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ సెల్ఫీ పాయింట్ ఉంచాలని ఆదేశాలు ఇవ్వగా దాని ప్రకారం 6!!4 సైజు లో ఈ సెల్ఫీ పాయింట్లు తయారు చేయించి పిల్లలకు అందుబాటులో ఉంచినట్లు, ఈ సెల్ఫీ పాయింట్ వల్ల విద్యార్థుల్లో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుందని, బడికి రావడానికి ఆకర్షితులు అవుతారని పాఠశాల హెచ్ఎం ఎం రమాదేవి తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు జి .సీతారాం డి. సుధాకర్ పాల్గొన్నారు.




# కొత్త భవనంలోకి ఉప తపాలా కార్యాలయం సందర్శించిన సూపరిండెంట్ వి.వీరభద్రస్వామి

**16 కేంద్రాలలో ఆధార్ సేవలు**

**ఈ ఏడాది 5 లక్షల ఖాతాల నమోదు లక్ష్యం**

నేలకొండపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: జిల్లాలో తపాలా శాఖ ఆధ్వర్యంలో 16 కేంద్రాలలో ఆధార్ సేవలు అందిస్తున్నట్లు తపాలా శాఖ జిల్లా సూపరిండెంట్ వి.వీరభద్రస్వామి వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి నందు కొత్త భవనంలో ఏర్పాటు చేసిన ఉప తపాలా కార్యాలయం ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరభద్ర స్వామి మాట్లాడుతూ జిల్లాలో 818 కార్యాలయాల ద్వారా వినియోగదారులకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 13 లక్షల మంది ఖాతాదారులు ఉన్నట్లు చెప్పారు. ఈ ఏడాది మార్చి నాటికి మరో 5 లక్షల మంది ఖాతాదారులను చేర్పించే విధంగా కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు. పోస్టాఫీస్ ఆధార్ కేంద్రాలలో నాలుగు రకాల సేవలు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. వాటిలో కొత్తగా నమోదు చేసే ప్రక్రియ ను ఉచితంగా చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఇప్పటికే 1.25 లక్షల మంది నూతనంగా ఖాతాలు ప్రారంభించినట్లు చెప్పారు. తపాలా శాఖ లో అనేక భీమా సౌకర్యాలు ఉన్నట్లు చెప్పారు. ప్రజలు తపాలా సేవలను సద్వినియోగం



చేసుకోవాలని ఆయన సూచించారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. వివిధ సేవలు, పొదుపు పథకాలు, బీమా సేవలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ సేవల పై క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు, స్థానిక గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్పీయం కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ అరాచక పాలనను తిప్పికొట్టండి

నేలకొండపల్లి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అరాచక పాలనను ప్రజలు తిప్పికొట్టాలని బిజెపి పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ నున్నా రవికుమార్ పిలుపు నిచ్చారు. మంగళవారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో నున్నా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, రౌడీ రాజ్యాన్ని నడుపుతోందని ఆయన ధ్వజమెత్తారు. బిజెపి రాష్ట్ర కార్యాలయం పై, నల్గొండ జిల్లా కార్యాలయం పైన, నల్గొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి నివాసం పైన కాంగ్రెస్ గుండాలు చేసిన పిరికిపంద దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భౌతిక



దాడులకు, అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని ఆయన విమర్శించారు. బిజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందరరావుని అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలదీస్తున్నామనే అక్కసుతోనే బిజేపీ కార్యాలయాలు, నాయకుల ఇళ్లపై పథకం ప్రకారం దాడులకు తెగబడుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆయన ఆరోపించారు. అధికార పార్టీ నేతల అండదండలతోనే గూండాలు స్వైరవిహారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. దాడులకు పాల్పడిన కాంగ్రెస్ గూండాలను తక్షణమే గుర్తించి కఠినంగా శిక్షించాలని, అక్రమంగా అరెస్ట్ చేసిన బిజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందరరావును, ఇతర నాయకులను బేషరతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియామకమైన కోటి హనుమంతరావును ఆయన శాలువా కప్పి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కోటి హనుమంతరావు, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మీగడ గోపి, మూటాపురం వార్డ సభ్యులు కట్టా అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## టియుసిఐ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను విజయవంతం చేయండి




నేలకొండపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: ఈనెల 6వ తేదీన ఖమ్మం లోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రం నందు జరగను న్నట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ ) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశంను విజయవంతం చేయాలని కోరుతూ తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణరంగ కార్మికుల సంఘం అధ్వర్యంలో కార్మికులు మంగళవారం నేలకొండపల్లి నందు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టియుసిఐ పాలేరు ఏరియా కమిటీ ఉపాధ్యక్షులు పెదపాక వెంకన్న మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గ పరిస్థితులు రోజురోజుకు దిగజారుతున్నాయని చెప్పారు. కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లు తీసుకొచ్చి కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తోందని ఆయన విమర్శించారు. కార్మికుల సమస్యలను చర్చించుకోవడానికి రాష్ట్ర జనరల్ కౌన్సిల్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ సంఘం నాయకులు పగిడికత్తుల సాలయ్య, పిచ్చయ్య, నాగరాజు, శ్రీను, రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

కామేపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) 7వ,మహాసభ భూక్య రమణ అధ్యక్షతన కామేపల్లి మండలం కొత్త లింగాల లో మంగళవారం విజయవంతంగా జరిగింది.మహాసభలో బిల్డింగ్ వర్కర్స్ యూనియ న్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు లక్ష్మాచారి,మురాం శ్రీను,పి.రమ్య లు ప్రసంగించారు.బిల్డింగ్ రంగం కార్మికులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని,అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.60 సంవత్సరాల దాటిన వారికి 5000 పెన్షన్ ఇవ్వాలని,లేబర్ ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరికి వర్తింపచేయాలని,కార్మికులకు రక్త పరీక్షలు నిలుపుదల చేయాలని కోరారు.లేబర్ ఇన్సూరెన్స్ లో 90 రోజుల ను తొలగించాలని,కార్మిక లను గుర్తించి కార్మికులకు రావాల్సిన బెనిఫిట్ లను లేబర్ చట్టం ద్వారా ఇవ్వాలని అన్నారు. కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్ ఇవ్వాలని వారు కోరారు.ఈ మండల మహాసభలో సిఐటియు మండల కన్వీనర్ బాదావత్ శ్రీను,రైతు సంఘం డివిజన్ కార్యదర్శి దుగ్గి కృష్ణ,కొత్తపల్లి ఉపేందర్, పింగళి రామ్మూర్తి, నాగేశ్వరరావు,ధరావత్ కోటేశ్వరరావు,ఎస్ కె.ఫరీద్,తాలూరి నాగయ్య,ఏనూటి శీను, ఏర్పుల శాంతయ్య,ప్రభాకర్,చాందు, జానీ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా మల్లికార్జున్

..కొణిజర్ల సెప్టెంబర్ 01 ప్రభాత వార్త: భారతీయ జనతా పార్టీ నూతన ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యుడిగా మాజీ కొణిజర్ల మండల అధ్యక్షుడు తుపుతి మల్లికార్జున్ నియమితుల య్యారు. తనపై నమ్మకంతో జిల్లా కార్యవర్గంలో చోటు కల్పించి బాధ్యతలను అప్పగించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావుకు తుపుతి



మల్లికార్జున్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ పదవి వరించడంపై స్థానిక మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ మల్లికార్జున్‌కు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. తన నియామకానికి సహకరించి, కృషి చేసిన జిల్లా ఉపాధ్యక్షుడు బండారి నరేష్, మండల అధ్యక్షుడు కవిడ మురళీకృష్ణతో పాటు పలువురు మండల నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

కామేపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంత రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.రామారావు వైద్య సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ఆయన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేశారు. అనంతరం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సంద ర్శించారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని,రోగుల చికిత్సా విభాగాలను పరిశీలించి వైద్యులకు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.రోగులకు అందుతున్న వైద్యం గురించి ఆరా తీశారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అత్యవసర మందులను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని వైద్యులకు సూచించారు. అనంతరం ఆరోగ్య కార్యకర్తల సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులు,బాలింతల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, పసిపిల్లలకు సకాలంలో రోగనిరోధక టీకాలు వేయించాలని ఆదేశించారు. కామేపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థినిలతో మాట్లాడారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఏ చిన్న ఆరోగ్య సమస్య ఉన్న సమీప ఆరోగ్య కేంద్రంలో వైద్యులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రాధాన్యత మహిళలను వేధిస్తున్న గర్భాశయ క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) నివారణకు 9 నుండి 14 ఏళ్ల వయస్సు గల బాలికలు హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించుకోవడం ఎంతో అవసరమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిణి డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ రంజిత్ కుమార్,సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్ గోవింద తిరుమలయ్య,ఏఎన్ఎం,లు ఆశ వర్కర్లు,ఆశ్రమ పాఠశాల హెచ్ఎం రఘునాథ్, మ్యాట్రిన్ స్వర్ణలత, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మత్స్య సొసైటీ నుంచి ముగ్గురు సస్పెండ్

**ఐదేళ్ల పాటు సంఘం నుంచి తొలగింపు**

**చెరువును అప్రతిష్టపాలు చేసేందుకు అసత్య ప్రచారం**



నేలకొండపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నుంచి ముగ్గురు సభ్యులను సస్పెండ్ చేస్తున్నట్లు ఆసంఘం అధ్యక్షుడు ఎండి ఖాసీం వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షుడు ఎండి ఖాసీం మాట్లాడుతూ చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘంకు చెందిన సభ్యులు యడవల్లి సైదులు, తేజావత్ శ్రీను, కోట్యా నాయక్ లు సంఘం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆయన చెప్పారు. సంఘంకు నష్టం కలిగించే విధంగా చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇద్దరి పై నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ లో కేసులు కూడ నమోదైనాయని చెప్పారు. నోటీసులు ఇచ్చినా వారిలో ఏమాత్రం మార్పు రాలేదన్నారు. సంఘం అత్యవసర సమావేశంలో ముగ్గురిని సంఘం నుంచి ఐదేళ్ల పాటు తొలగించాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు ఆయన చెప్పారు. ఇటీవల కాలంలో చెరువులో విషపూరిత రసాయనాలు కలుపుతున్నామని వస్తున్న ఆరోపణలు అవాస్తవమన్నారు. కొంత మంది కావాలనే చెరువును, సంఘంను అప్రతిష్టపాలు చేయాలనే అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన చెప్పారు. చెరువులో గత ఏడాది వర్షాల సమయంలో చేపలు సంపూర్ణ ఆరోగ్యం కోసం ఆక్వా కల్చర్ అధికారుల అనుమతి తో మందును చల్లినట్లు తెలిపారు. ఆ మందు వలన ఎవరికి నష్టం లేదన్నారు. దానిని కొంత మంది కావాలని వీడియో వైరల్ చేసి స్వార్థ ప్రయోజనం పొందుతున్నారని ఆయన ఆరోపించారు. చెరువు పై ఆధారపడి 830 మంది సభ్యులు ఉన్నారని ఇలాంటి తప్పుడు ప్రచారం వలన వారి జీవన భృతిని దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారం మానుకోవాలని ఆయన సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో చెరువు మాధారం మత్స్య పారిశ్రా మిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, డైరెక్టర్లు బోయిన బలరాం, బాలబోయిన శేషయ్య, తిరపయ్యలు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో మంత్రి తుమ్మల భేటీ..!





**కొత్తగూడెం విమానాశ్రయ కలకు రెక్కలు**

**సెప్టెంబరు 7న క్షేత్రస్థాయి పరిశీలనకు కేంద్ర సాంకేతిక బృందం**

**నాలుగైదు ప్రత్యామ్నాయ స్థలాలపై లోతైన అధ్యయనం**

**నివేదిక అనుకూలిస్తే తక్షణమే తదుపరి చర్యలు**

**కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల దశాబ్దాల కల సాకారం దిశగా మరో కీలక ముందడుగు పడింది. జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు కోసం అనువైన స్థలాన్ని గుర్తించే ప్రక్రియలో భాగంగా సెప్టెంబరు 7న కేంద్ర సాంకేతిక బృందం తెలంగాణలో పర్యటించనుంది. నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ ప్రాంతాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, రన్‌వే నిర్మాణానికి అనుకూలత, భౌగోళిక పరిస్థితులు, వాతావరణం, భూసేకరణ తదితర అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేయనుంది. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కలిసి కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుపై చర్చించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్షను, విమానాశ్రయం ఏర్పాటుతో జిల్లాకు కలిగే రవాణా, పారిశ్రామిక, పర్యాటక ప్రయోజనాలను కేంద్ర మంత్రికి వివరించారు.

**గత అడ్డంకులు.. కొత్త ఆశలు..**

గతంలో గుర్తించిన రెండు ప్రాంతాలు సాంకేతిక కారణాలతో అనుకూలంగా లేవని తేలడంతో, రాష్ట్ర ప్రభుత్వం అధికారులతో సమన్వయం చేసుకుంటూ కొత్తగా నాలుగైదు ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. ఈ ప్రాంతాల్లో భూసేకరణ సౌలభ్యం, రన్‌వే నిర్మాణానికి అనువైన భూభాగం, వాతావరణ పరిస్థితులు వంటి కీలక అంశాలను నిపుణుల బృందం నిశితంగా అధ్యయనం చేయనుంది.

**ఢిల్లీ వేదికగా కీలక భేటీ..**

ఈ పరిణామాలపై మంగళవారం న్యూఢిల్లీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్షను కేంద్ర మంత్రి దృష్టికి సవివరంగా తీసుకెళ్లారు. జిల్లా అభివృద్ధిలో విమానాశ్రయం పోషించే పాత్రను, స్థానికుల రవాణా అవసరాలను మంత్రి తుమ్మల వివరించగా, కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. సాంకేతిక బృందం నివేదిక అనుకూలంగా వచ్చిన వెంటనే విమానాశ్రయం ఏర్పాటుకు తదుపరి చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు.

**మైత్రి పునాదిగా విజ్ఞప్తి..**

ఈ సందర్భంగా కేంద్ర మంత్రితో తనకున్న చిరకాల మైత్రిని కూడా మంత్రి తుమ్మల గుర్తుచేశారు. రామ్మోహన్ నాయుడు తండ్రి, దివంగత నేత ఎర్రన్నాయుడుతో తనకున్న అనుబంధాన్ని ప్రస్తావించారు. పుణ్యక్షేత్రం భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం ఉన్న ఈ ప్రాంత ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని, అలాగే జిల్లా ప్రజలకు విమానాశ్రయం వల్ల కలిగే ప్రయోజనాలను కేంద్ర మంత్రికి సవివరంగా వివరించారు. "భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల దీర్ఘకాల ఆకాంక్షను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లాను. నా విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి, వెంటనే కేంద్ర సాంకేతిక బృందాన్ని పంపేందుకు చర్యలు చేపట్టిన కేంద్ర మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడికి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు" అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

**మరో రెండు ప్రతిపాదనలపైనా కదలిక..**

రాష్ట్రంలోని ఇతర విమానాశ్రయ ప్రతిపాదనలపైనా కేంద్రంతో చర్చలు కొనసాగుతున్నాయని మంత్రి తుమ్మల తెలిపారు. మామునూరు (వరంగల్), ఆదిలాబాద్ విమానాశ్రయాల అంశంపై సెప్టెంబరు 2న ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో చర్చించనున్నట్లు ఆయన వెల్లడించారు. దీన్నిబట్టి రాష్ట్రవ్యాప్తంగా విమానయాన మౌలిక సదుపాయాల విస్తరణపై సర్కారు ప్రత్యేక దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది. కేంద్ర సాంకేతిక బృందం నివేదిక సానుకూలంగా వస్తే.. భద్రాద్రి కొత్తగూడెం గగనతలంలో విమానం రెక్కలు విప్పే రోజు ఎంతో దూరంలో లేదన్న ఆశాభావం జిల్లావాసుల్లో వ్యక్తమవుతోంది.



## కెరీర్ గైడెన్స్‌తో భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్**

**భద్రాచలం, సెప్టెంబర్ 1(ప్రభాతవార్త):**

విద్యార్థినీ విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకొని, భవిష్యత్తులో తాము అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు ఇప్పటి నుంచే కెరీర్ గైడెన్స్‌పై అవగాహన పెంచుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్ సూచించారు. మంగళవారం భద్రాచలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారిక విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ వి. రాగ పర్యవేక్షణలో లాంచ్ గర్ల్స్ కెరీర్ రెడీనెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్వీయ అవగాహన, ఆత్మవిశ్వాసం, సమస్య పరిష్కార నైపుణ్యాలను విద్యార్థులు పెంపొందించుకోవాలని సూచించారు. తమ ఆసక్తి, సామర్థ్యాలకు అనుగుణంగా సరైన కెరీర్‌ను ఎంపిక చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుచుకోవచ్చన్నారు. మూడు సంవత్సరాల కెరీర్ గైడెన్స్ కార్యక్రమం ద్వారా ఉద్యోగ సాధనకు అవసరమైన వివిధ నైపుణ్యాలను విద్యార్థులు తెలుసుకొని, లక్ష్య సాధన దిశగా ముందుకు సాగవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మహిళా సాధికారిక విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ రాగ, ప్రోగ్రాం అసోసియేట్ లహరి, డాక్టర్ కపిలభారతి, డాక్టర్ నాగ సమీరా, హిమజతో పాటు అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నీలాద్రీశ్వరుణ్ణి దర్శించుకున్న జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి

**పెనుబల్లి, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త**



ఖమ్మం జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి ఎం. నాగరాజు మంగళవారం పెనుబల్లి మండలం నీలాద్రి నందు గల శ్రీ నీలాద్రిస్వామి వారిని దర్శించుకుని అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని దేవస్థాన కమిటి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అభిషేకం అనం తరం దేవాలయ విశిష్టత గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం వారు వారికి వేదాశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి అడిషనల్ డిస్టిక్, సెషన్స్ జడ్జి ఎం శ్రీనివాస్, సీనియర్ సివిల్ జడ్జి కం అసిస్టెంట్ సెషన్స్ జడ్జి షేక్ మీరా ఖాసిం సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్**

**నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై సమావేశం**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. మంగళవారం ఐ.డీ.ఓ.సీ కార్యాలయంలోని సమావేశపు హాలులో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, అగ్నిమాపక, ఐ.టీ.సీ, సింగరేణి, ఎక్సైజ్, విద్యుత్, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకావాలని అన్నారు. అన్ని గణేష్ మండపాలను తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించాలని పేర్కొన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుండి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంత వాతావరణంలో, అవాంచనీయ సంఘటనలు తావు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పని సరిగా విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలుపై విద్యుత్ అధికారులు మండపాల్లో ఆడిట్ నిర్వహించాలని సూచించారు. విద్యుత్ తీగలకు తగల కుండా ఎత్తు తక్కువ ఉండే విగ్రహాలు ఏర్పాటు చేయాలని అన్నారు. మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని తెలిపారు. భద్రాద్రి జిల్లా నుండే కాకుండా ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి నిమజ్జనానికి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తెలియజేసారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళికరూపొందించుకోవాలని, విగ్రహాలను నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని అధికారులను కోరారు. నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణాశాఖ అధికారి నుండి ధ్రువీకరణ తీసుకోవాలన్నారు. ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తిపాటలు మాత్రమే వినిపించాలని, మతాలు, వర్గాల మనోభావాలను గౌరవించాలని పేర్కొన్నారు. అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి రెచ్చగొట్టే అంశాల జోలికి వెళ్లవద్దని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లు వినియోగించాలని, గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని అన్నారు. భక్తులకు అందించే స్వామి వారి ప్రసాదాలకు ప్లాస్టిక్ వస్తువులు వినియోగించొద్దని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని తెలిపారు. వ్యర్థాలు వేసేందుకు డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని, రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసే విగ్రహాలు పర్యావణానికి హాని కలిగిస్తాయన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ఉచిత మట్టిగణపతులు పంపిణీ చేయనున్నామని, ప్రజలు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ, డీ.ఆర్.ఓ పద్మావతి, డీ.టీ.ఓ వెంకట రమణ, జిల్లా ఇంచార్జ్ ఎక్సైజ్ ఈ.ఎస్ జానయ్య, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి క్రాంతి కుమార్, డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ తుకారాం రాథోడ్, విద్యుత్ శాఖ ఎస్.ఈ మహేంద్ర, కొత్తగూడెం మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ సుజాత, ఐటీసీ, సింగరేణి సంస్థ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కొత్తగూడెం గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు యెర్రా కామేష్, సభ్యులు దారా రమేష్, లక్ష్మణ్, వందనపు శ్రీధర్, మహేష్, సుజాత, విజయలక్ష్మి, యాకయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గుబ్బగుర్తి గ్రామంలో రేషన్ కార్డులు పంపిణీ

.. కొణిజర్ల సెప్టెంబర్ 01(ప్రభాత వార్త:



మండల పరిధిలోని గుబ్బ గుర్తి గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ దంతాల ప్రశాంతి లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. గుబ్బగుర్తి పంచాయతీ పరిధిలోని పెద్దరామా పురం రామచంద్రాపురం ఎల్లన్న నగర్ గ్రామంలోని 1520 లబ్ధిదారులకు రేషన్ కార్డులు మంజూరయ్యాయి. వాటిని సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోళ్ళ యుగంధర్ జీపీఓ కేశ్య పంచాయతీ కార్యదర్శుల నరేష్ పామర్తి వెంకటేశ్వర్లు మీర్జా ఖాసీం బేగ్ పాల్గొన్నారు.

## 5వార్డులో కల్వర్టుకు శంకుస్థాపన

వైరా టౌన్ సెప్టెంబర్ 01 (ప్రభాతవార్త)



మున్సిపాలిటీ పరిధిలోని 5 వ వార్డ్ లో కల్వర్ట్ కు మంగళవారం మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, వార్డ్ కౌన్సిలర్ కట్టాస్వరూపరాణి శంకుస్థాపన చేశారు. ఆరో వార్డులో కల్వర్టు రిపేర్లు పరిశీలించిన అనంతరం చంద్రకళ మాట్లాడుతూ, అన్ని వార్డుల అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళతామని ప్రతి వార్డులో అభివృద్ధికి స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. వైరా స్వచ్ఛ మున్సిపాలిటీ అని నినాదంతో ప్రజలు ముందుకెళ్లాలని ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించి ఆయా మున్సిపల్ వార్డులలో శుభ్రపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ ఈ శ్రీమాన్య మున్సిపల్ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

## విక్రం నగర్‌లో అంగన్ వాడీ కేంద్రానికి తాళం. .రెండు నెలలుగా వరండాలోనే విధులు...!

కొణిజర్ల ఆగస్టు31: ప్రభాతవార్త





చిన్నారి బిడ్డలకు పౌష్టికాహారాన్ని అందించే అంగన్వాడి సెంటర్ కు కొందరు గ్రామ స్తుల అనాలోచిత నిర్ణయంతో తాళం వేయడంతో సిబ్బంది వరండాలోనే విధులు నిర్వహించాల్సిన దౌర్భాగ్య దుస్థితి కొనిజర్ల మండలం విక్రమ్ నగర్ గ్రామంలో గత రెండు నెలలుగా సాగుతున్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నట్లు ఉంది..

గద్దల గూడెం గ్రామానికి చెందిన అంగన్వాడి ఉద్యోగి చల్లా ఎల్లమ్మకు పదోన్నతి రావటంతో అధికారులు విక్రమ్ నగర్ లో అంగన్ వాడీ టీచర్ గా పోస్టింగ్ ఇచ్చారు. దీంతో గత నెల 7న ప్రాంరంభించటానికి ఎల్లమ్మ కేంద్రం వద్దకు వెళ్ళగా స్థానికంగా ఉన్న అధికార పార్టీకి చెందిన కొంతమంది అడ్డుకున్నారు. వేరే ఊరి వ్యక్తి తమ ఊరిలో అంగన్ వాడీ టీచరుగా పని చేయటానికి వీల్లేదు అంటూ కేంద్రాన్ని ప్రారంభించుకుండా ఆడుకున్నారు. కేంద్రానికి తాళం వేసి తాళ చెవులు తన వద్దనే పెట్టుకున్నారు. దీంతో గత 50 రోజులుగా టీచర్ పిల్లలను భవనం ముందు ఉన్న వరండాలో పిల్లలను కూర్చోబెట్టి విధులు నిర్వహిస్తుంది. కేంద్రానికి తాళం వేయటంతో దిగుమతి చేసిన పౌష్టికాహారం గుడ్లు భద్రపరచడంలో చిన్నారులు గర్భిణీలకు అందించాల్సిన పౌష్టికాహారం సేవలలో తీవ్రమైన ఇబ్బంది నెలకొంది. కేంద్రానికి తాళం వేసినప్పటికీ టీచర్ తన సొంత ఇంట్లోనే ఆహారాన్ని వండి పిల్లలకు అందిస్తున్నారు. కొంతమంది జోక్యం చేసుకుని ప్రభుత్వ కేంద్రాన్ని మూసి వేయడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా గత రెండు నెలలుగా కేంద్రానికి తాళం వేసి టీచర్ విధులకు ఆటంకం కలిగిస్తున్నా.. సంబంధిత సూపర్వైజర్ ఐసీడీఎస్ సీడీపీఓలు అధికారులునేటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోపోవటం కొసమెరుపు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి అంగన్ వాడీ కేంద్రాన్ని తెరిపించి పిల్లలకు న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇట్టి విషయమై సంబంధిత సిడిపిఓ అధికారి ఎవరైనా తెలుపుతూ..అంగన్ వాడీ సెంటర్ తాళం వేయడంతో అందులో పని చేసే టీచర్ ఇబ్బందులను ఎదుర్కొంటుందన్నారని. ఇట్టి విషయాన్ని స్థానిక తహసీల్దార్ కు తెలియజేశామని , గ్రామస్తులతో మాట్లాడి పరిష్కరిస్తారని తెలిపారు.

## బీజేపీ కక్షసాధింపు రాజకీయాలకు వ్యతిరేకంగా గర్జించిన కాంగ్రెస్

వైరా టౌన్ సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త)





లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై బీజేపీ ప్రభుత్వం కక్షపూరితంగా, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని తీవ్రంగా నిరసిస్తూ, వైరా మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ముఖ్య అతిథిగా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, సుడా ఛైర్మన్ శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ. ప్రజల సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష గొంతును ఎఫ్ఐఆర్‌లతో అణచివేయాలని చూస్తున్న బీజేపీ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యమే సమాధానం అధికారం ఉందని రాజ్యాంగాన్ని తుంగలో తొక్కితే ప్రజలు చూస్తూ ఊరుకోరు. కక్షసాధింపు రాజకీయాలు ఆపాలి! రాజ్యాంగాన్ని గౌరవించాలి! ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి! రాహుల్ గాంధీ గొంతు ఒక్కరిది కాదు కోట్లాది ప్రజల గొంతు రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వీరంశెట్టి సీతారాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు,, ఆత్మ కమిటీ ఛైర్మన్ మట్టూరి వెంకటేశ్వరరావు, మార్క్ ఫెడ్ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, టి పి సి సి సభ్యులు వడ్డే నారాయణరావు, టి పి సి సి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు రాంపూడి రోశయ్య, డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళి కృష్ణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కట్ల సంతోష్, వైరా మున్సిపల్ మాజీ ఛైర్మన్ సూతకాని జైపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బీడీకే రత్నం, వైరా మండల కాంగ్రెస్ నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు (బుజ్జి), సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాలేటి నరసింహారావు, గుడిపూడి సురేష్, కమతం రేణుక, భూక్యా అనిత, జవ్వాజి అశ్విని, తుమ్మలపల్లి కృష్ణారావు, మట్టూరి కృష్ణారావు, గూడూరు రామసేశారెడ్డి, నార్వనేని అశోక్, షేక్ మస్తాన్, ఆది ఆనందరావు, తెళ్ళూరి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి దుర్మార్గపు చర్యలను ఖండించాలి

కామేపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:





రాజకీయంగా ఎదుర్కోలేక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ దురుద్దేశపూర్వకంగా లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై కేసులు పెట్టిన మతోన్మాద బీజేపీ దుశ్చర్యలను ఎండగట్టాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలో రాహుల్ గాంధీ పై బిజెపి నాయకులు వేసిన అక్రమ కేసుకు నిరసనగా మంగళవారం కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్ లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి.గబ్రు నాయక్ తదితరులు పాల్గొని ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ఫాసిస్ట్ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలకు ఇది ఒక ఉదాహరణ మాత్రమేనని, దళిత ముద్దుబిడ్డ, జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కూర్చున్న స్థలాన్ని శుద్ధి చేసి అవమాన పరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నందుకు, బిజెపి గ్రాఫ్ ఎక్కడ పడిపోతుందో అనే భయం చేత భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ పై కక్ష సాధింపు ధోరణితో తిరిగి రివర్స్ లో కేసు పెట్టడం జరిగిందని,ఈ విషయంలో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారతదేశం యావత్తు సిగ్గుతో తలదించుకోవాల్సి వచ్చిందని, అంతేకాకుండా ఇటీవల నీట్ విద్యార్థుల పరీక్షలలో అక్రమాలు జరిగాయని విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం జరిగితే వారిపై తుపాకీ కాల్పులు జరపడం జరిగిందని, అడవులను,ఖనిజాలను, పెట్టుబడిదారీ వ్యవస్థకు దుర్మార్గంగా అప్పగించాలని దురుద్దేశంతో, అడవులపై కన్నేసి, అడవుల ఆక్రమణకు అడ్డంగా ఉంటున్నారని నివసిస్తున్న గిరిజనులను నిర్దాక్షిణ్యంగా తరిమికొట్టి, వారికి అండగా ఉంటున్న నక్సలైట్లను బూటకపు ఎన్ కౌంటర్ చేసి కాల్చివేసిన ఘనత బిజెపి పార్టీకి దక్కిందని, హిందుత్వం పేరుతో ప్రజలను మోసం చేస్తూ, ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో తరతరాలుగా నివసిస్తున్న వారి ఓట్లను కూడా తొలగించిన బిజెపి పాశవిక చర్యలను తిప్పి కొట్టాలని, రాహుల్ గాంధీ పై పెట్టిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును తిరిగి వాపస్ తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్లపల్లి శేషగిరిరావు, కాట్రాల వీరబాబు, పింజరమడుగు సర్పంచ్ గుగులోత్ భాష,కొమ్మినేపల్లి ఉప సర్పంచ్ మేకల మల్లిఖార్జున రావు,సత్తి వీరబాబు, పండగ కోటి, కమటం వెంకటేశ్వర్లు, చెరుకుమల్ల బుచ్చయ్య, ఎరకల రమేష్,ఆలోత్ శివ, రాము, పగిడిపల్లి కాటయ్య,తంగిళ్ళపల్లి తిరుపతయ్య, కాలంగి చలమయ్య, బద్రు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,వివిధ గ్రామాల శాఖ అధ్యక్షులు, సర్పంచులు,ఉప సర్పంచులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారు

వైరా టౌన్ సెప్టెంబర్ 01 (ప్రభాతవార్త)



వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల అభివృద్ధి ప్రణాళిక పై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్, పీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బొర్రా రాజశేఖర్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజుల ప్రణాళికలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్థానిక మంత్రుల సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించామని ఎన్నికలలో అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రకటించిన గ్యారంటీ పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. రైతుల సంక్షేమం కోసం రాజీవ్ కెనాల్ ద్వారా గోదావరి జలాలతో వైరా రిజర్వాయర్ ను నింపి 20 వేల ఎకరాలకు సాగునీరు అందించటం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలే కబిఆర్ఎస్ పార్టీ విమర్శలు చేస్తుందని. బిఆర్ఎస్ పార్టీ ఉనికిని కాపాడుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆందోళనలు చేయటానికి సిద్ధమైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల పై పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సేలం చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సీతారాములు, జిల్లా అధికార ప్రతినిధి అశోక్, కార్యదర్శి మిట్టపల్లి సతీష్, మండల కాంగ్రెస్ నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ మట్టూరు వెంకటేశ్వరరావు, స్థానిక సర్పంచులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ విగ్రహాల ఊరేగింపు

చిలుకూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :



చిలుకూరు మండలంలోని నారాయణపురం ( పాలన్నారం) గ్రామంలో నూతనంగా ప్రతిష్టించిన శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్ట, మరియు బోనాల పండుగ ను మంగళవారం వైభవంగా నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామంలో ముత్యాలమ్మ తల్లి విగ్రహాలను భక్తిశ్రద్ధలతో పురవీధుల్లో వైభవంగా ఊరేగింపు నిర్వహించారు, గ్రామంలో ముత్యాలమ్మ( బోనాల) పండుగ అత్యంత భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాల నడుమ ఘనంగా జరుపుకున్నారు మహిళలు బోనాలను ఎత్తుకొని గ్రామ వీధుల్లో ప్రదర్శనలు చేసి ముత్యాలమ్మకు బోనాలను సమర్పించారు, కోరిన కోరికలు తీర్చాలని అమ్మవారికి మొక్కులు మొక్కారు, గ్రామంలో బంధువుల రాకతో పండుగ వాతావరణం నెలకొంది, ముత్యాలమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్టకు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ మండవ జయమ్మ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ లింగస్వామి, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఇంకుడు గుంటలు, నీటి కుంటలు తీయాలి

చిలుకూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :

చిలుకూరు మండల కేంద్రంలోని తెలంగాణ జలసిరి కార్యక్రమంలో భాగంగా మంగళవారం రైతులు, గ్రామ ప్రజలు తో ప్రధాన వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా సర్పంచ్ కోలు పుల్లమ్మ



నాగయ్య మాట్లాడుతూ నీటి యొక్క ఆవశ్యకతను ఏలినినో ప్రభావంతో ఏర్పడే నీటి కొరత నీటిని పొదుపు ఎలా చేయాలి భూగర్భ జలాలను పెంచాలని ఉద్దేశంతో ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు తీయాలని కోరారు, వ్యవసాయ భూముల్లో రైతులు నీటి కుంటలు వాటర్ రీఛార్జ్ ఏర్పాటు చేయాలని వాటిపై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో శిరీష, ఎంపీడీవో ముక్క పాటి నరసింహారావు, పంచాయతీ సెక్రెటరీ షరీఫ్ దిన్, ఏపీవో నిర్మల వార్డు సభ్యులు ప్రజలు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన

నడిగూడెం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:



పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ మంగళ ॅవారం కేఎల్ఎన్ ప్రభుత్వ జూనియర్ కళా శాలలో అధ్యాపకులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు కర్నాటి శ్రీధర్ ,సిహెచ్ కృష్ణ, ఈశ్వర్ ,జి నాగరాజు ,రజిత, మదారు ,వీరన్న ,కొల్లు శ్రీనివాసు ,డి శ్రీనివాస్ రావు వెంకటేశ్వరరావు ,తేజశ్రీ నాగరాజు, ఉపేందర్, రాములు ,రవి వర్మ తదితరులు సంఘీభావం తెలిపారు. మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

# ఉత్సాహంగా కామేపల్లి మండల స్థాయి క్రీడా పోటీలు

### తొలిరోజు ఉత్కంఠ భరితంగా బాలికల పోటీలు అన్ని పాఠశాలల నుండి 450 మంది విద్యార్థులు హాజరు విద్యార్థులు చదువు తోపాటు క్రీడారంగంలో రాణించాలి నేడు గోవింద్రాల హై స్కూల్ లో ముగింపు పోటీలు, విజేతలకు బహుమతులు ప్రధానం



కామేపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : కామేపల్లి మండలం గోవింద్రాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల



స్థాయి క్రీడా పోటీలు మంగళవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14, అండర్ 17 విద్యార్థిని, విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రీడా పోటీలను కన్వీనర్ గోవింద్రాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. నాగేశ్వరరావు, సెక్రెటరీ షేక్ ముజాహిద్ ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహిస్తు న్నారు. స్థానిక సర్పంచ్ బానోత్ కమలా దేవయ్య, మండల అభివృద్ధి అధికారి ధరావత్ సోంలాల్, మండల విద్యాశాఖ అధికారి జి. వెంకట్, హై స్కూల్ హెచ్ఎం బి. నాగేశ్వరరావు, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం లింగా నాయక్ లాంఛనంగా ప్రారంభించారు. వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండలం లోని ఉన్నత పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు. క్రీడా పోటీలను గోవింద్రాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. నాగేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించగా జాతీయ క్రీడల జెండాను మండల అభివృద్ధి అధికారి ఎగురవేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలను ప్రారంభించడం జరిగింది. ఈ క్రీడా పోటీలు రెండు రోజులు నిర్వహిస్తుం డగా తొలి రోజు బాలికలకు పోటీలు నిర్వహించారు. బుధవారం బాలురకు పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రధానం చేయనున్నారు. అండర్ 14 గర్ల్స్ కోకో మొదటి బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ గోవింద్రాల, రెండో బహుమతి జెడ్పీహెచ్ఎస్ పొన్నెకల్లు, అండర్ 17 గర్ల్స్ కోకో లో మొదటి బహుమతి జడ్పీహెచ్ఎస్ గోవింద్రాల, ఏ జి హెచ్ ఎస్ కామేపల్లి అండర్14 వాలీబాల్ మొదటి బహుమతి మద్దులపల్లి, రెండో బహుమతి గోవింద్రాల, అండర్ 17 గర్ల్స్ వాలీబాల్ లో మొదటి బహుమతి ఏ జి హెచ్ ఎస్ కామేపల్లి, రెండో బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ మద్దులపల్లి, అండర్ 14 గర్ల్స్ కబడ్డీలో మొదటి బహుమతి మద్దులపల్లి, రెండో బహుమతి పొన్నెకల్, 17 గర్ల్స్ కబడ్డీ లో జడ్పీహెచ్ఎస్ గోవింద్రాల, ఏహెచ్ఎస్ కామేపల్లి ఫైనల్ కు రావడం జరిగింది. కోలాహాలంగా, ఉత్సాహంగా ప్రారంభమైన మండల స్థాయి క్రీడా పోటీలలో అన్ని పాఠశాలకు చెందిన 450 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కెప్టెన్ బంజర లో అభివృద్ధి పనులకు శ్రీకారం

కామేపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర పంచాయతీలో మంగళవారం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా సైడ్ డ్రైనేజీ, సోక్‌పిట్ నిర్మాణ పనులను సర్పంచ్ ఆరెం అచ్చమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రత్యేక పూజలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అర్నె రవి, ఎంపీడీవో



సోమ్లాల్, పిఆర్ ఏఈ కేశవరావు, ఏపీవో అద్దంకి శ్రీ రాణి, పంచాయతీ కార్యదర్శి రామ్‌లాల్, టీఏ భాస్కర్ తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపర చడంతో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని సర్పంచ్ అర్నె అచ్చమ్మ ఈ సందర్భంగా కోరారు. గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు.

## కోదాడ ధర్నాను విజయవంతం చేయాలి

ి అనంతగిరి, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త:

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ఆ వైఫల్యాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ పోరుబాట పడుతోందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నల్లా భూపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ తీరును నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగే సెప్టెంబర్ 2న కోదాడ నియోజకవర్గ స్థాయి కార్యక్రమానికి పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, హామీల అమలు కోసం ఒత్తిడి తెచ్చేందుకే ఈ ధర్నా అని తెలిపారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని నిరసన

మునగాల, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :

సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని తాసిల్దార్ కార్యాలయంలో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా సిపిఎస్ విధానం అమలు పరచడం ప్రభుత్వ ఉద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు కార్యాలయంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పద్ధతిలో ఉద్యోగులకు పెన్షన్ అందించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను తీర్చాలని కోరారు . ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరిత, ఆర్ ఐ మంజుల, సీనియర్ అసిస్టెంట్ స్వప్న , జిపిఓ జానకి రాములు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పైన బిల్డింగ్... కిందేమో వరద!

**విద్యానగర్‌లో అనుమతుల్లేని**
**భారీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం?**
**నోటీసులు ఇచ్చినా ఆగని పనులు..**
**అధికారుల మాటకు లెక్కలేదా?**
**అన్ని శాఖలు సమన్వయంతో స్పందిస్తేనే అక్రమాలకు చెక్!**
**నేనొక్కడినే ఎం చేయగలను: పంచాయతీ కార్యదర్శి**



కొత్తగూడెం, ప్రభాతవార్త:

దినదినాభివృద్ధి చెందుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న విద్యానగర్ కాలనీలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకూ పెరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖమ్మం–కొత్తగూడెం ప్రధాన రహదారి సమీపంలోని విద్యానగర్ పంచాయతీ పరిధిలో భారీ వాణిజ్య షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కొనసాగుతుండటం ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. సంబంధిత పంచాయతీ నుంచి అనుమతులు లేవని, పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ నిర్మాణ పనులు రాత్రింబవళ్లు కొనసాగుతున్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు అధికారులు పనులు నిలిపివేయాలని నోటీసులు ఇస్తుండగా, మరోవైపు నిర్మాణం అంతస్తుల మీద అంతస్తులు పెరుగుతుండటం వెనుక ఎవరి అండదండలు ఉన్నాయన్న ప్రశ్నలు ప్రజల నుంచి వస్తున్నాయి.

### వన్ ఆఫ్ సెవెంటీ చట్ట పరిధిలో నిర్మాణమా?

సదరు నిర్మాణం 1/70 చట్టం పరిధిలోని ప్రాంతంలో జరుగుతోందన్న అంశం కూడా చర్చకు వస్తోంది. అంతేకాకుండా కుంటకు సుమారు 100 అడుగుల దూరంలో, సింగరేణి ప్రాంతానికి సంబంధించిన డొప్ప లేదా భూగర్భ స్వభావం కలిగిన ప్రాంతంలో ఈ భారీ నిర్మాణం జరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. ఈ నిర్మాణానికి పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని అధికారులు చెబుతున్నట్లు సమాచారం. అయినప్పటికీ నిర్మాణ యజమానులు పనులను నిలిపివేయకుండా కొనసాగిస్తుండటం అధికార యంత్రాంగం పనితీరుపై అనుమానాలకు తావిస్తోంది.

### పైన రెండో అంతస్తు... కింద నీటితో నిండిన సెల్లార్!

ఈ నిర్మాణంలో అత్యంత ఆందోళన కలిగిస్తున్న అంశం భవనం కింది భాగంలో నీరు నిలిచి ఉండటమేనని స్థానికులు అంటున్నారు. ఒకవైపు పై అంతస్తుల నిర్మాణం వేగంగా సాగుతుండగా, మరోవైపు సెల్లార్ ప్రాంతంలో నిరంతరం నీరు నిలిచి ఉండటం ప్రమాదకరమని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజుల తరబడి నీరు నిలిచి ఉండడం వల్ల నిర్మాణం పునాదులపై ఎలాంటి ప్రభావం పడుతుందో సంబంధిత సాంకేతిక అధికారులు పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో కూడా నీరు నిలిచిన కారణంగా కొన్ని నిర్మాణ పనులపై అభ్యంతరాలు వ్యక్తమైన నేపథ్యంలో, ఈ భవనంపై కూడా సమగ్ర పరిశీలన జరపాలని డిమాండ్ చేస్తున్నారు. సింగరేణి కార్మిక ప్రాంతంలో అనేక చోట్ల భూగర్భ గనుల ప్రభావం, భూస్వభావం వంటి అంశాలపై గతంలోనే ఆందోళనలు వ్యక్తమయ్యాయి. భారీ బహుళ అంతస్తుల నిర్మాణాలకు ముందు భూమి సామర్థ్యం, పునాదుల భద్రత, డ్రైనేజీ, నీటి నిల్వ తదితర అంశాలపై సాంకేతిక పరిశీలన తప్పనిసరి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

### నేనొక్కడినే ఎం చేయగలను: పంచాయతీ కార్యదర్శి

భవన నిర్మాణానికి నేను పంచాయతీ తరపున"నేను ఎలాంటి అనుమతి ఇవ్వలేదు. నేను ఇప్పటికే నాలుగైదు సార్లు నోటీసులు ఇచ్చాను. అయినా కూడా కడుతున్నారు. నేను ఎస్సైకి, డిఎస్పీ కి ఫిర్యాదు చేశాను. ఒకసారి ఎస్సై వచ్చి ఆపు చేయించారు. కానీ వాళ్ళు మళ్ళీ కడుతూనే ఉన్నారు. నేను తహసీల్దార్ కి కూడా చెప్పాను, మా డీపీవో కి కూడా చెప్పాను. వారు కూడా మాట్లాడారు కానీ వాళ్ళు కడుతూనే ఉన్నారు. నేను 24 గంటలు నా పనులు మానుకొని నిర్మాణ ప్రదేశంలో కాపలా ఉండలేను కదా. నేను ఒక్కడినే దొరికానా? తహసీల్దార్ ఉన్నారు, పోలీస్ అధికారులు ఉన్నారు, గిరిజన చట్టాల అధికారులు ఉన్నారు.. వీళ్ళందరూ ఏం చేస్తున్నారు? అందరూ నన్నే అంటున్నారు. నేను ఒక్కడినే ఏం చేయగలను? అది అక్రమ కట్టడం అని తెలిసినా, ఎవరైనా పోలీస్ అధికారి వచ్చి గట్టిగా మాట్లాడి ఆపితే ఆగుతుంది కదా." అంటూ సెక్రెటరీ తన ఆవేదనను, నిస్సహాయతను వెళ్లగక్కారు. సెక్రెటరీ స్వయంగా ఇన్ని సార్లు ఫిర్యాదు చేసినా, పోలీసులు వచ్చి ఆపినా మళ్ళీ మొదలవుతుందంటే దీని వెనుక ఎంతటి రాజకీయ, అధికార అండదండలు ఉన్నాయో అర్థమవుతోందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

### అన్ని శాఖలు కలిస్తేనే పరిష్కారం

ఈ వ్యవహారంలో పంచాయతీతో పాటు రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్, గిరిజన సంక్షేమ శాఖ, ఐటీడీఏతో పాటు జిల్లా స్థాయి అధికారులు సమన్వయంతో స్పందిస్తేనే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని ప్రజలు భావిస్తున్నారు. నిర్మాణానికి అవసరమైన అనుమతులు ఉన్నాయా? భూమి స్వభావం ఏమిటి? 1/70 చట్ట నిబంధనలు వర్తిస్తాయా? కుంటకు ఎంత దూరంలో నిర్మాణం జరుగుతోంది? భవన నిర్మాణానికి సాంకేతిక అనుమతులు తీసుకున్నారా? సెల్లార్‌లో నిరంతరం నీరు నిలవడానికి కారణమేంటి? వంటి అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని స్థానికులు కోరుతున్నారు.

### నోటీసులు ఉన్నా ఎందుకు ఆగడం లేదు?

అత్యంత కీలకమైన ప్రశ్న మాత్రం ఇదే. సంబంధిత అధికారులు పలుమార్లు నోటీసులు జారీ చేశామని చెబుతున్నప్పటికీ నిర్మాణ పనులు ఎందుకు కొనసాగుతున్నాయి? అధికారుల ఆదేశాలను ఎవరు లెక్కచేయడం లేదు? నిర్మాణదారులకు రాజకీయ లేదా ఇతర ప్రభావశీల వ్యక్తుల అండదండలు ఉన్నాయా? అనే ప్రశ్నలు స్థానిక ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి. ఉన్నతాధికారుల దృష్టికి విషయం వెళ్లినా పనులు కొనసాగుతుండటం వెనుక కారణాలేమిటో సమగ్రంగా విచారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### సమగ్ర విచారణకు డిమాండ్

ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి, సంబంధిత అన్ని శాఖలతో సంయుక్త తనిఖీ నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. నిర్మాణ అనుమతులు, భూ హక్కులు, గిరిజన చట్టాల వర్తింపు, నీటి వనరులకు దూరం, భవన భద్రత, సింగరేణి గనుల ప్రభావం వంటి అన్ని అంశాలను పరిశీలించి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకుని పనులను నిలిపివేయాలని, అన్ని అనుమతులు సక్రమంగా ఉంటే ప్రజల సందేహాలను నివృత్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# పాము కాటుకు గురై ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే పత్తా లేని వైద్యులు

**డాక్టర్ అవతారం.. ఎత్తిన వాచ్ మ్యాన్**
**స్టాఫ్ నర్స్ గా మారిన ఏ ఎన్ ఎం**
**భయంతో పేషంట్‌ని కొత్తగూడెం**
**తరలించిన కుటుంబ సభ్యులు**



చంద్రుగొండ ప్రభాతవార్త

చంద్రుగొండ మండల కేంద్రంలోని ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఉచిత వైద్యం భరోసా కరువైంది....ఆస్పత్రికి డాక్టర్లు రారు వచ్చినా ఉండరు అదేమిటంటే పనికిమాలిన సాకులతో మధ్యలోనే వెళ్లి ఇండ్లకే పరిమితం కావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే




రోగులు ప్రస్తుతం ప్రవేట్ ఆసుపత్రలకు క్యూ కడుతున్నారు. ఇకపోతే మంగళవారం చంద్రుగొండ మండలం దామచర్ల గ్రామానికి చెందిన సానిక శ్రీను అనే రైతు తన వరి పొలంలో కలుపుతీస్తున్న క్రమంలో పాముకాటుకు గురైనాడు దీంతో కుటుంబ సభ్యులు హుటా హుటిన దగ్గర్లోనే ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలోకి తరలించారు. ఆ సమయంలో ఆసుపత్రిలో డాక్టర్ కాదు కదా స్టాప్ నర్సులు కూడా లేకపోవడంతో అక్కడే ఉన్న కొత్తగా వచ్చిన ఏఎన్ఎం కు ఏమీ తెలియదంటూ ఆందోళన చెందుతూ తను స్టాప్ నర్సులతో ఫోన్లో మాట్లాడుతు ఇంజక్షన్ ఎలా ఇవ్వాలి ఎంత మోతాది ఇవ్వాలో అని తో మాట్లాడుతున్న సమయంలో అక్కడే ఉన్న వాచ్మెన్ డాక్టర్ అవుతారం ఎత్తి బిపి.... చెక్ చేస్తూ వైద్యం చేయబోగా కుటుంబ సభ్యులు వాదించడంతో ఏఎన్ఎం శ్రీనుకి వైద్యం ప్రారంభించింది ఈ క్రమంలో ఐవీ పెట్టే పెట్టడం రాకపోవడంతో రివర్స్లో రక్తం రావడంతో భయాందోళనకు చెందిన కుటుంబ సభ్యులు 108 ద్వారా కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని తెలిపారు.

### పాము కాటుకి గురై ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే గంటయినా వైద్యం అందలేదు

### మల్లేష్ దామరచర్ల గ్రామం



చంద్రుగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లే ఉండరు కనీసం వారు లేకపోయినా స్టాప్ నర్సులైన ఉంటారు అనుకుంటే వారు కూడా ఉండరు ఉన్న ఏఎన్ఎం తోని అంతా నడిపిస్తున్నారు అందుకు ఉదాహరణ మంగళవారం దామరచర్ల గ్రామానికి చెందిన సానిక శ్రీనుకు పాము కాటుకు గురై ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తే అక్కడున్న వారు ఎవరు పట్టించుకోవడం లేదు అన్నారు. ఆస్పత్రిలో డాక్టరు లేరు ఉన్నఏఎన్ఎం మరియు వాచమ్యాన్ బీపీ చెక్ చేస్తున్నారు ఉన్న ఏఎన్ఎం కి కనీసం ఐ వి సెట్టు పెట్టడం కూడా రావడం లేదు ఏమిటని ప్రశ్నిస్తే ప్రస్తుతానికి ఈ పని చేసేవాళ్ళు సెలవ లో ఉన్నారు నేను కొత్తగా వచ్చాను. ప్రస్తుతానికి నాకేమీ తెలియదు అందుకే వారిని ఫోన్లో సంప్రదించి వైద్యం చేస్తున్నాను అంటూ తెలపడంతో అప్పటికే శ్రీను నొప్పితో అల్లాడిపోవడంతో భయాందోళన లోకి గురై ప్రాణానికి ప్రమాదం వస్తుందని భయంతో 108 ద్వారా కొత్తగూడెం తరలించామని అన్నారు.

డాక్టర్ వివరణ కోరగా

### ఆసుపత్రిలో ఎవరూ లేని మాట వాస్తవమే డాక్టర్ రాము

మంగళవారం మండలంలోని ఒక వ్యక్తి పాము కాటుకు గురై ప్రభుత్వ ఆసుపత్రికి రావడంతో అక్కడ డాక్టర్లు మరియు స్టాప్ నర్సిలు ఎవరూ లేని మాట వాస్తవమే అన్నారు ఉన్న తక్కువ సిబ్బందితో ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు ఐదుగురు ఉండవలసిన స్టాప్



నర్సులకు ముగ్గురే ఉండడంతో అందులో కొందరు లీవ్ లో ఉండటంతో ఉన్న ఏఎన్ఎంతోనేఎమర్జెన్సీ వైద్యం చేయించి కొత్తగూడెం తరలించామని అన్నారు మళ్లీ ఇలాంటి ఘటనలు పునారవృతం కాకుండా చూసుకుంటామని తెలిపారు.

## శిరీష హంతకులను కఠినంగా శిక్షించాలి

**బంజారా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ప్రదర్శన**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన గిరిజన యువతి శిరీషపై అత్యాచారం చేసి హత్యచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ బానోత్ వీరు నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం రాత్రి కొత్తగూడెం పట్టణంలో కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ టిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు భూక్య మోహన్. ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రాజా. లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ వీరభద్రం. రత్న రవీంద్రబాబు. జేఏసీ జిల్లా నాయకులు. బానోత్ రమేష్ లావుడియా సత్యనారాయణ. మహిళా జిల్లా జేసి నాయకులు. భట్టు మంజుల. మాలోత్ గంసి. బుక్య హిరణ్య .బంజారా జర్నలిస్టులు. మాలోత్ అశోక్ బానోత్ రాందాస్ రామారావు కోటి . భరత్ హనుమంతు మురళీకృష్ణ రమేష్ మురళి వినోద్ రమేష్. పాల్గొన్నారు.

## నూతన జిల్లా పోలీస్ కార్యాలయానికి రోడ్డు మార్గం

**పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన పోలీస్ కార్యాలయ సముదాయానికి నిర్మిస్తున్న రోడ్డు మార్గం పనులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబంధిత అధికారులతో కలిసి నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించి రోడ్డు నిర్మాణ ప్రగతిని, మార్గం రూపకల్పనను పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిర్దేశిత కాలపరిమితిలో పనులను పూర్తి చేసి నూతన జిల్లా పోలీస్ కార్యాలయానికి రాకపోకలు సులభతరం అయ్యేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొండ ప్రాంతాలు, సరిహద్దు భూభాగాల్లో రోడ్డు పనులు జరుగుతున్న నేపథ్యంలో భద్రతా ప్రమాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా వర్షపు నీరు నిల్వ ఉండకుండా సరైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులను పక్కాగా చేపట్టాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డీఎస్పీ ఆర్ సతీష్ కుమార్, ఎస్పై ఇన్స్పెక్టర్ ఇ. శ్రీనివాస్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఎస్ఐలు రమణారెడ్డి, సాయి కిషోర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# పెన్షన్ భద్రత కల్పించాలి

**సీపీఎస్ రద్దు చేసి ఓపిఎస్**

**పునరుద్ధరించాలని ఉద్యోగుల నిరసన**

**ఐడీఓసీ వద్ద నల్ల బ్యాడ్జీలతో ఆందోళన**

కొత్తగూడెం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:



సెప్టెంబర్ 1న నిర్వహించిన "పెన్షన్ విద్రోహ దినం" సందర్భంగా టీజీఈ జేఏసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ వద్ద జరిగిన కార్యక్రమంలో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టీజీఈ జేఏసీ జిల్లా చైర్మన్ అమరనేని రామారావు, కన్వీనర్ సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ పెన్షన్ అనేది ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చే వరం కాదని, ప్రభుత్వ సేవలో జీవితాంతం పనిచేసిన ఉద్యోగికి పదవీ విరమణ అనంతరం గౌరవప్రదమైన జీవితం కోసం అవసరమైన సామాజిక భద్రత అని పేర్కొన్నారు. సీపీఎస్ విధానంలో పెన్షన్ ప్రయోజనాలు పెట్టుబడుల రాబడిపై ఆధారపడటం వల్ల ఉద్యోగుల భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొంటోందని ఆరోపించారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఐడీఓసీతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. సెప్టెంబర్ 10న చేపట్టనున్న చలో హైదరాబాద్ కార్యక్రమంలో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. టీజీఈ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి రాజు, జిల్లా జేఏసీ నాయకులు ఎం. వెంకటేశ్వరరావు, వెన్నీ, లాల్ మహమ్మద్, తుక్కాని శ్రీనివాసరెడ్డి, హరిలాల్, లక్ష్మణ్ నాయక్, వనమా శ్రీనివాసరావు, డీవీ దినేష్ మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పీఆర్సీ అమలు, పెండింగ్ డీఏల విడుదల, ఉద్యోగులకు మెరుగైన ఆరోగ్య పథకం అమలు వంటి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల సమస్యలను ఇకనైనా నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హామీల అమలులో జాప్యం, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి నిరసనగా రాష్ట్ర జేఏసీ నాయకత్వం దశలవారీ ఉద్యమ కార్యాచరణ చేపట్టిందని తెలిపారు. ఉద్యోగులు, అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు ఐక్యంగా ఉద్యమంలో పాల్గొని తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కృష్ణయ్య, దస్రు, రాణి, రమేష్, కామేశ్వరరావు, వెంకటేశ్వరరావు, విజయలక్ష్మి, శ్రీనివాసరావు తదితరులతో పాటు ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ కోచింగ్‌లో ఆరు వారాల శిక్షణ పూర్తి

**సర్టిఫికెట్ అందజేసిన జిల్లా క్రీడల అధికారి పరంధామ రెడ్డి**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:



కొత్తగూడెం రామవరం ప్రాంతానికి చెందిన అథ్లెటిక్స్ కోచ్ ఎస్.కె. రియాజ్ పాషా భారత క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలోని పాటియాలా నేతాజీ సుభాష్ జాతీయ క్రీడా సంస్థలో నిర్వహించిన ఆరు వారాల క్రీడా శిక్షణ సర్టిఫికెట్ కోర్సు – అథ్లెటిక్స్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా యువజన, క్రీడల కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి పరంధామ రెడ్డి రియాజ్ పాషాకు సర్టిఫికెట్ అందజేసి అభినందించారు. జాతీయ స్థాయిలో పొందిన శిక్షణను ఉపయోగించుకుని స్థానిక అథ్లెటిక్స్ క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అందించాలని ఆయన ఆకాంక్షించారు. రియాజ్ పాషా కోర్సు పూర్తి చేయడం పట్ల అంతర్జాతీయ అథ్లెటిక్స్ కోచ్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపూరి రమేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రతినిధి మహీధర్, జాతీయ క్రీడాకారుడు ఎం.డి. బాబ్జి అభినందనలు తెలిపారు. అథ్లెటిక్స్‌లో నూతన శిక్షణా పద్ధతులను నేర్చుకొని వాటిని క్రీడాకారుల అభివృద్ధికి వినియోగించడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ కోచ్‌లు డి. మల్లికార్జున్ రావు, సుస్మాబాయి పాల్గొన్నారు.

## నాలుగు రోజుల ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతులు ప్రారంభం

కొత్తగూడెం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:

సింగరేణి వ్యాప్తముగా గల ఎస్‌పిసి సెక్యూరిటీ గార్డులకు విడతల వారీగా నిర్వహించే ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల లో భాగముగా మంగళవారం నుండి శుక్రవారం వరకు కొత్తగూడెం ఎస్!!పిసి ట్రైనింగ్ సెంటర్ లో నిర్వహించే 58 వ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ హాజరై ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భముగా ఏరియా మాట్లాడుతూ... సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యం అని, మనం క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నప్పుడే మనకు గుర్తింపు వస్తుందని, ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ అవసరం అని, ఈ శిక్షణ వలన డ్యూటీ జీవితం లోనే కాకుండా, వ్యక్తిగతంగా కూడా ఉపయోగకరమైనదని, ఈ నాలుగు రోజుల శిక్షణా కాలంలో ట్రాఫిక్ రెగ్యులేటరీ చట్టం, మాండేటరీ, కాషనరీ, ఇన్ఫర్మేటరీ సిగ్నల్స్, ట్రాఫిక్ పాయింట్ మన్ డ్యూటీస్, క్రౌడ్ కంట్రోల్ వంటి అంశాలపై అనుభవజ్ఞులైన ప్రాక్టీకల్‌చే పూర్తి అవగాహన కలిగించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ వలన ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా, మెయిన్ గేటు వద్ద, చెక్ పోస్ట్ ల వద్ద రద్దీ లేకుండా సాఫీగా అందరు తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు దోహదం చేస్తుంది అని, యస్!! పిసి విభాగము పటిష్టంగా ఉండేందుకు కావలసిన అన్ని రకాల చర్యలు, యస్!! పిసి ట్రైనింగ్ సెంటర్ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు యాజమాన్యం అందిస్తుంది అని, కావున సెక్యూరిటీ సిబ్బంది అందరు మెరుగైన వృత్తి నైపుణ్యంతో, అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులు, స్థలాలను పరిరక్షించాలని, సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ తో పాటు కె.రాజనర్సు, జూనియర్ ఇన్ స్పెక్టర్, ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.



## స్సర్ క్లెయిమ్స్, అభ్యంతరాల

# దశలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు

కొత్తగూడెం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్రంలో 01.10.2026 అర్హత తేదీగా ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్2026) కార్యక్రమంలో భాగంగా, క్లెయిమ్స్, అభ్యంతరాల దశలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో క్రింది తేదీలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. 5,6 తేదీల్లో మొదటి దశ, 12,13 తేదీల్లో రెండవ దశ ఉంటుందని, ఈ ప్రత్యేక ప్రచార కార్యక్రమాల సందర్భంగా సంబంధిత పోలింగ్ స్టేషన్‌కు నిర్దేశించిన ప్రదేశంలో ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించేందుకు ఓటర్లు/దరఖాస్తుదారులకు అవకాశం కల్పించబడుతుంది. అలాగే, ఓటర్ల జాబితాకు సంబంధించి తమ క్లెయిమ్స్ మరియు అభ్యంతరాలను ఫారం6, ఫారం7, ఫారం8 ద్వారా సమర్పించవచ్చునని చెప్పారు. సంబంధిత బూత్ లెవల్ అధికారులు ప్రత్యేక ప్రచార దినాల్లో నిర్దేశిత ప్రదేశాల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉంటారు. అలాగే, సంబంధిత బూత్ లెవల్ ఏజెంట్లు కూడా ఈ ప్రత్యేక ప్రచార కార్యక్రమాల్లో హాజరై, ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించి, అవసరమైన సవరణలను గుర్తించేందుకు అవకాశం ఉంటుందని, ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పేరు, వయస్సు, చిరునామా తదితర వివరాలను ముసాయిదా ఓటర్ల జాబితాలో పరిశీలించుకోవాలని, ఏవైనా తప్పులు/అభ్యంతరాలు ఉన్నట్లయితే సంబంధిత బిఎల్ఓ ద్వారా లేదా ఈఆర్ఓ కార్యాలయంలో నిర్ణీత ఫారాల ద్వారా క్లెయిమ్స్/అభ్యంతరాలు సమర్పించాలని కోరారు.

# సిరులు కురిపిస్తున్న పామాయిల్

## టన్ను పామాయిల్ రికార్డు స్థాయి ధర

## హర్షం వ్యక్తం చేస్తున్న రైతాంగం

**దమ్మపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో పామాయిల్ సాగు బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తోంది. ఇటీవల మార్కెట్లో పామాయిల్ (ఆయిల్ పామ్) గెలలకు రికార్డు స్థాయిలో రూ.24,025 ధరలు నమోదు కావడంతో ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని రైతాంగం తీవ్ర సంతోషం వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగుకు పురిటిగడ్డ అయిన దమ్మపేట, అశ్వారావుపేట మండలాల రైతులు ఆనందోత్సాహాల మధ్య పండుగ వాతావరణాన్ని తలపించేలా ఆనంద ఉత్సవాలు జరుపుకుంటున్నారు. లాభసాటి ధర లభించడం పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన దమ్మపేట, అశ్వారావుపేట పామాయిల్ రైతులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడంలోనూ, రైతులకు మద్దతు ధరతో పాటు ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటులో మంత్రి చూపుతున్న చొరవను రైతులు కొనియాడారు. సాగు విస్తరణపై మంత్రి పిలుపు రాష్ట్రంలో సాంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా లాభదాయకమైన పామాయిల్ సాగును మరింత విస్తరించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు డ్రిప్ ఇరిగేషన్, మొక్కల సబ్సి!!, అవసరమైన యాజమాన్య పద్ధతులపై ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని స్పష్టం చేశారు. రికార్డు ధరలు పలుకుతుండటంతో ఇతర ప్రాంతాల రైతులు కూడా పామాయిల్ వైపు మళ్లాలని, ఇది సుదీర్ఘకాలం స్థిరమైన ఆదాయాన్ని ఇచ్చే పంట అని ఆయన పేర్కొన్నారు. అశ్వారావుపేట, దమ్మపేట ప్రాంతాలలో పండిన పంటకు మంచి ప్రాసెసింగ్ సదుపాయాలు ఉండటం, సరైన సమయంలో మద్దతు దక్కడంతో ఆయిల్ పామ్ తోటల పెంపకం వైపు మిగతా జిల్లాల రైతులు కూడా ఆసక్తి చూపుతున్నారు. ఈ రికార్డు స్థాయి ధరలు తెలంగాణ వ్యవసాయ రంగంలో కొత్త విప్లవానికి నాంది పలకనుంది.

# సిఐటియు ఆధ్వర్యంలో ఊకే శిరీషకు నివాళి

**దమ్మపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:**



తుక్కుగూడ లోలైంగికదాడి, హత్యకు గురైన ఊకే శిరీషకు సి ఐ టి యు మండలకమిటి ఆధ్వర్యంలో మంగళవారం శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ శిరీషను హతమార్చిన హంతకుడిని కఠినంగా శిక్షి ంచాలి అని, మహిళలకు రక్షణ కల్పించలేని అసమర్థ ప్రభుత్వాలు, యాజమాన్యాలు ఈ ఘటన పట్ల బాధ్యత వహించాలని, బాధిత కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలి అని అన్నారు. ఈ ఆదివాసీ బిడ్డ జీవితాన్ని బలిగొన్న వాడిని, సహకరించిన వారందరినీ ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించి వెంటనే అత్యంత కఠినంగా శిక్షి ంచాలి అని,ఉద్యోగ, ఉపాధి కోసం ఏజెన్సీ గ్రామాల నుంచి పట్టణాలకు వలస వచ్చే గిరిజన, దళిత, వెనుకబడిన తరగతుల మహిళలకు ప్రభుత్వం, సంస్థలు వసతి, రక్షణ చర్యలు చేపట్టాలి కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, నాగవల్లి, అంజలి, మహేష్, సాయిలు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్వల్పంగా పెరిగిన పామాయిల్ గెలల ధర

**అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:**

ఆగస్టు నెలలో టన్ను పామాయిల్ గెలల ధరను నిర్ణయిస్తూ ఆయిల్‌ఫెడ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆగస్టు నెలకు గాను రూ.24,025లుగా ఆయిల్‌ఫెడ్ టన్ను ధరను ప్రకటించగా జూలై నెల ధర రూ.23,488లను పోల్చుకుంటే రూ.537లు స్వల్పంగా పెరిగింది. పామాయిల్ గెలల ధర క్రమేపి పెరుగుతుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ రాస్తారోకో

## ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన సమాధానం చెప్తాం : బైరెడ్డి

**కొత్తగూడెం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:**



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం. రామచంద్రరావు గారిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ, బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో కొత్తగూడెం ..పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం, రాస్తారోకో నిర్వహించడం జరిగింది.అదేవిధంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం మరియు నల్గొండ జిల్లా బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడికి పాల్పడిన ఘటనను బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం, రాజకీయ పార్టీ కార్యాలయాలపై దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ఇలాంటి చర్యలకు రాబోయే రోజుల్లో ప్రజాక్షేత్రంలో ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన సమాధానం చెబుతామని తీవ్రంగా హెచ్చరించారు.ప్రజా పాలన పేరుతో అధికారంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా సమస్యల పరిష్కారాన్ని పక్కనపెట్టి బీజేపీని అణగదొక్కే ప్రయత్నాలకు ప్రాధాన్యత ఇస్తోంది. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదు" అని బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు పరిపాలనను గాలికి వదిలేసి, బీజేపీని ఏ విధంగా అణగదొక్కాలనే ఆలోచనలో ఉన్నారని ఆయన విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం, జిల్లాలోని సమస్యలను పరిష్కరించడం, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలపై ఎలాంటి అణచివేత చర్యలు చేపట్టినా ప్రజాస్వామ్య పద్ధతిలో బలమైన పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి, నాలుగో డివిజన్ కార్పొరేటర్, జిల్లా ఉపాధ్యక్షురాలు చెరుకు భాగ్యలక్ష్మి గ, చుంచుపల్లి మండల అధ్యక్షులు బలగం శ్రీధర్, లక్ష్మీ మ్దేవిపల్లి మండల అధ్యక్షులు నవీన్ , యువ మోర్చా జిల్లా అధ్యక్షులు జుజ్జూరు మోహన్ కృష్ణ, మహిళా మోర్చా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రి , ఎస్సీ మోర్చా అధ్యక్షులు చాపలమడుగు రాకేష్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి స్వప్న, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బడే రమేష్ యువ మోర్చా/ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు వీర ప్రతాప్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి రాజు , యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కోల హరీష్, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పొదిళ్ల శీను ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు మహంకాళి శంకర్, చుంచుపల్లి మండల కార్యదర్శి బుర్ర సతీష్ , రతన్ లాల్ పాసి, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల వంశీ, ఎండోమెంట్ సెల్ కన్వీనర్ సుధాకర్, సీనియర్ బీజేపీ నాయకులు చిన్న , రేఖ రాజశేఖర్, మురళి, యువ మోర్చా కార్యదర్శి ధారావత్ నరేష్ తదితర బీజేపీ నాయకులు, మోర్చా నాయకులు, కార్యకర్తలు, బీజేపీ అభిమానులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా బాలాజీ

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:**



హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన గిరిజన విద్యార్థి సంఘం జాతీయ, రాష్ట్ర నూతన కమిటీల ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మూడ్ బాలాజీ నాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను నాయకులు ఘనంగా అభినందించారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం మూడ్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గిరిజన విద్యార్థుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం మరింత బాధ్యతతో పనిచేస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని ఆయన పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు, గిరిజన గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్ల మరియు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూడటంతో పాటు గిరిజన ప్రాంతాల్లో అవసరమైన మౌలిక వసతులు, సరైన భోజనం, వసతి సదుపాయాలు, ఉపాధ్యాయుల నియామకం వంటి సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ వాటి పరిష్కారం కోసం సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని అన్నారు. తనపై నమ్మకం ఉంచి గిరిజన విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు, సంఘం జాతీయ వ్యవస్థాపకులు డాక్టర్ ధారావత్ గణేష్ నాయక్, జాతీయ అధ్యక్షులు ఇందల్ రాథోడ్, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు వెంకట్ బంజారా, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ నాయక్, అలాగే జాతీయ కమిటీ సభ్యులు, రాష్ట్ర కమిటీ నాయకుకు ధన్యవాదాలు తెలిపారు.

# అనామలీ, నోమ్యాపింగ్ కేసులపై క్షేత్రస్థాయి పరిశీలన

**పెనుబల్లి, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త**

పెనుబల్లి మండలంలోని చింతగూడెం, టేకులపల్లి గ్రామాల్లో ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో భాగంగా అనామలీ, నోమ్యాపింగ్ కేసులకు సంబంధించి నిర్వహిస్తున్న విచారణలు, క్షేత్రస్థాయి పరిశీలనను మంగళవారం సబ్-కలెక్టర్ అజయ్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, బూత్ లెవల్ అధికారులు చేపడుతున్న ఓటర్ల వివరాల ధ్రువీకరణ, మ్యాపింగ్ ప్రక్రియ, అనామలీ కేసుల పరిశీలన, నోమ్యాపింగ్ కేసులపై విచారణ తదితర అంశాలను సబ్-కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అర్హత కలిగిన ఓటర్ల వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా, ఒకే కుటుంబానికి సంబంధించిన ఓటర్లు సంబంధిత పోలింగ్ స్టేషన్‌కు సక్రమంగా మ్యాప్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే అనామలీ మరియు నో మ్యాపింగ్ కేసుల్లో సంబంధిత పత్రాలు, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, భారత ఎన్నికల సంఘం, తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా విచారణలు నిర్వహించి, నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో భాగంగా మిగిలిన కేసులపై కూడా నిర్దేశిత గడువులోగా క్షేత్రస్థాయి పరిశీలన, విచారణలను పూర్తి చేసి, తుది ఓటరు జాబితా మరింత ఖచ్చితత్వం, పారదర్శకతతో రూపొందించేలా సమన్వయంతో పనిచేయాలని సంబంధిత అధికారులను సబ్-కలెక్టర్ ఆదేశించారు.

